RNI NO. APBIL/2013/50718

LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy

# లోకల్ గైడ్

ద్విభాషా దినపత్రిక

ఎడిటర్: చిలకమర్రి రంగారెడ్డి

లోకల్ గైడ్ www.localguidenews.com తెలంగాణ

విలేకరులు కావలెను

సరికొత్త హంగులతో నూతన ఒరవడితో వెలువడుతున్న లోకల్ గైడ్ జాతీయ తెలుగు దినపత్రికలో పని చేయుటకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో జిల్లా ఇన్చార్జీలు, స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గాల ఆర్సీలు,మరియుమండలాల వారిగా రిపోర్టర్లు కావలెను.

ADVERTISEMENT మేనేజర్లు కావలెను అనుభవము ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వబడును సంప్రదించండి

8977761499/9110308094

ప్రచురణ : , తెలంగాణ | సంపుటి 14, | సంచిక ,253 | పేజీలు -12 | సోమవారం -13 - జూలై - 2026 | వెల రూ.2/-



2లో

## భారాస, కాంగ్రెస్‌ల తీరుతో రైతులు బలవుతున్నారు

- కాళేశ్వరం ప్రాజెక్టుపై భారాస, కాంగ్రెస్ నాటకాలు ఆడుతున్నాయి
- "భారాస కాళేశ్వరాన్ని సరిగా నిర్మించకుండా రూ.లక్ష కోట్ల ప్రజాధనాన్ని వృథా చేసింది
- ఎన్డీఎస్ఏ నివేదిక ఇచ్చి ఏళ్లు గడుస్తున్నా చర్యలు తీసుకోకుండా కాంగ్రెస్ సర్కారు ఈ ప్రాజెక్టును కోమాలోకి నెట్టింది
- బ్యారేజీ మరమ్మతు పనులు చేయాల్సింది కాంగ్రెస్ సర్కారే
- కేంద్ర మంత్రి బండి సంజయ్

# 17న కేబినెట్ భేటీ

## సాగునీటి ప్రాజెక్టులపై ప్రధాన చర్చ

- ఎజెండాపై సీఎంతో ఆదివారం ఉత్తమ్, భట్టి భేటీ
- పాలమూరు--రంగారెడ్డి ప్రాజెక్టులోని ప్యాకేజీలు--7, 11, 15, 17ల అంచనాల పెంపు
- జె.చొక్కారావు దేవాదుల ప్రాజెక్టు అంచనాలు తుదిసారిగా పెంపు



హైదరాబాద్: సీఎం రేవంత్‌రెడ్డి అధ్యక్షతన ఈ నెల 17న రాష్ట్ర మంత్రివర్గ సమావేశం జరగనుంది. రాష్ట్రంలోని పలు కీలకమైన సాగునీటి ప్రాజెక్టుల అంచనా వ్యయాల పెంపునకు సంబంధించిన ప్రతిపాదనలపై ఈ సమావేశంలో చర్చించి నిర్ణయం తీసుకోనున్నారు. సీఎం రేవంత్‌తో ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, నీటిపారుదల శాఖ మంత్రి ఎన్.ఉత్తమ్‌కుమార్‌రెడ్డి సమావేశమై ప్రాజెక్టుల అంచనా పెంపుతోపాటు నీటిపారుదల శాఖకు సంబంధించిన ఇతర కీలక అంశాలపై చర్చించినట్లు తెలిసింది. పాలమూరు--రంగారెడ్డి ప్రాజెక్టులోని ప్యాకేజీలు--7, 11, 15, 17ల అంచనాల మిగతా 2 లో

## ఇరాన్‌పై అమెరికా ముప్పేట దాడులు.. 24 గంటల్లో మూడోసారి విరుచుకుపడిన యూఎస్ సేనలు!

హర్మూజ్ జలసంధిలో నౌకలపై ఇరాన్ దాడి.. అమెరికా ప్రతీకారం



2లో

- 24 గంటల్లో మూడోసారి దాడులు.. 300కి పైగా ఇరాన్ లక్ష్యాలు ధ్వంసం
- అమెరికా దాడులకు బదులుగా కువైట్‌పై ఇరాన్ ఎదురుదాడులు

## గోవధ కేసు.. సీఎం విజయ్ ప్రభుత్వానికి సుప్రీంకోర్టులో ఊరట!

- ఏ రోజూ రాష్ట్రంలో ఆవులను వధించకుండా చర్యలు తీసుకోవాలని హైకోర్టు ఆదేశం
- ఉత్తర్వులను సుప్రీంకోర్టులో సవాల్ చేసిన రాష్ట్ర ప్రభుత్వం
- పదేళ్లు దాటిన లేదా సంతానోత్పత్తికి పనికిరాని జంతువుల వధకు అనుమతి ఉందని వాదన
- హైకోర్టు ఉత్తర్వులకు సవరణ అవసరమన్న సుప్రీంకోర్టు



తమిళనాడు: ఆవులు, దూడల వధపై మద్రాస్ హైకోర్టు జారీ చేసిన కీలక ఆదేశాలకు సుప్రీంకోర్టు సోమవారం తాత్కాలికంగా నిలిపివేసింది. బక్రీద్ సందర్భంగా మాత్రమే కాకుండా ఏ రోజూ రాష్ట్రంలో ఆవులు, దూడలను వధించకుండా చర్యలు మిగతా 2 లో

## పవన్‌కు ఫ్యాన్స్ ఎక్కువ.. ఇప్పుడే జనాల్లోకి రాకుండా

# విశ్రాంతి తీసుకోమని చెప్పాను

- ★ పవన్ కల్యాణ్ ఆరోగ్యం దృష్ట్యా విశ్రాంతి తీసుకోవాలని సూచించానన్న చంద్రబాబు
- ★ పుష్కరాల లోపే పోలవరం ప్రాజెక్టును పూర్తి చేసి జాతికి అంకితం చేస్తామని హామీ
- ★ రూ.152 కోట్లతో ధవళేశ్వరం బ్యారేజీకి 117 కొత్త గేట్ల ఏర్పాటు పనుల ప్రారంభం
- ★ గత ప్రభుత్వం గంజాయిని ప్రోత్సహించిందని, గొడ్డలి పార్టీతోనే సమస్య అని విమర్శ
- ★ త్వరలోనే అఖండ గోదావరి ప్రాజెక్టును తీసుకొస్తామని వెల్లడి

### పిచ్చుకలంక గ్రామంలో రైతులతో ముఖాముఖి



అమరావతి: ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌కు అభిమానులు చాలా ఎక్కువని, ఆయన ఆరోగ్యం దృష్ట్యా ప్రస్తుతానికి జనంలోకి రాకుండా పూర్తిగా విశ్రాంతి తీసుకోవాలని తాను సూచించినట్లు ముఖ్యమంత్రి చంద్రబాబు వెల్లడించారు. సోమవారం డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కొత్తపేట నియోజకవర్గంలో ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా పిచ్చుకలంక గ్రామంలో రైతులతో నిర్వహించిన ముఖాముఖి కార్యక్రమంలో చంద్రబాబు మాట్లాడుతూ.. పవన్ కల్యాణ్ ఆరోగ్యంపై కీలక మిగతా 2 లో



2లో

## ధవళేశ్వరం బ్యారేజీ గేట్ల పునరుద్ధరణ పనులను ప్రారంభించిన చంద్రబాబు

- పునరుద్ధరణ పనుల శిలాఫలకాన్ని ఆవిష్కరణం
- 2014-19 మధ్య కాలంలో ధవళేశ్వరం బ్యారేజీకి 58 కొత్త గేట్లను అప్పటి తెదేపా ప్రభుత్వం
- సీడబ్ల్యూసీ సూచనల మేరకు మిగిలిన 117 గేట్లకు కొత్త గేట్లను అమర్చే పనులకు కూటమి ప్రభుత్వం శ్రీకారం




2లో

## పోలవరం ప్రాజెక్టును ఏరియల్ వ్యూ ద్వారా పరిశీలించిన సీఎం చంద్రబాబు


- పోలవరం ప్రాజెక్టును పరిశీలించిన సీఎం చంద్రబాబు
- హెలికాప్టర్ నుంచి పనులను విహంగ వీక్షణం ద్వారా వీక్షించిన సీఎం

## అమెరికా స్థావరాలపై అతిపెద్ద ప్రతీకార ఆపరేషన్ నిర్వహించాం: ఇరాన్



2లో

- గల్ఫ్‌లోని అమెరికా స్థావరాలపై దాడులు చేసినట్లు ఇరాన్ ప్రకటన
- ఫిబ్రవరిలో ప్రారంభమైన ఘర్షణల తర్వాత ఇదే పెద్ద ప్రతీకార ఆపరేషన్ అని వెల్లడి
- కువైట్, ఖతార్, బహ్రెయిన్, ఒమన్, జోర్డాన్‌లోని స్థావరాలపై దాడులు



2లో

## పోలవరం, బనకచర్లపై పిటిషన్.. తెలంగాణకు సుప్రీంకోర్టులో ఎదురుదెబ్బ

- ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా తెలంగాణ పిటిషన్
- పోలవరం, కృష్ణా జలాల వినియోగం, బనకచర్ల అంశాలపై దాఖలైన వ్యాజ్యం
- ఏపీ చేపడుతున్న పనులపై స్టే విధిస్తూ నోటీసులు జారీ చేయాలని కోరిన తెలంగాణ
- పిటిషన్‌లో తీవ్ర సాంకేతిక లోపాలున్నాయన్న ధర్మాసనం

హైదరాబాద్: అంతర్రాష్ట్ర జల వివాదాలకు సంబంధించిన అంశాల్లో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా తెలంగాణ ప్రభుత్వం దాఖలు చేసిన

## షాబాద్ హత్యలపై హరీశ్ రావు

# సంచలన వ్యాఖ్యలు

### ఆంధ్రప్రదేశ్‌లో వైఎస్సార్సీపీ సోక్స్‌పర్సన్ నాగార్జున యాదవ్ అనే నాయకుడు రేవంత్ రెడ్డిని పెయింట్ వేస్తారు అన్నందుకే ఆయనను అరెస్ట్ చేశారు

నల్లబాలు ట్విట్టర్‌లో ట్వీట్ చేస్తే పోలీసులు అతనిని జైలుకు తరలించారు



హైదరాబాద్: షాబాద్ నరరూప రాక్షసుడు రాజ్ కుమార్ కేసు విషయంలో మాజీ మంత్రి హరీష్ రావు సంచలన ఆరోపణలు చేశారు. "సీఎం రేవంత్ రెడ్డి సన్నిహితుడు, ఓ మార్కెట్ కమిటీ చైర్మన్ రూ.20 లక్షలు లంచం తీసుకొని ఆరుహత్యల మిగతా 2 లో



## ఇరాన్‌పై అమెరికా ముప్పేట దాడులు.. 24 గంటల్లో మూడోసారి విరుచుకుపడిన యూఎస్ సేనలు!

ఢిల్లీ: అమెరికా, ఇరాన్ మధ్య ఉద్రిక్తతలు పతాక స్థాయికి చేరాయి. హర్మూజ్ జలసంధిలో వాణిజ్య నౌకలపై ఇరాన్ దాడులకు పాల్పడటంతో అమెరికా భారీ ఎత్తున ప్రతీకార దాడులు ప్రారంభించింది. గత 24 గంటల్లో ఇది మూడోసారి కావడం పరిస్థితి తీవ్రతకు అద్దం పడుతోంది. ఈ పరిణామాలతో గల్ఫ్ ప్రాంతంలో యుద్ధ వాతావరణం నెలకొనగా, అంతర్జాతీయ సమాజంలో తీవ్ర ఆందోళన వ్యక్తమవుతోంది. హర్మూజ్ జలసంధి గుండా ప్రయాణించే పౌర, వాణిజ్య నౌకలపై దాడులు చేసే ఇరాన్ సామర్థ్యాన్ని దెబ్బతీసేందుకే ఈ దాడులు నిర్వహిస్తున్నామని అమెరికా సెంట్రల్ కమాండ్ (సెంట్‌కామ్) ప్రకటించింది. ఇరాన్ దళాలను జవాబుదారీగా చేయాలని అమెరికా అధ్యక్షుడు ఆదేశించారని తెలిపింది. గత మూడు రాత్రుల్లో దాదాపు 300కి పైగా ఇరాన్ సైనిక లక్ష్యాలను, క్షిపణి వ్యవస్థలను, వాయు రక్షణ కేంద్రాలను ధ్వంసం చేసినట్లు ఫాక్స్ న్యూస్ వెల్లడించింది. తాజా దాడులు ఇరాన్ తీర ప్రాంతాలపై కేంద్రీకృతమయ్యాయని 'ది వాల్ స్ట్రీట్ జర్నల్' తన కథనంలో పేర్కొంది. అమెరికా దాడులు జరుగుతున్న సమయంలోనే ఇరాన్ దళాలు ఓ పౌర నౌకపై కాల్పులు జరపడం గమనార్హం. అయితే, వెంటనే రంగంలోకి దిగిన అమెరికా యుద్ధ విమానాలు.. ఇరాన్‌కు చెందిన ఒక క్రూయిజ్ క్షిపణిని, ఒక దాడి డ్రోన్‌ను గాల్లోనే కూల్చివేశాయని సెంట్‌కామ్ ప్రతినిధి కెప్టెన్ టిమ్ హాకిన్స్ ధ్రువీకరించారు. ఈ దాడులతో దక్షిణ ఇరాన్‌లోని హోర్మోజ్గాన్ ప్రావిన్స్‌లోని పలు ప్రాంతాల్లో భారీ పేలుళ్లు సంభవించినట్లు ఇరాన్ మీడియా తెలిపింది. అయితే, పౌర నష్టం జరగలేదని ప్రాథమికంగా వెల్లడించింది. అమెరికా దాడులకు ప్రతిగా ఇరాన్ సైతం ఎదురుదాడులకు దిగింది. పొరుగున ఉన్న కువైట్‌పై దాడులు చేసింది. ఈ దాడుల్లో తమ సరిహద్దులోని మూడు పోస్టులు దెబ్బతిన్నాయని కువైట్ ప్రకటించింది. అలాగే కువైట్ ఆయిల్ కంపెనీకి చెందిన ఆఫ్‌షోర్ డ్రిల్లింగ్ ప్లాట్‌ఫారమ్‌పై డ్రోన్ దాడి జరగ్గా, ఒక కార్మికుడు గాయపడ్డాడు. కువైట్‌లోని అమెరికా 'హిమార్స్' రాకెట్ లాంచర్లను ధ్వంసం చేశామని ఇరాన్ ప్రకటించగా, ఆ ప్రచారాన్ని సెంట్‌కామ్ ఖండించింది. తమ సైనికులెవరూ గాయపడలేదని స్పష్టం చేసింది. గల్ఫ్‌లో నెలకొన్న యుద్ధ వాతావరణంపై ఐక్యరాజ్యసమితి తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. ఇరుపక్షాలు వెంటనే దాడులను నిలిపివేయాలని యూఎన్ సెక్రటరీ జనరల్ ఆంటోనియో గుటెర్రెస్ డిమాండ్ చేశారు. ఈ ఘర్షణ పూర్తి స్థాయి యుద్ధంగా మారితే ప్రపంచ ఆర్థిక వ్యవస్థకు, అంతర్జాతీయ భద్రతకు తీవ్ర నష్టం వాటిల్లుతుందని ఆయన హెచ్చరించారు. ఇరు దేశాలు పంతాలు వీడి చర్చల మార్గాన్ని ఎంచుకోవాలని విజ్ఞప్తి చేశారు.

## అమెరికా స్థావరాలపై అతిపెద్ద ప్రతీకార ఆపరేషన్ నిర్వహించాం: ఇరాన్

ఢిల్లీ: హర్మూజ్ జలసంధి సమీపంలో అమెరికా జరిపిన తాజా వైమానిక దాడులకు ప్రతీకారంగా గల్ఫ్ ప్రాంతంలోని అమెరికా సైనిక స్థావరాలపై భారీ క్షిపణి, డ్రోన్ దాడులు చేసినట్లు ఇరాన్ ప్రకటించింది. ఫిబ్రవరిలో ప్రారంభమైన ఘర్షణల తర్వాత ఇదే తమ అతిపెద్ద ప్రతీకార ఆపరేషన్ అని ఇరాన్ ఇస్లామిక్ రివల్యూషనరీ గార్డ్ కార్ప్స్ వెల్లడించింది. అమెరికా దాడుల్లో బందర్ అబ్బాస్, ఖెష్మ్ ద్వీపం పరిసరాల్లోని క్షిపణి, వైమానిక రక్షణ వ్యవస్థలు లక్ష్యంగా మారినట్లు సమాచారం. కువైట్, ఖతార్, బహ్రెయిన్, ఒమన్, జోర్డాన్‌లోని అమెరికా సైనిక స్థావరాలపై దాడులు నిర్వహించినట్లు ఐఆర్‌జీసీ ప్రకటించింది. కువైట్‌లో అమెరికా పేట్రియాట్ క్షిపణి వ్యవస్థలు, రాడార్ కేంద్రాలు, ఆయుధ నిల్వలను డ్రోన్లతో ధ్వంసం చేశామని తెలిపింది. అలాగే ఒమన్‌లోని డుక్మ్ పోర్టులో అమెరికా నౌకాదళానికి చెందిన సదుపాయాలు, బహ్రెయిన్‌లోని షేక్ ఇసా ఎయిర్‌బేస్, ఖతార్‌లోని అల్ ఉదైద్ ఎయిర్‌బేస్‌పై కూడా దాడులు చేసినట్లు పేర్కొంది. జోర్డాన్‌లోని ప్రిన్స్ హసన్ ఎయిర్‌బేస్‌లో ఇంధన ట్యాంకులు, మందుగుండు సామగ్రి నిల్వలకు నిప్పు అంటించినట్లు కూడా ప్రకటించింది. దాడులు మళ్లీ జరిగితే మరింత తీవ్రంగా ప్రతిస్పందిస్తామని అమెరికాను హెచ్చరించింది. అమెరికా సెంట్రల్ కమాండ్ ప్రకారం, యుద్ధ విమానాలు, నౌకలు, డ్రోన్లతో ఇరాన్‌లోని డజన్ల కొద్దీ లక్ష్యాలపై దాడులు నిర్వహించారు. వైమానిక రక్షణ వ్యవస్థలు, తీర ప్రాంత రాడార్లు, క్షిపణి, డ్రోన్ మౌలిక సదుపాయాలు, చిన్న యుద్ధ నౌకలను లక్ష్యంగా చేసుకున్నట్లు వెల్లడించింది. హర్మూజ్ జలసంధిలో పౌర నౌకాయానానికి ముప్పు తగ్గించేందుకే ఈ చర్యలు చేపట్టినట్లు సెంట్‌కామ్ తెలిపింది.

## ప్రపంచ నేతలే లక్ష్యంగా ఇరాన్ హిట్‌లిస్ట్..? జాబితాలో ట్రంప్, మెలోనీ, మెక్రాన్ పేర్లు!

ఢిల్లీ: ఇరాన్‌లో ఓ ప్రముఖ వార్తాపత్రిక ప్రచురించిన కథనం అంతర్జాతీయంగా తీవ్ర ఉద్రిక్తతలకు దారితీసింది. ఇరాన్ దివంగత మాజీ సుప్రీం లీడర్ అయతొల్లా అలీ ఖమేనీ హత్యకు ప్రతీకారంగా అమెరికా, ఇజ్రాయెల్, యూరప్ దేశాల అధినేతలే లక్ష్యంగా ఒక 'హిట్‌లిస్ట్'ను ఆ పత్రిక విడుదల చేసింది. రాజధాని టెహ్రాన్ అధికార వర్గాల ఆధ్వర్యంలో నడిచే 'హమ్‌షహ్రీ' అనే వార్తాపత్రిక 13 మంది విదేశీ నేతల ఫొటోలతో కూడిన ఒక ఇన్ఫోగ్రాఫిక్‌ను నిన్న రాత్రి ఆన్‌లైన్‌లో ప్రచురించింది. ఇది ప్రపంచవ్యాప్తంగా సంచలనం సృష్టిస్తోంది. ఫిబ్రవరి 28న మధ్యప్రాచ్య యుద్ధం మొదటి రోజున అమెరికా-ఇజ్రాయెల్ దాడుల్లో అలీ ఖమేనీ మరణించిన విషయం తెలిసిందే. ఆయన తర్వాత సుప్రీం లీడర్‌గా బాధ్యతలు చేపట్టిన కుమారుడు మొజ్తబా ఖమేనీ ప్రతీకార ప్రతిజ్ఞ చేశారు. "ప్రతీకారం తీర్చుకోవడం మా జాతి సంకల్పం. అది కచ్చితంగా నెరవేరుతుంది. జాబితాలో పేర్లున్న ఈ నేరస్థులు.. మంచం మీదే ప్రశాంతంగా చనిపోవాలన్న కోరికను తమతో పాటే సమాధిలోకి తీసుకువెళతారు" అని తన తండ్రి అంత్యక్రియల తర్వాత మొజ్తబా హెచ్చరించారు. అయితే, ఆయన తన సందేశంలో ఎవరి పేర్లనూ బయటపెట్టలేదు. 'హమ్‌షహ్రీ' పత్రిక విడుదల చేసిన జాబితాలో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు, బ్రిటన్ ఆపద్ధర్మ ప్రధాని కీర్ స్టార్మర్, ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మెక్రాన్, ఇటలీ ప్రధాని జార్జియా మెలోనీ, జర్మన్ ఛాన్సలర్ ఫ్రెడ్రిక్ మెర్జ్‌ల పేర్లు ఉన్నాయి. వీరితో పాటు అమెరికా విదేశాంగ కార్యదర్శి మార్కో రూబియో, రక్షణ కార్యదర్శి పీట్ హెగ్సెత్ కూడా ఈ జాబితాలో ఉన్నారు. అయితే, పత్రిక ప్రింట్ ఎడిషన్‌లో ఈ జాబితా కనిపించకపోవడం గమనార్హం. ఇది కేవలం పత్రిక ప్రచురించిన జాబితానే తప్ప, ఇరాన్ ప్రభుత్వం అధికారికంగా విడుదల చేసింది కాదని తెలుస్తోంది. యుద్ధ సమయంలో తమ భూభాగంపై జరిగిన దాడులను ఖండించడంలో యూరప్ దేశాలు విఫలమయ్యాయని, అమెరికా సైనిక విమానాలకు తమ గగనతలాన్ని ఉపయోగించుకునేందుకు అనుమతినిచ్చి ఆ నేరంలో పాలుపంచుకున్నాయని ఇరాన్ ఆరోపిస్తోంది. ఇదిలా ఉండగా, యుద్ధానికి ముందు నుంచే కనిపించకుండా పోయిన మొజ్తబా ఖమేనీ.. తన తండ్రిపై జరిగిన దాడుల్లో గాయపడినట్లు వార్తలు వస్తున్నాయి.

## ధవళేశ్వరం బ్యారేజీ గేట్ల పునరుద్ధరణ పనులను ప్రారంభించిన చంద్రబాబు

రాజమహేంద్రవరం: మూడు జిల్లాల పర్యటనలో భాగంగా సీఎం చంద్రబాబు రాజమహేంద్రవరం పర్యటన చేశ్యారు. ధవళేశ్వరం బ్యారేజీ గేట్ల పునరుద్ధరణ పనులను చంద్రబాబు ప్రారంభించారు. పునరుద్ధరణ పనుల శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. 2014-19 మధ్య కాలంలో ధవళేశ్వరం బ్యారేజీకి 58 కొత్త గేట్లను అప్పటి తెదేపా ప్రభుత్వం అమర్చింది. ఇప్పుడు సీడబ్ల్యూసీ సూచనల మేరకు మిగిలిన 117 గేట్లకు కొత్త గేట్లను అమర్చే పనులకు కూటమి ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. ఈ సందర్భంగా ధవళేశ్వరం బ్యారేజీ వద్ద నీటి ప్రవాహాన్ని పరిశీలించి ఇరిగేషన్ అధికారులతో సీఎం మాట్లాడారు. వచ్చే ఏడాది జూన్ నెల నాటికి కొత్త గేట్ల బిగింపు ప్రక్రియను పూర్తి చేయాలని ఆదేశించారు. గోదావరి పుష్కరాల నాటికి సిద్ధం చేస్తామని అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో చంద్రబాబు మాట్లాడారు. "2014లో రూ.32 కోట్లతో 64 గేట్ల మరమ్మతులు చేశాం. తర్వాత వచ్చిన ప్రభుత్వం గేట్లు మార్చడం కాదు కదా.. కొట్టుకుపోయినా పట్టించుకోలేదు. పోలవరాన్ని ఏపీ జీవనాడిగా భావించి.. 72 శాతం పనులు పూర్తి చేశాం. అప్పుడు మా ప్రభుత్వం కొనసాగి ఉంటే.. 2021కే పోలవరం పూర్తయ్యేది. పట్టిసీమ నుంచి కృష్ణా డెల్టాకు గోదావరి జలాలు తీసుకెళ్లాం. గోదావరి పుష్కరాలు అత్యంత వైభవంగా నిర్వహించే బాధ్యత మాది" అని పేర్కొన్నారు. "డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ భుజానికి శస్త్రచికిత్స జరిగింది. ముంబయి వెళ్లి పవన్‌ను పరామర్శించా. ఆరోగ్యం కుదుటపడ్డాకే విధుల్లోకి రావాలని చెప్పాను" అని సీఎం అన్నారు.

## భారాస, కాంగ్రెస్‌ల తీరుతో రైతులు బలవుతున్నారు

హైదరాబాద్: కాళేశ్వరం ప్రాజెక్టుపై భారాస, కాంగ్రెస్ నాటకాలు ఆడుతున్నాయని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ ఓ ప్రకటనలో ఆరోపించారు. "భారాస కాళేశ్వరాన్ని సరిగా నిర్మించకుండా రూ.లక్ష కోట్ల ప్రజాధనాన్ని వృథా చేసింది. ఎన్డీఎస్‌ఏ నివేదిక ఇచ్చి ఏళ్లు గడుస్తున్నా చర్యలు తీసుకోకుండా కాంగ్రెస్ సర్కారు ఈ ప్రాజెక్టును కోమాలోకి నెట్టింది. ఈ రెండు పార్టీల తీరుతో తెలంగాణ రైతులు బలవుతున్నారు. డ్యామ్ సేఫ్టీ యాక్ట్-2021 ప్రకారం.. బ్యారేజీల యజమాని తెలంగాణ ప్రభుత్వమే. ఎన్డీఎస్‌ఏ, సీడబ్ల్యూసీ కమిటీలు సలహాలు మాత్రమే ఇస్తాయనే విషయాన్ని గుర్తుంచుకోండి. బ్యారేజీ మరమ్మతు పనులు చేయాల్సింది కాంగ్రెస్ సర్కారే. కాళేశ్వరంపై ఎన్డీఎస్‌ఏ ఇప్పటికే మూడు సార్లు నివేదిక ఇచ్చినా ఎందుకు చర్యలు తీసుకోలేదు? పునరుద్ధరణ చర్యలు చేపట్టాలని పదేపదే చెప్పినా ఎందుకు పెడచెవిన పెడుతున్నారు? కాళేశ్వరంలో రూ.లక్ష కోట్ల అవినీతి జరిగిందని, బాధ్యులను జైల్లో వేస్తామని గతంలో ప్రకటించింది కాంగ్రెస్సే. అధికారంలోకి వచ్చాక రూ.లక్ష కోట్ల అవినీతిపై విచారణ జరపకుండా.. రూ.9 వేల కోట్ల అవినీతిపై విచారణకే పరిమితమైంది" అని బండి సంజయ్ విమర్శించారు.

## పోలవరం ప్రాజెక్టును ఏరియల్ వ్యూ ద్వారా పరిశీలించిన సీఎం చంద్రబాబు

అమరావతి: ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు సోమవారం పోలవరం ప్రాజెక్టును పరిశీలించారు. ఏలూరు జిల్లా పర్యటనలో భాగంగా ఆయన హెలికాప్టర్‌లో ప్రాజెక్టును ఏరియల్ వ్యూ ద్వారా వీక్షించారు. స్పిల్‌వే నుంచి గోదావరి వరద నీటి ప్రవాహాన్ని, ఎగువ, దిగువ కాఫర్ డ్యామ్‌ల మధ్య జరుగుతున్న పనులను ఆయన విహంగ వీక్షణం ద్వారా పరిశీలించారు. అనంతరం, క్షేత్రస్థాయిలో పర్యటించి ప్రాజెక్టు పనుల పురోగతిపై ఆరా తీశారు. ముఖ్యంగా ఎర్త్ కం రాక్ ఫిల్ డ్యాం (ఈసీఆర్‌ఎఫ్)లోని గ్యాప్ 1, గ్యాప్ 2 పనులతో పాటు, నిర్మాణంలో ఉన్న విద్యుత్ ఉత్పత్తి కేంద్రాన్ని కూడా ఆయన పరిశీలించారు. ప్రాజెక్టు ప్రస్తుత పరిస్థితి, పనుల వివరాలను అధికారులు సీఎంకు వివరించారు. ముఖ్యమంత్రి పర్యటనలో ఆయన వెంట జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు, ఆ శాఖకు చెందిన ఉన్నతాధికారులు ఉన్నారు. రాష్ట్రానికి జీవనాడి అయిన పోలవరం ప్రాజెక్టు పనుల పురోగతిపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిన నేపథ్యంలో ఈ పర్యటనకు ప్రాధాన్యత ఏర్పడింది.

## పవన్‌కు ఫ్యాన్స్ ఎక్కువ.. ఇప్పుడే జనాల్లోకి రాకుండా విశ్రాంతి తీసుకోమని చెప్పాను

మొదటి పేజీ తరువాయి

పవన్ కల్యాణ్ ఆరోగ్యంపై కీలక వ్యాఖ్యలు చేశారు. "పవన్ కల్యాణ్‌కు భుజం నొప్పితో ఆపరేషన్ జరిగింది. ఆయన్ను పరామర్శించడానికి నేను ముంబై వెళ్లాను. ఆరోగ్యం ఇంకా పూర్తిగా కుదుటపడలేదు. అయినా ప్రజల్లోకి వస్తానని డిప్యూటీ సీఎం అంటున్నారు. అభిమానుల తాకిడి వల్ల కొన్నిసార్లు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఆరోగ్యం బాగుంటేనే ప్రజలకు మరింత బాగా సేవ చేయగలరు. అందుకే పూర్తి ఆరోగ్యవంతుడయ్యే వరకు విశ్రాంతి తీసుకోమని చెప్పాను" అని చంద్రబాబు వివరించారు. ప్రధాని మోదీ, తాను, పవన్ కల్యాణ్ కలిసి రాష్ట్రాన్ని విధ్వంసం నుంచి వికాసం వైపు నడిపిస్తున్నామని, ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి మాటను నిలబెట్టుకుంటున్నామని స్పష్టం చేశారు.

పోలవరం పూర్తి చేసి జాతికి అంకితం చేస్తాం

గోదావరి పుష్కరాల కంటే ముందే పోలవరం ప్రాజెక్టును పూర్తి చేసి జాతికి అంకితం చేస్తామని ముఖ్యమంత్రి హామీ ఇచ్చారు. 2014-19 మధ్య కాలంలో తమ ప్రభుత్వం 72% పనులు పూర్తి చేస్తే, గడిచిన ఐదేళ్లలో గత ప్రభుత్వం కేవలం 2% పనులు మాత్రమే చేసి డయాఫ్రమ్ వాల్‌ను గోదావరి పాలు చేసిందని విమర్శించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక పనులను పరుగులు పెట్టిస్తున్నామని, ప్రాజెక్టును 89 శాతం పూర్తి చేశామని తెలిపారు.



పోలవరం నిర్వాసితులకు పూర్తిస్థాయిలో పరిహారం అందించి న్యాయం చేస్తామన్నారు.

ధవళేశ్వరం బ్యారేజీకి కొత్త కళ

పర్యటనలో భాగంగా తొలుత ధవళేశ్వరం వద్ద సర్ ఆర్థర్ కాటన్ బ్యారేజీకి రూ.152 కోట్ల వ్యయంతో 117 కొత్త గేట్ల ఏర్పాటు పనులను చంద్రబాబు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గోదావరి డెల్టాకు కాటన్ దొర చేసిన సేవలను స్మరించుకున్నారు. బ్యారేజీ గేట్లు, ఎలక్ట్రికల్ వ్యవస్థలు దెబ్బతింటే గత ప్రభుత్వం కనీసం గ్రీజు కూడా పెట్టలేదని, తమ ప్రభుత్వం 9 నెలల్లో కొత్త గేట్లను అమరుస్తుందని తెలిపారు. త్వరలో అఖండ గోదావరి ప్రాజెక్టును కూడా తీసుకొస్తామని ప్రకటించారు.

'గొడ్డలి పార్టీ'తోనే సమస్య

గత ప్రభుత్వంపై చంద్రబాబు తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. రాష్ట్రంలో గంజాయిని ప్రోత్సహించి యువత భవిష్యత్తును నాశనం చేశారని ఆరోపించారు. "నాకు రౌడీలు, బ్లేడ్ బ్యాచ్‌తో సమస్య లేదు. కానీ ఇప్పుడు గొడ్డలి పార్టీతోనే సమస్య వస్తోంది. వారు పవన్ కల్యాణ్ కుటుంబ సభ్యులపై కూడా వ్యక్తిత్వ హననానికి పాల్పడుతున్నారు. సోషల్ మీడియాలో అసభ్యంగా మాట్లాడే వారికి పెట్టుబడి ఫైనాన్స్ చేస్తున్నారు" అని మండిపడ్డారు. గంజాయి మత్తులో ఆడబిడ్డల జోలికి వస్తే వారికి అదే చివరి రోజు అవుతుందని హెచ్చరించారు. రాష్ట్రం ఆర్థికంగా ఇబ్బందుల్లో ఉన్నా, ఇచ్చిన హామీలను నెరవేరుస్తున్నామని చంద్రబాబు తెలిపారు. ఈ నెలలోనే 'తల్లికి వందనం' నిధులు జమ చేస్తామని, 'అన్నదాత సుఖీభవ' కింద రైతులకు సాయం అందించామని గుర్తుచేశారు. కోనసీమకు రైల్వే లైన్ తీసుకురావడంతో పాటు, పిచ్చుకలంక, బొజ్జర్లంక ప్రాంతాల్లో పర్యాటకాన్ని అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చారు. గోదావరి జిల్లాల ప్రజలు 2024 ఎన్నికల్లో అఖండ మెజార్టీ ఇచ్చి తమపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటామని చంద్రబాబు పేర్కొన్నారు.

## 17న కేబినెట్ భేటీ

మొదటి పేజీ తరువాయి

పాలమూరు--రంగారెడ్డి ప్రాజెక్టులోని ప్యాకేజీలు--7, 11, 15, 17ల అంచనాల పెంపు, జె.చొక్కారావు దేవాదుల ప్రాజెక్టు అంచనాలు తుదిసారిగా పెంపు, గట్టు రిజర్వాయర్ సామర్థ్యం పెంపునకు సంబంధించిన ప్రతిపాదనలపై గతంలో ఆర్థిక శాఖ కొర్రీలు వేయడంతో రాష్ట్ర మంత్రివర్గ ఆమోదానికి నోచుకోవడం లేదు. దీంతో సీఎం రేవంత్‌రెడ్డి ఇటీవల ఉమ్మడి మహబూబ్‌నగర్ ప్రాజెక్టులను సందర్శించి ఇచ్చిన హామీల అమలులో సైతం పురోగతి లేకుండా పోయింది. చివరిసారిగా జరిగిన మంత్రివర్గ సమావేశంలో ఈ అంశంపై మంత్రి ఉత్తమ్ తీవ్ర నిరసన వ్యక్తం చేయడంతో తదుపరి మంత్రివర్గ సమావేశంలో నీటిపారుదల శాఖకు సంబంధించిన పెండింగ్ ప్రతిపాదనలపైనే తొలుత చర్చిద్దామని సీఎం రేవంత్ హామీ ఇచ్చారు. సీఎం సమక్షంలో ప్రాజెక్టుల అంచనాల పెంపు ప్రతిపాదనలపై మంత్రులు ఉత్తమ్, భట్టి విక్రమార్క చర్చించినట్టు తెలిసింది. ప్రతిపాదనలపై ఆర్థిక శాఖ అభ్యంతరాలకు నీటిపారుదల శాఖ నుంచి సమగ్ర వివరణ కోరినట్టు సమాచారం. కాళేశ్వరం, దేవాదుల ప్రాజెక్టుల ద్వారా గోదావరి జలాలను రాష్ట్ర ప్రభుత్వం ఎత్తిపోయడం లేదని బీఆర్‌ఎస్ నేతలు చేస్తున్న ఆరోపణలను సమర్థవంతంగా తిప్పికొట్టే అంశంపై సైతం చర్చించినట్టు తెలిసింది.

## పోలవరం, బనకచర్లపై పిటిషన్.. తెలంగాణకు సుప్రీంకోర్టులో ఎదురుదెబ్బ

హైదరాబాద్: అంతర్రాష్ట్ర జల వివాదాలకు సంబంధించిన అంశాల్లో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా తెలంగాణ ప్రభుత్వం దాఖలు చేసిన పిటిషన్‌పై సుప్రీంకోర్టులో ఎదురుదెబ్బ తగిలింది. పోలవరం ప్రాజెక్టు, కృష్ణా నదీ జలాల వినియోగం, బనకచర్ల క్రాస్ రెగ్యులేటర్ అంశాలపై దాఖలైన పిటిషన్‌ను జస్టిస్ విక్రమ్‌నాథ్ నేతృత్వంలోని ధర్మాసనం విచారించింది. ఈ కేసులో మొత్తం 15 మంది ప్రతివాదులు ఉన్నారని, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చేపడుతున్న పనులపై తక్షణమే స్టే విధిస్తూ నోటీసులు జారీ చేయాలని కోర్టును తెలంగాణ తరఫు న్యాయవాది కోరారు. అయితే, తెలంగాణ దాఖలు చేసిన పిటిషన్‌లో తీవ్ర సాంకేతిక లోపాలు ఉన్నాయని ధర్మాసనం గుర్తించింది. వాటిని సరిచేసే వరకు విచారణ చేపట్టలేమని స్పష్టం చేసింది. ప్రాథమిక లోపాలు సరిదిద్దకముందే ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి నోటీసులు జారీ చేయడం గానీ, మధ్యంతర ఉత్తర్వులు (ఇంజెక్షన్/స్టే) ఇవ్వడం గానీ సాధ్యం కాదని సుప్రీంకోర్టు తేల్చిచెప్పింది. ముందుగా పిటిషన్‌లోని లోపాలను సవరించాలని తెలంగాణ ప్రభుత్వానికి సూచించింది. ఆ తర్వాతే మిగిలిన అంశాలపై విచారణ చేపడతామని పేర్కొంది. అనంతరం కేసు విచారణను వాయిదా వేసింది.

## విశాఖకు జగన్..

అమరావతి: వైసీపీ అధినేత జగన్ విశాఖపట్నంలో పర్యటించనున్నారు. ఇటీవల సముద్రంలో జరిగిన పడవ ప్రమాదంలో గల్లంతైన ఆరుగురు మత్స్యకారుల కుటుంబాలను ఆయన పరామర్శించనున్నారు. ఈ నెల 14వ తేదీనఈ నెల 14వ తేదీన జగన్ పర్యటన ఖరారైంది. ఈ పర్యటన వివరాలను వైసీపీ విశాఖ జిల్లా అధ్యక్షుడు కేకే రాజు ఆదివారం వెల్లడించారు. జూలై 14న ఉదయం 10:30 గంటలకు జగన్ విశాఖపట్నం విమానాశ్రయానికి చేరుకుంటారని, అక్కడి నుంచి నేరుగా దక్షిణ నియోజకవర్గంలోని జబ్బరుపేటకు వెళ్లి గల్లంతైన మత్స్యకారుల కుటుంబాలను ఓదార్చుతారని తెలిపారు. ప్రమాదం నుంచి ప్రాణాలతో బయటపడిన కరి చిన్నాతో పాటు అతని కుటుంబ సభ్యులతోనూ జగన్ మాట్లాడతారని చెప్పారు. ఈ సందర్భంగా కేకే రాజు రాష్ట్ర ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. తీరానికి కేవలం 8 నాటికల్ మైళ్ల దూరంలో ప్రమాదం జరిగినా, సహాయక బృందాలు ఘటనా స్థలానికి చేరడానికి 20 గంటల సమయం పట్టిందని ఆరోపించారు. కోస్ట్ గార్డ్, నేవీ, మెరైన్ పోలీసు, మత్స్య, రెవెన్యూ శాఖల మధ్య సమన్వయ లోపం కారణంగానే ఆరుగురు మత్స్యకారులు గల్లంతయ్యారని అన్నారు. గల్లంతైన వారి ఆచూకీ లభించకముందే రెస్క్యూ ఆపరేషన్‌ను నిలిపివేయడాన్ని ఆయన తప్పుబట్టారు. జిల్లాకు చెందిన హోం మంత్రి అనిత బాధితులను పరామర్శించకపోవడం దారుణమన్నారు. సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, మంత్రులు లోకేశ్, అచ్చెన్నాయుడు ఈ విషాదంపై మౌనంగా ఉన్నారంటూ విమర్శించారు. జూలై 4న గంగవరం తీరానికి 10 నాటికల్ మైళ్ల దూరంలో ఏడుగురు మత్స్యకారులతో వెళ్లిన మర పడవ బోల్తా పడిన విషయం తెలిసిందే. వీరిలో ఒకరు ప్రాణాలతో బయటపడగా, ఆరుగురి ఆచూకీ లభించలేదు. నాలుగు రోజుల పాటు నేవీ, కోస్ట్ గార్డ్ గాలింపు చర్యలు చేపట్టినా ఫలితం లేకపోవడంతో ఆపరేషన్‌ను నిలిపివేశారు. రాష్ట్ర ప్రభుత్వం గల్లంతైన వారి కుటుంబాలకు రూ. 10 లక్షల చొప్పున పరిహారం ప్రకటించింది.

## షాబాద్ హత్యలపై హరీశ్ రావు సంచలన వ్యాఖ్యలు

మొదటి పేజీ తరువాయి

రూ.20 లక్షలు లంచం తీసుకొని ఆరుహత్యల నిందితుడు రాజ్ కుమార్‌ను అరెస్టు కాకుండా కాపాడారు. మార్కెట్ కమిటీ ఛైర్మన్ అండదండలతో పోక్సో కేసులో నిందితుడిగా ఉన్న రాజ్‌కుమార్‌ను పోలీసులు అరెస్ట్ చేయకుండా 45 రోజులు టైమ్ ఇచ్చి కాపాడారు. ఈలోపు నిందితుడు కోర్టుకు పోయి బెయిల్ తెచ్చుకొని ఆరుగురిని హత్య చేశాడు" అని సంచలన వ్యాఖ్యలు చేశారు. ఆంధ్రప్రదేశ్‌లో వైఎస్సార్సీపీ స్పోక్స్‌పర్సన్ నాగార్జున యాదవ్ అనే నాయకుడు రేవంత్ రెడ్డిని పెయింట్ వేస్తారు అన్నందుకే ఆయనను అరెస్ట్ చేశారని, నల్లబాలు ట్విట్టర్‌లో ట్వీట్ చేస్తే పోలీసులు అతనిని జైలుకు తరలించారు. కానీ రేప్ చేసిన నిందితుడు రాజ్ కుమార్‌ను అరెస్ట్ చేయకుండా, అతడితో కూర్చొని పోలీసులు మందు తాగారు అని హరీశ్ రావు ఆరోపించారు. కాగా రాష్ట్రవ్యాప్తంగా సంచలనం సృష్టించిన షాబాద్ మండలం దైవాలగూడ సామూహిక హత్యల కేసులో నిందితుడు రాజ్‌కుమార్ కోసం పోలీసుల గాలింపు కొనసాగుతోంది. ఆ హంతకుడి కోసం తెలుగు రాష్ట్రాలతో పాటు సరిహద్దు ప్రాంతాలలో పోలీసులు గాలింపులు చేపడుతున్నారు. ఈ విషయంలో ఎటువంటి పుకార్లు నమ్మవద్దని ఏదైనా ఉంటే తామే అధికారికంగా ప్రకటిస్తామని పోలీసులు ప్రకటించారు.

## గోవధ కేసు.. సీఎం విజయ్ ప్రభుత్వానికి సుప్రీంకోర్టులో ఊరట!

తీసుకోవాలని హైకోర్టు తమిళనాడు ప్రభుత్వాన్ని ఆదేశించింది. ఈ ఉత్తర్వులను సవాలు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం దాఖలు చేసిన పిటిషన్‌ను విచారించిన జస్టిస్ విక్రమ్‌నాథ్, జస్టిస్ సందీప్ మెహతా ధర్మాసనం హైకోర్టు ఆదేశాల అమలుపై స్టే విధిస్తూ ప్రతివాదులకు నోటీసులు జారీ చేసింది. 1958 తమిళనాడు జంతు సంరక్షణ చట్టంలోని నిబంధనలకు విరుద్ధంగా హైకోర్టు సంపూర్ణ నిషేధం విధించిందని రాష్ట్ర ప్రభుత్వం సుప్రీంకోర్టుకు తెలిపింది. ఆ చట్టం ప్రకారం 10 ఏళ్లు దాటిన లేదా వ్యవసాయం, సంతానోత్పత్తికి పనికిరాని పశువులకు సంబంధిత అధికారుల ధ్రువీకరణతో వధకు అనుమతి ఉందని ప్రభుత్వం వాదించింది. అలాంటి చట్టపరమైన వెసులుబాట్లు ఉన్నప్పటికీ అన్ని సందర్భాల్లోనూ వధను పూర్తిగా నిషేధించడం చట్ట పరిధిని మించిపోయిన చర్య అని పేర్కొంది. వాదనలు విన్న సుప్రీంకోర్టు, మద్రాస్ హైకోర్టు ఉత్తర్వులకు "సవరణ అవసరం ఉంది" అని వ్యాఖ్యానించింది. దీంతో హైకోర్టు ఇచ్చిన ఆదేశాల అమలును తదుపరి ఉత్తర్వులు వచ్చే వరకు నిలిపివేసింది. రాష్ట్ర ప్రభుత్వం దాఖలు చేసిన పిటిషన్‌పై ప్రతివాదుల నుంచి సమాధానం కోరుతూ విచారణను వాయిదా వేసింది. బహిరంగ ప్రదేశాల్లో అక్రమంగా ఆవులను వధిస్తున్నారని ఆరోపిస్తూ ఇందు మక్కల్ కట్చి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సూర్య మద్రాస్ హైకోర్టును ఆశ్రయించారు. ఈ పిటిషన్‌పై విచారణ జరిపిన హైకోర్టు, అధికారికంగా గుర్తింపు పొందిన కబేళాల్లో మాత్రమే జంతువుల వధ జరగాలని స్పష్టం చేసింది. అలాగే రాజ్యాంగంలోని ఆదేశిక సూత్రాల్లోని ఆర్టికల్-48ను ప్రస్తావిస్తూ ఆవులు, దూడల వధను నిరోధించే దిశగా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని ఆదేశించింది. అయితే ఈ ఆదేశాలు చట్టాన్ని మించిపోయాయని రాష్ట్ర ప్రభుత్వం అభ్యంతరం వ్యక్తం చేయడంతో వ్యవహారం సుప్రీంకోర్టుకు చేరింది.

## పవన్ కల్యాణ్‌ను పరామర్శించిన మహారాష్ట్ర ముఖ్యమంత్రి ఫడ్నవీస్

అమరావతి: ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి, జనసేన అధినేత పవన్ కల్యాణ్‌ను మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్ పరామర్శించారు. భుజానికి శస్త్రచికిత్స చేయించుకుని ముంబైలోని కోకిలాబెన్ ధీరూభాయ్ అంబానీ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న పవన్‌ను ఫడ్నవీస్ సోమవారం కలిసి, ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. పవన్ కల్యాణ్ త్వరగా కోలుకోవాలని ఆయన ఆకాంక్షించారు. పవన్ కల్యాణ్ కుడి భుజానికి శనివారం సుమారు మూడున్నర గంటల పాటు వైద్యులు విజయవంతంగా శస్త్రచికిత్స నిర్వహించారు. 2016లో ఆయన భుజానికి గాయమవగా, ఇటీవలి రాజకీయ పర్యటనల్లో అభిమానులు, కార్యకర్తల తాకిడి కారణంగా ఆ గాయం తీవ్రతరమైంది. దీంతో వైద్యులు శస్త్రచికిత్స చేయాలని సూచించారు. ప్రస్తుతం ఆయన ఆరోగ్యం నిలకడగా ఉందని, వేగంగా కోలుకుంటున్నారని వైద్య బృందం వెల్లడించింది. ఆదివారం నాడు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబుతో పాటు పలువురు మంత్రులు, ఎంపీలు ఆసుపత్రికి వెళ్లి పవన్‌ను పరామర్శించారు. ఆయనను విశ్రాంతి తీసుకోవాలని కోరుతూ, త్వరగా కోలుకుని ప్రజాసేవలో పాల్గొనాలని ఆకాంక్షించారు. వైద్యుల సూచనల మేరకు పవన్ మూడు వారాల పాటు ఫిజియోథెరపీ తీసుకోవాల్సి ఉంటుంది. ఆరు నెలల తర్వాత ఆయన ఎడమ భుజానికి కూడా వైద్య పరీక్షలు నిర్వహించనున్నారు. ఫడ్నవీస్ పరామర్శ రాజకీయాలకు అతీతంగా నాయకుల మధ్య ఉన్న సౌభ్రాతృత్వానికి నిదర్శనంగా నిలిచింది. తనను పరామర్శించినందుకు ఫడ్నవీస్‌కు పవన్ కృతజ్ఞతలు తెలిపారు.

## నార్వే గుహలో బయటపడ్డ 75,000 ఏళ్ల నాటి రహస్య జీవ ప్రపంచం!

ఢిల్లీ: నార్వేలో శాస్త్రవేత్తలు జరిపిన పరిశోధనలో ఒక అద్భుతమైన చారిత్రక విషయం వెలుగులోకి వచ్చింది. సుమారు 75,000 ఏళ్ల క్రితం, చివరి హిమయుగంలోని ఒక వెచ్చని కాలంలో ఆర్కిటిక్ ప్రాంతం ఎంతటి గొప్ప జీవవైవిధ్యంతో విలసిల్లిందో తెలియజేసే కీలక ఆధారాలను ఒక గుహలో కనుగొన్నారు. టైమ్స్ ఆఫ్ ఇండియా కథనం ప్రకారం, ఈ ఆవిష్కరణ యూరోపియన్ ఆర్కిటిక్‌లో ఇప్పటివరకు కనుగొన్న జంతు సమాజాలలో ఇదే అత్యంత పురాతనమైనదిగా రికార్డు సృష్టించింది. ఈ గుహలోని సహజ నిక్షేపాలు సున్నితమైన ఎముకలు, అవక్షేపాలు, జన్యు పదార్థాలను వేల సంవత్సరాలుగా భద్రపరచడం విశేషం. నార్వే ఉత్తర తీరంలో ఉన్న 'ఆర్నే క్వామ్‌గ్రోట్టా' అనే ఈ గుహ 1990లలో ఒక టన్నెల్ నిర్మాణం సమయంలో అనుకోకుండా బయటపడింది. అయితే, దశాబ్దాల పాటు దానిపై ఎవరూ పెద్దగా దృష్టి పెట్టలేదు. 2021-2022 మధ్యకాలంలో శాస్త్రవేత్తలు తవ్వకాలు జరపగా, ఈ అద్భుత ప్రపంచం ఆవిష్కృతమైంది. ఈ గుహలో క్షీరదాలు, పక్షులు, చేపలకు చెందిన మొత్తం 46 విభిన్న జాతుల అవశేషాలను గుర్తించారు. సముద్ర, టండ్రా, మంచినీటి ఆవాసాలు ఒకేచోట కలిసి ఉన్న ఒక సంక్లిష్టమైన తీరప్రాంత పర్యావరణ వ్యవస్థ ఇక్కడ ఉండేదని ఇది సూచిస్తోంది. ఈ గుహలో ధ్రువపు ఎలుగుబంట్లు, వాల్రస్‌లు, బోహెడ్ తిమింగలాలు, హార్బర్ పోర్పోయిస్‌లు వంటి సముద్ర జీవులతో పాటు, అట్లాంటిక్ పఫిన్‌లు, కామన్ ఐడర్‌ల వంటి పక్షుల అవశేషాలు లభించాయి. భూమ్మీద జీవించే రెయిన్‌డీర్‌లతో పాటు, మంచినీటి చేపల అవశేషాలు కూడా ఇక్కడ దొరికాయి. ముఖ్యంగా, ఆ కాలంలో స్కాండినేవియాలో ఉన్నట్లు ఇప్పటివరకు తెలియని 'కాలర్డ్ లెమ్మింగ్స్' అనే ఎలుక జాతిని కూడా ఇక్కడ గుర్తించడం శాస్త్రవేత్తలను ఆశ్చర్యపరిచింది. ఈ జీవజాలం ఉనికిని బట్టి చూస్తే, 75,000 ఏళ్ల క్రితం ఆ ప్రాంతంలో ఏడాది పొడవునా కాకుండా, కేవలం సీజనల్‌గా మాత్రమే సముద్రపు మంచు ఉండేదని, విశాలమైన టండ్రా మైదానాలు, నదులు, సరస్సులు ఉండేవని తెలుస్తోంది. ఈ ఆవిష్కరణ వాతావరణ మార్పుల ప్రభావంపై కీలక పాఠాలను అందిస్తోంది. హిమానీనదాలు వెనక్కి తగ్గినప్పుడు, అంటే వాతావరణం వెచ్చగా మారినప్పుడు, జంతువులు ఈ ప్రాంతంలోకి వలస వచ్చాయని శాస్త్రవేత్తలు విశ్లేషిస్తున్నారు. తిరిగి వాతావరణం చల్లబడి, మంచు విస్తరించినప్పుడు అనేక జాతులు ఆ మార్పులకు అనుగుణంగా మారలేకపోయాయని లేదా సురక్షిత ప్రాంతాలకు వెళ్లలేక అంతరించిపోయాయని డీఎన్ఏ ఆధారాలు చెబుతున్నాయి. వేగవంతమైన వాతావరణ మార్పులకు చలిని తట్టుకునే జీవులు కూడా ఎంత బలహీనంగా ఉంటాయో ఈ పరిశోధన స్పష్టం చేస్తోంది. "ఎ 75,000-ఎ-శ్రీశ్రీస స్కాండినేవియన్ ఆర్కిటిక్ కేవ్ డిపాజిట్ రివీల్స్ పాస్ట్ ఫానల్ డైవర్సిటీ అండ్ పాలియోఎన్విరాన్‌మెంట్" పేరుతో ఈ అధ్యయనం ప్రఖ్యాత 'ప్రొసీడింగ్స్ ఆఫ్ ది నేషనల్ అకాడమీ ఆఫ్ సైన్సెస్' జర్నల్‌లో ప్రచురితమైంది. ఈ ఆవిష్కరణ ఆర్కిటిక్ శిలాజ రికార్డులో ఉన్న ఒక పెద్ద ఖాళీని పూరించడమే కాకుండా, గడిచిన కాలపు పర్యావరణ వ్యవస్థలను అర్థం చేసుకోవడానికి ఒక అమూల్యమైన అవకాశాన్ని కల్పించింది.

## మత్స్యకారుల మరణాలపై జగన్ శవ రాజకీయాలు చేస్తున్నారు...

### ఏ ముఖం పెట్టుకుని పరామర్శిస్తారు?: మంత్రి కొల్లు రవీంద్ర



అమరావతి: ఐదేళ్ల పాలనలో అన్ని వర్గాల ప్రజలను దారుణంగా మోసం చేసి, నట్టేట ముంచి, ఇప్పుడు ఏ మొహం పెట్టుకుని పరామర్శల పేరుతో దొంగ నాటకాలు ఆడుతున్నారని వైసీపీ అధినేత జగన్ పై రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. సోమవారం నాడు మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయం ఎన్టీఆర్ భవన్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. మత్స్యకారుల కడుపు కొట్టి, వారి నోటికాడి కూడు లాక్కున్న జగన్ రెడ్డి.. ఇప్పుడు పెద్ద యోగ్యుడిలా పరామర్శల డ్రామాలు ఆడటం సిగ్గుచేటని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. విశాఖపట్నం సముద్ర తీరంలో ఇటీవల జరిగిన పడవ ప్రమాదంపై ప్రభుత్వం తక్షణం స్పందించిందని కొల్లు రవీంద్ర తెలిపారు. ప్రమాద సమాచారం అందిన వెంటనే ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాలతో నేవీ, కోస్ట్ గార్డ్ బృందాలను రంగంలోకి దించి గాలింపు చర్యలు చేపట్టామన్నారు. ప్రమాదం నుంచి ప్రాణాలతో బయటపడిన మత్స్యకారుడు చిన్నా అందించిన సమాచారంతో 72 గంటల పాటు గాలించినా మిగతా ఆరుగురి ఆచూకీ లభించలేదన్నారు. కోస్ట్ గార్డ్, త్రీ-మెన్ కమిటీ నివేదికల ఆధారంగా వారు మరణించినట్లు నిర్ధారించి, కేవలం 72 గంటల వ్యవధిలోనే బాధిత కుటుంబాలకు రూ. 10 లక్షల చొప్పున ఎక్స్‌గ్రేషియా చెక్కులను అందించామని వివరించారు. భారతదేశ చరిత్రలోనే ఇంత వేగంగా సాయం అందించిన ఘనత కూటమి ప్రభుత్వానిదేనని స్పష్టం చేశారు. ఇలాంటి దురదృష్టకర ఘటనను కూడా జగన్ రాజకీయం చేస్తున్నారని కొల్లు రవీంద్ర మండిపడ్డారు. "ప్రభుత్వం బాధితులకు కొండంత ధైర్యాన్నిస్తే.. మీరు శవ రాజకీయాలు చేయడానికి వెళు_న్నారా?" అని ప్రశ్నించారు. గతంలో వైజాగ్ హార్బర్‌లో 45 బోట్లు కాలి బూడిదైతే కనీసం పలకరించని జగన్, ఇప్పుడు డ్రామాలు ఆడుతున్నారని విమర్శించారు. తన ఐదేళ్ల పాలనలో 63 మంది మత్స్యకారులు సముద్రంలో గల్లంతై చనిపోతే, వారి కుటుంబాలకు డెత్ సర్టిఫికెట్లు కూడా ఇప్పించలేని దౌర్భాగ్యపు ముఖ్యమంత్రి జగన్ అని ఆరోపించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఆ 63 కుటుంబాలకు రూ. 3.15 కోట్ల సాయం అందించి ఆదుకుందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే మత్స్యకారులకు అండగా నిలుస్తోందని రవీంద్ర వివరించారు. వేట నిషేధ భృతిని ఏకంగా రూ. 20,000కి పెంచి, రూ. 258 కోట్లకు పైగా నిధులను వారి ఖాతాల్లో జమ చేశామన్నారు. మత్స్యకారుల చెరువుల హక్కులను కాలరాసేందుకు జగన్ తెచ్చిన దుర్మార్గపు జీవో నెం. 217ను రద్దు చేశామని తెలిపారు. కేంద్ర ప్రభుత్వ పథకాలకు రాష్ట్ర వాటా ఇవ్వకుండా నిర్వీర్యం చేసిన ఘనత జగన్‌కే దక్కుతుందని ఎద్దేవా చేశారు. గతంలో హుద్‌హుద్ తుపాను సమయంలో చంద్రబాబు దెబ్బతిన్న బోట్లకు రూ. 6 లక్షల చొప్పున సాయం అందించారని, వేలమంది ఆక్వా రైతులను ఆదుకున్నారని గుర్తుచేశారు. మత్స్యకారుల రక్షణ కోసం 4,560 శాటిలైట్ ట్రాన్స్‌పాండర్లను ఉచితంగా అందించామని, 9 ఫిషింగ్ హార్బర్ల నిర్మాణాన్ని వేగవంతం చేశామని తెలిపారు. జువ్వలదిన్నె వంటి చోట్ల కులాల మధ్య చిచ్చులు పెట్టి రాజకీయ లబ్ధి పొందాలని చూస్తే సహించేది లేదని హెచ్చరించారు. ఐదేళ్ల పాలనలో మత్స్యకారులకు ఏం చేశారో దమ్ముంటే చర్చకు రావాలని జగన్‌కు సవాల్ విసిరారు. మత్స్యకారులకు ఏ మేలు జరిగినా అది తెలుగుదేశం, కూటమి ప్రభుత్వంతోనే సాధ్యమైందని కొల్లు రవీంద్ర స్పష్టం చేశారు.

## ముత్యాలమ్మ కాలనీలో అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ పనులు ప్రారంభం..

11వ డివిజన్‌లో డ్రైనేజీ నిర్మాణ పనుల శంకుస్థాపన..

కార్పొరేటర్ పాలకూరి సుమలత సంతోష్ గౌడ్.



నల్గొండ జులై 12,( లోకల్ గైడ్ ప్రతినిధి ): నల్గొండ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 11వ డివిజన్ ముత్యాలమ్మ కాలనీలో అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణ పనులను ఆదివారం ఈ కార్యక్రమన్ని స్థానిక మున్సిపల్‌కార్పొరేటర్ పాలకూరి సుమలత సంతోష్ గౌడ్, డివిజన్ ఇన్‌చార్జి పజ్జేరి ప్రదీప్ పాల్గొని పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కాలనీవాసులకు మెరుగైన పారిశుద్ధ్య వసతులు కల్పించడం, మురుగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపించడమే ఈ పనుల ప్రధాన ఉద్దేశమని తెలిపారు. పనులను నాణ్యతతో, నిర్ణీత గడువులో పూర్తి చేయాలని అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షుడు చిత్రం శ్రీనివాస్, పోగుల సాయికుమార్, దుబ్బ సుధాకర్, పబ్బిళ్ల రమేష్, కాసర్ల సునీత, మాతంగి హేమలతతో పాటు కాలనీవాసులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## నేడే కళాశాల బంద్

### ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ బకాయిల విడుదల చేయాలి.



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి . లోకల్ గైడ్.తెలంగాణ రాష్ట్రంలో పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ నేడు (జూలై 14) రాష్ట్రవ్యాప్తంగా కళాశాల బంద్ నిర్వహిస్తున్నట్లు ఎబివిపి మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయ అధ్యక్షుడు ఢ స్టేట్ వర్కింగ్ కమిటీ మెంబర్ రాగిఫణి హనుమాన్ చారి వెల్లడించారు. ప్రభుత్వం విద్యార్థుల సమస్యలను వెంటనే పరిష్కరించి పెండింగ్‌లో ఉన్న బకాయిలను విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు. రాష్ట్రంలోని విద్యార్థులు, కళాశాల యాజమాన్యాలు బంద్‌ను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

## అమరవీరుల త్యాగాలను గానం చేసినవాడు అరుణోదయ నాగన్న.

-- సీపీఐ (యం-యల్) న్యూడెమోక్రసీ



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి .లోకల్ గైడ్. సీపీఐ (యం-యల్) న్యూడెమోక్రసీ తెలంగాణ రాష్ట్ర కమిటీ సభ్యులు, అరుణోదయ వ్యవస్థాపక సభ్యులు, విప్లవ సాంస్కృతిక ఉద్యమ నాయకుడు, అరుణోదయ గౌరవ అధ్యక్షులు కామ్రేడ్ అరుణోదయ నాగన్న సంతాప సభను సీపీఐ (యం-యల్) న్యూడెమోక్రసీ నగర కమిటీ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని శ్రామిక భవన్ లో బొమ్మిడి నగేష్ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. కామ్రేడ్ నాగన్న చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా సీపీఐ (యం-యల్) న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి సాగర్ మాట్లాడుతూ కామ్రేడ్ అరుణోదయ నాగన్న ఎమర్జెన్సీ కాలంలో విప్లవోద్యమానికి ఆకర్షితులై నాటినుండి నేటి వరకు సాంస్కృతిక ఉద్యమంలో అలుపెరగని కృషి చేశారన్నారు. ప్రజలను చైతన్యవంతం చేయడం కోసం అనేక ప్రజా కళారూపాలను, బుర్రకథలను, జానపదులను రచించడమే గాకుండా స్వయంగా తానే పాడి ప్రజలను మేలుకొలిపారన్నారు. కామ్రేడ్ అరుణోదయ నాగన్న పాడిన పాటలు రెండు తెలుగు రాష్ట్రాల్లోనే కాకుండా దేశవ్యాప్తంగా ప్రాచుర్యం పొందాయ అన్నారు. సద్దాం హుస్సేన్, గోదావరి లోయ ప్రతిఘటన ఉద్యమ అమర వీరులు ఎల్లన్న, బాటన్న, ముష్కి, కాచనపల్లి అమరవీరులు తో మొదలుపెట్టి రవన్న,లింగన్న వరకు అమరవీరులను ప్రజల గుండెల పై స్థిర స్థాయిగా నిలిచిపోయేలా పాటలు పాడారనీ అన్నారు. అరుణోదయ నాగన్న తుది శ్వాస వరకు సీపీఐ (ఎం ఎల్) న్యూడెమోక్రసీ రాష్ట్ర నాయకుడిగా కొనసాగరని తెలిపారు. పేదరికం అనారోగ్యంతో పోరాటం చేస్తూనే తన తుది శ్వాస వరకు విప్లవ ఉద్యమంలో పనిచేశారన్నారు. కామ్రేడ్ అరుణోదయ నాగన్న మరణం సాంస్కృతిక ఉద్యమానికి, విప్లవ ఉద్యమానికి తీరని లోటుని అన్నారు. నాగన్న ఆశయాలైన నూతన ప్రజాస్వామిక విప్లవం కోసం ప్రజాయుద్ధ పంథా లో పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. నేడు దేశంలో మోడీ ప్రభుత్వం ఫాసిస్ట్ విధానాలను వేగవంతం చేశాడాని అన్నారు. ప్రజల దోచి కార్పొరేట్ కు కట్టబెట్టడమే మోడీ ప్రభుత్వ అభివృద్ధి అని అన్నారు. పాసిజం వైపు వేగంగా దేశాన్ని నెట్టివేస్తున్నారని అన్నారు. ఈ విధానాలపై అరుణోదయ నాగన్న అందించిన పోరాట స్ఫూర్తితో ఉద్యమించాలని పిలుపునిచ్చారు . ఈ కార్యక్రమంలో ఐ ఎఫ్ టీ యూ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు బొంగరాల నర్సింహా, బొమ్మిడి నగేష్, పివైయల్ జిల్లా కార్యదర్శి బి. వి చారి, ఏఐకెఎంఎస్ జిల్లా నాయకులు కల్లూరి అయోధ్య, ఐ ఎఫ్ టీ యూ జిల్లా నాయకులు రావుల వీరేష్, చింతల వెంకటరమణ, దాసరి నర్సింహా, కత్తుల చంద్రశేఖర్, పట్టణ నాయకులు బోల్లేపల్లి రామకృష్ణ, క్రాంతి, మామిడాల ప్రవీణ్, సుఖేందర్ తదితరులు పాల్గొన్నారు.



## రాష్ట్ర ప్రజలందరూ సుఖశాంతులు ఆయురారోగ్యాలు సుభిక్షంతో ఉండాలి.

నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం.

నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి. లోకల్ గైడ్.మహాశివుడి జన్మనక్షత్రమైన ఆరుద్ర నక్షత్రం సందర్భంగా నార్కట్‌పల్లి మండలం చెర్వుగట్టు గ్రామంలోని శ్రీ పార్వతి జడల రామలింగేశ్వర స్వామి ఆలయాన్ని ప్రభుత్వ విప్, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం దర్శించుకుని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు వేదమంత్రోచ్చారణల నడుమ పూజా కార్యక్రమాలను నిర్వహించారు. అనంతరం ఎమ్మెల్యే వేముల వీరేశం రాష్ట్ర ప్రజలందరూ సుఖశాంతులు, ఆయురారోగ్యాలు, సుభిక్షంతో ఉండాలని స్వామివారిని ప్రార్థించారు.

## డీటీఎఫ్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులుగా ఆవాల నరహరి, చకినాల రామ్‌మోహన్



లోకల్ గైడ్ . కరీంనగర్ ప్రతినిధి జులై 13:నిన్న కరీంనగర్ జిల్లా కేంద్రంలో కలెక్టరేట్ రోడ్డు లోని కృషి భవన్‌లో డెమోక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ పదహారవ జిల్లా కౌన్సిల్ సమావేశం జరిగింది. అనంతరం జిల్లా కమిటీ ఎన్నికలు జరిగాయి. ఈ ఎన్నికలలో అధ్యక్షులుగా ఆవాల నరహరి ప్రధాన కార్యదర్శిగా చకినాల రామ్‌మోహన్ ఉపాధ్యక్షులుగా ఏ. దామోదర్ , హుమేరా జబీన్ , టి.తిరుపతి గౌడ్ కార్యదర్శులుగా ఏ.శ్రీనివాస్ , ఆర్. శంకరయ్య, బి. రమేష్, ఎస్. చక్రధర్ ఆడిట్ కమిటీ కన్వీనర్‌గా యు. శంకర్ సభ్యులుగా యం. సత్యనారాయణ రెడ్డి, బి.శ్రీనివాస్‌లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా రాష్ట్ర ఉపాధ్యక్షులు వి రాజిరెడ్డి గారు, రాష్ట్ర పూర్వ అధ్యక్షులు కె నారాయణ రెడ్డి, ఎం . రఘుశంకర్ రెడ్డి పూర్వ రాష్ట్ర కార్యదర్శి కె.చంద్రమౌళి గార్లు హాజరయ్యారు . ఎన్నికల అధికారిగా రాష్ట్ర కార్యదర్శి ఏ.శ్రీనివాస్ రెడ్డి, ఎన్నికల పరిశీలకులుగా బి. శ్యామ్ గార్లు వ్యవహరించారు. ఈ సందర్భంగా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులుగా ఎన్నికైన అవాల నరహరి, చకినాల రామ్‌మోహన్ గార్లు మాట్లాడుతూ తమను ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు డీటీఎఫ్ కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు. అదే విధంగా కరీంనగర్ జిల్లాలోని ఉపాధ్యాయ, విద్యారంగ సమస్యల పరిష్కారానికి శక్తివంచన లేకుండా కృషి చేస్తామని అన్నారుఅదేవిధంగా రాష్ట్ర కౌన్సిలర్ లు గా 16 మందిని ఎన్నుకున్నారు. 1.నారాయణరెడ్డి 2.రఘుశంకర్ రెడ్డి3 .రాజిరెడ్డి 4.ఈశ్వర్ రెడ్డి 5.దేవేందర్ 6.తూముల తిరుపతి 7.కేషన్ రెడ్డి 8.సంపతి9.రాజమౌళి10.సముద్ర లా అంజయ్య 11.జయప్రద గౌతమీ 12.సదానందం13.రాంకిరన్14.అరుణ 15.నరసింహరెడ్డి16. మోహినుద్దీన్

## సాగు నీరు లేక విలవిల్లాడుతున్న అన్నదాత:

.... భూక్య బాలాజీ రైతు



లోకల్ గైడ్ మహబూబాబాద్ మహబూబాబాద్ జిల్లా కురవి మండలం రాజోలు రెవిన్యూ శివారు వ్యవసాయ భూమిలో రైతు పడుతున్న కష్టాలు తెలుపుతున్న పోలంపల్లి తండా గ్రామపంచాయతీ రైతు భూక్య బాలాజీ మాట్లాడుతూ

### పంటలను కాపాడుకోవడానికి పడరాని పాట్లు!

ప్రస్తుత సాగు సీజన్‌లో వర్షాలు ముఖం చాటేయడం, చెరువులు, కుంటల్లో నీరు అడుగంటడంతో రైతాంగం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటోంది. చేతికొచ్చిన పంటను కాపాడుకోవడానికి రైతులు అల్లాడిపోతున్నారు. పెట్టిన పెట్టుబడులు ఎక్కడ బూడిదలో పోసిన పన్నీరు అవుతాయోనని అన్నదాతలు ఆందోళన చెందుతున్నారు. పత్తి, ఇతర అపరాల సాగు చేసిన రైతులు.. పంట మొలకెత్తిన దశలోనే నీరు అందక ఎండిపోయే పరిస్థితి వచ్చిందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

### గిన్నెలు, బకెట్లతో నీళ్లు పోస్తున్న దుస్థితి

పొలాల్లో బోర్లు ఎండిపోవడంతో, కనీసం మొలక దశలో ఉన్న మొక్కలను బతికించుకోవడానికి రైతులు చేతులతో, చిన్న చిన్న గిన్నెలు, బకెట్లతో నీటిని తెచ్చి మొక్కల మొదళ్లలో పోస్తున్నారు. ఎంతో శ్రమకోర్చి, ఎండనక వాననక కష్టపడుతున్నా నీటి కొరత వారి ఆశలపై నీళ్లు చల్లుతోంది. పెరిగిన పెట్టుబడి వ్యయం: సకాలంలో వర్షాలు పడకపోవడంతో ట్యాంకర్ల ద్వారా నీటిని కొనుగోలు చేసి పంటలు పారించాల్సిన పరిస్థితి ఏర్పడిందని రైతులు చెబుతున్నారు. అధికారుల చొరవ అవసరం: ప్రభుత్వం మరియు సంబంధిత అధికారులు స్పందించి, ఎండిపోతున్న పంటలను కాపాడటానికి ప్రత్యామ్నాయ నీటి వనరులను.ప్రాజెక్టుల ద్వారా నీటి విడుదల లేదా విద్యుత్ సరఫరా వేళల పెంపు కల్పించాలని రైతాంగం ముక్తకంఠంతో కోరుతోంది.రైతును రాజు చేయకపోయినా పర్వాలేదు కానీ, వాడు పెట్టిన పెట్టుబడి అయినా దక్కేలా ప్రభుత్వం తక్షణమే సహాయక చర్యలు చేపట్టాలని స్థానిక రైతులు డిమాండ్ చేస్తున్నారు.

## -సూపర్ మార్కెట్,కిరాణా జనరల్ స్టోర్ మరియు రైస్ మిల్ కాంటాల మోసాలకు కేంద్రం చెక్

-లీగల్ మెట్రాలజీ నిబంధనలకు సవరణ



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి .లోకల్ గైడ్.సూపర్ మార్కెట్లో లేదా కిరాణా దుకాణాలు,రైస్ మిల్లులో ఏదైనా వస్తువులు మనం తూకం ద్వారా తీసుకున్నట్లయితే అట్టి కాంటాల లో మోసాలు జరగకుండా. పారదర్శకతను మరింత మెరుగుపరిచేందుకు కేంద్ర ప్రభుత్వం కీలక చర్యలు చేపట్టింది. లీగల్ మెట్రాలజీ ప్రభుత్వ ఆమోదిత పరీక్షా కేంద్రం (జిఎటీసి) పరిధిని. కేంద్ర వినియోగదారుల వ్యవహారాల మంత్రిత్వ శాఖ ప్రభుత్వ ఆమోదిత పరీక్ష కేంద్రం పరిధిని విస్తరించింది దేశవ్యాప్తంగా ఉన్న సూపర్ మార్కెట్లలో, రైస్ మిల్లులలో, బేకరీ సంబంధించిన కిరాణా దుకాణాలలో, తూకం యంత్రాల కచ్చితత్వాన్ని తనిఖీ చేసి. వాటి యొక్క వెరిఫికేషన్ వ్యాలిడిటీ సర్టిఫికెటును. ధ్రువీకరించే బాధ్యతను జిఎటిసిలకు అప్పగించింది. జిఎటిసిల ఫ్రేమ్వర్క్ లోకి. సూపర్ మార్కెట్లో, రైస్ మిల్లులు, మరియు బేకరీ దుకాణాలలో. తూకంలో మోసాలు జరగకుండా. వినియోగదారులకు . తెలంగాణలో ఉమ్మడి నల్గొండ జిల్లా పరిధిలో.మొట్టమొదటిసారిగా విశ్వకర్మ సర్వీసెస్. క్లాస్ 3 ఎక్కిరిసి 150 కిలోల వరకు వెరిఫికేషన్ మరియు స్టాంపింగ్ ను వారికి అప్పగించింది. అదేవిధంగా జూలై 12 తేదీన పట్టణంలో గొల్లగూడ లోని క్రాంతి నగర్ లో నూతన ఆఫీసును. స్థానిక డివిజన్ కార్పొరేటర్ కేసాని వేణుగోపాల్ రెడ్డి ప్రారంభించడం జరిగింది. ప్రిన్సిపల్ ఆఫీసర్

## విద్యా వ్యవస్థను బలోపేతం చేయడంలో ప్రభుత్వం ఎలాంటి రాజీ పడబోదు:

---- సీఎం చేతుల మీద జూలై 15న కొత్తకోట ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల ప్రారంభోత్సవం.

---- దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి ..



వనపర్తి లోకల్ గైడ్ జులై 13 :ప్రభుత్వ పాఠశాలల్లో కార్పొరేట్ స్థాయి విద్యను అందించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని దేవరకద్ర శాసనసభ్యులు జి మధుసూదన్ రెడ్డి చెప్పారు. జూలై 15న రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కొత్తకోట పట్టణంలో పర్యటించి నూతనంగా నిర్మించిన ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల భవనాన్ని ప్రారంభించనున్న నేపథ్యంలో, దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి సోమవారం జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి, జిల్లా ఎస్పీ సునీతా రెడ్డి, విద్యాశాఖ అధికారులతో కలిసి పాఠశాల ప్రాంగణాన్ని, ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ప్రభుత్వ విద్యా వ్యవస్థలో సమూల మార్పులు తీసుకొస్తోం దన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు మెరుగైన మౌలిక వసతులు కల్పించాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక దృష్టి సారించారని ఆయన తెలిపారు. రూ. 1.77 కోట్ల సీఎస్ఆర్ నిధులు, దాతల సహకారంతో కొత్తకోట ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల, రూ. 33. 50 లక్షల వ్యయంతో పీఎం శ్రీ కింద లైబ్రరీ, సైన్స్ ల్యాబ్ నూతన భవనాల నిర్మాణాన్ని పూర్తిచేసి, జూలై 15న ముఖ్యమంత్రి చేతుల మీదుగా ప్రారంభించనున్నట్లు వెల్లడించారు. గతంలో ఈ పాఠశాలలో బాలికలు తగిన సౌకర్యాలు లేక ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటూ చదువుకున్నారని, ప్రస్తుతం ఆధునిక వసతులతో కూడిన భవనం అందుబాటులోకి రావడం విద్యార్థినులకు ఎంతో ఉపయోగపడుతుందన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో కార్పొరేట్ స్థాయి విద్యను అందించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని, ప్రతి నియోజకవర్గంలో "యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్"లను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. వచ్చే విద్యా సంవత్సరానికల్లా ఈ పాఠశాలలు పూర్తై సుమారు 2,500 మంది ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలు, ఇతర వెనుకబడిన వర్గాల విద్యార్థులకు అంతర్జాతీయ ప్రమాణాలతో విద్య అందుబాటులోకి వస్తుందన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో అత్యాధునిక ల్యాబ్‌లు, డిజిటల్ ప్యానెల్ బోర్డులు, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) ఆధారిత విద్యను అందించే దిశగా ప్రభుత్వం చర్యలు చేపడుతోందని తెలిపారు. విద్యా వ్యవస్థను బలోపేతం చేయడంలో ప్రభుత్వం ఎలాంటి రాజీ పడబోదని ఆయన స్పష్టం చేశారు. జూలై 15న ముఖ్యమంత్రి ముందుగా మహబూబ్‌నగర్‌లోని అమరరాజా సంస్థ కార్యక్రమంలో పాల్గొని, అనంతరం మధ్యాహ్నం కొత్తకోటకు చేరుకుని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల భవనాన్ని ప్రారంభిస్తారని తెలిపారు. ప్రారంభోత్సవం అనంతరం విద్యార్థులతో ప్రత్యేకంగా ముఖాముఖి నిర్వహించి, ప్రభుత్వ విద్యలో తీసుకొస్తున్న సంస్కరణలు, భవిష్యత్ కార్యాచరణపై వారితో మాట్లాడనున్నట్లు ఆయన చెప్పారు. ఈ కార్యక్రమాన్ని పూర్తిగా విద్యార్థుల కోసం నిర్వహిస్తున్నందున రాజకీయ ప్రసంగాలకు తావు లేకుండా విద్యా అంశాలకే ప్రాధాన్యం ఇస్తామని ఎమ్మెల్యే తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలపై ప్రజల్లో విశ్వాసం పెరగడంతో గత ఏడాదితో పోలిస్తే విద్యార్థుల ప్రవేశాలు కూడా గణనీయంగా పెరిగినట్లు ఆయన అన్నారు. ఈ పరిశీలన కార్యక్రమంలో ఏఎస్పీ వీరారెడ్డి, జెడ్పి సీఈవో యాదయ్య, జిల్లా విద్యాశాఖ అధికారులు, ప్రజాప్రతినిధులు, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.



## గొర్రెలు, మేకలకు పి.పి.ఆర్. టీకాల ప్రత్యేక కార్యక్రమం - - జూలై 14 నుంచి 28 వరకు ఉచిత టీకాలు

'పారుడు రోగం' నివారణకు రైతులు తప్పనిసరిగా టీకాలు వేయించాలి: జిల్లా పశు వైద్యాధికారి డా. టి. గోపాల కృష్ణమూర్తి



లోకల్ గైడ్ సిద్దిపేట, జూలై 13: గొర్రెలు, మేకల్లో ప్రాణాంతకంగా వ్యాపించే పి.పి.ఆర్. (పెస్ట్ డెస్ పెటిట్స్ రూమినెంట్స్) లేదా వాడుక భాషలో 'పారుడు రోగం' నివారణకు జిల్లాలో జూలై 14 నుంచి 28 వరకు ప్రత్యేక టీకాల కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు జిల్లా పశు వైద్య మరియు పశు సంవర్ధక శాఖాధికారి డా. టి. గోపాల కృష్ణమూర్తి తెలిపారు. ఈ వ్యాధి వైరస్ వల్ల వ్యాపిస్తుందని, జ్వరం, నోటిలో పొక్కులు, రక్తంతో కూడిన నల్లని విరేచనాలు, దగ్గు, ముక్కు, కళ్ల నుంచి స్రావాలు కారడం, న్యుమోనియా, తీవ్ర నిర్జలీకరణ వంటి లక్షణాలు కనిపిస్తాయని పేర్కొన్నారు. ముఖ్యంగా 4 నెలల నుంచి ఒక సంవత్సరం లోపు ఉన్న గొర్రె, మేక పిల్లల్లో మరణాల శాతం అధికంగా ఉంటుందని తెలిపారు. పి.పి.ఆర్. వ్యాధిని టీకాల ద్వారా సమర్థవంతంగా నివారించవచ్చని, 4 నెలలు నిండిన పిల్లల నుంచి పెద్ద గొర్రెలు, మేకల వరకు తప్పనిసరిగా టీకాలు వేయించాలని సూచించారు. ఒకసారి టీకా వేయిస్తే పెద్ద జంతువులకు మూడు సంవత్సరాల వరకు రోగనిరోధక శక్తి లభిస్తుందని, కొత్తగా 4 నెలలు నిండిన పిల్లలకు ప్రతి ఆరు నెలలకు ఒకసారి టీకాలు వేయించాలని తెలిపారు. వ్యాధి లక్షణాలు కనిపిస్తే వెంటనే పశు వైద్యాధికారిని సంప్రదించి చికిత్స చేయించుకోవాలని, వ్యాధి సోకిన జంతువులను వేరుగా ఉంచి షెడ్లలో సున్నం చల్లి పరిశుభ్రత పాటించాలని సూచించారు. జిల్లాలోని అన్ని మండలాల్లో జూలై 14 నుంచి 28 వరకు ఉచితంగా పి.పి.ఆర్. టీకాలు అందుబాటులో ఉంటాయని, గొర్రెలు, మేకల పెంపకందారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా పశు వైద్య మరియు పశు సంవర్ధక శాఖాధికారి డా. టి. గోపాల కృష్ణమూర్తి విజ్ఞప్తి చేశారు.

## బెజ్జంకిలో ఇథనాల్ ఫ్యాక్టరీల మూసివేతకు అఖిలపక్ష ఉద్యమం.. తహసీల్దార్‌కు వినతిపత్రం

కాలుష్యంతో ప్రజారోగ్యం, భూగర్భ జలాలు, తోటపల్లి రిజర్వాయర్‌కు ముప్పు: మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్



లోకల్ గైడ్ బెజ్జంకి, జూలై 13: బెజ్జంకి మండలంలోని పోతారం, గుగ్గిళ్ల గ్రామాల శివార్లలో ఉన్న ఇథనాల్ పరిశ్రమలను వెంటనే మూసివేయాలని డిమాండ్ చేస్తూ మండల అఖిలపక్షం, వామపక్ష పార్టీలు, వివిధ రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో సోమవారం భారీ నిరసన ర్యాలీ నిర్వహించారు. డా. బి.ఆర్. అంబేద్కర్ కూడలి నుంచి ప్రారంభమైన ర్యాలీలో నాయకులు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి, ప్రజారోగ్యాన్ని కాపాడాలని, భూసారం, భూగర్భ జలాలను రక్షించాలని, కాలుష్యానికి కారణమవుతున్న ఇథనాల్ పరిశ్రమలను వెంటనే మూసివేయాలని నినాదాలు చేస్తూ తహసీల్దార్ కార్యాలయానికి చేరుకుని స్థానిక తహసీల్దార్ శ్రీకాంత్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ మాట్లాడుతూ, బెజ్జంకి మండలంలోని ఇథనాల్ ఫ్యాక్టరీల కాలుష్యం ప్రజల ఆరోగ్యానికి తీవ్ర ముప్పుగా మారిందని ఆందోళన వ్యక్తం చేశారు. పరిశ్రమల నుంచి విడుదలవుతున్న వ్యర్థాల వల్ల తోటపల్లి రిజర్వాయర్ కలుషితమై లక్షల ఎకరాల సాగుభూమి ప్రభావితమయ్యే ప్రమాదం ఉందన్నారు. కాలుష్య నియంత్రణ నిబంధనలను పాటించని, అవసరమైన అనుమతులు లేని పరిశ్రమలపై ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకుని వాటిని మూసివేయాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రజల ఆరోగ్యం, పర్యావరణ పరిరక్షణ విషయంలో ప్రభుత్వం తక్షణ చర్యలు చేపట్టాలని నిరసనకారులు కోరారు.



## ప్రజావాణి వినతులను సత్వరమే పరిష్కరించాలి: జిల్లా కలెక్టర్ కె. హైమావతి

సమీకృత జిల్లా కార్యాలయంలో ప్రజావాణి నిర్వహణ -- 109 వినతులు స్వీకరణ




లోకల్ గైడ్ సిద్దిపేట, జూలై 13: ప్రజావాణి కార్యక్రమానికి వచ్చే ప్రజల సమస్యలను సత్వరంగా పరిష్కరించేలా సంబంధిత శాఖల అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ కె. హైమావతి ఆదేశించారు. సోమవారం సమీకృత జిల్లా కార్యాలయ సముదాయంలోని సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ లక్ష్మీకిరణ్తో కలిసి జిల్లాలోని వివిధ ప్రాంతాల



నుంచి వచ్చిన ప్రజల వినతులను జిల్లా కలెక్టర్ స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజలు తమ సమస్యలు పరిష్కారమవుతాయనే నమ్మకంతో ప్రజావాణికి వస్తారని, అందజేసిన ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి అర్హతల మేరకు వెంటనే పరిష్కరించే దిశగా అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో మొత్తం 109 దరఖాస్తులు స్వీకరించినట్లు కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో డీఆర్వో నాగరాజమ్మ, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ భవ్య, ఎస్‌డీసీ సుదర్శన్, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## 1--19 ఏళ్ల పిల్లలందరికీ తప్పనిసరిగా ఆల్బెండజోల్ మాత్రలు వేయాలి: కలెక్టర్ కె. హైమావతి

జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవంలో పాల్గొన్న కలెక్టర్ -- వ్యక్తిగత పరిశుభ్రతతోనే సంపూర్ణ ఆరోగ్యం సాధ్యమని సూచన



లోకల్ గైడ్ సిద్దిపేట, జూలై 13: జిల్లాలో 1 నుంచి 19 సంవత్సరాల వయస్సు గల పిల్లలందరికీ నులిపురుగుల నివారణ కోసం తప్పనిసరిగా ఆల్బెండజోల్ మాత్రలు వేయాలని జిల్లా కలెక్టర్ కె. హైమావతి అధికారులను ఆదేశించారు. సోమవారం కొండపాక మండలం దుద్దెడ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవం సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో కలెక్టర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఎదిగే పిల్లలు సంపూర్ణ ఆరోగ్యంతో ఉండాలనే లక్ష్యంతో ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తోందన్నారు. పిల్లలు భోజనం చేసే ముందు, మరుగుదొడ్డి వినియోగించిన తర్వాత సబ్బుతో చేతులు శుభ్రంగా కడుక్కోవాలని, వారానికి ఒకసారి గోర్లు కత్తిరించుకోవాలని, మరిగించి చల్లార్చిన నీటిని తాగాలని సూచించారు. అలాగే ఆహారంపై ఈగలు వాలకుండా మూతలు పెట్టాలని, పండ్లను శుభ్రంగా కడిగి తినాలని తెలిపారు. వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు ఇంటి పరిసరాలు, పాఠశాల ప్రాంగణాన్ని పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించిన కలెక్టర్, మంచి ఆహారం తీసుకున్నప్పటికీ నులిపురుగుల వల్ల కొందరు పిల్లలు అనారోగ్యానికి గురవుతారని, అలాంటి సమస్యలను నివారించి పిల్లలను సంపూర్ణ ఆరోగ్యవంతులుగా తీర్చిదిద్దేందుకే ప్రభుత్వం ఆల్బెండజోల్ మాత్రల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టిందని తెలిపారు. నులిపురుగుల నిర్మూలన దినోత్సవం ప్రాముఖ్యతపై చక్కగా మాట్లాడిన విద్యార్థులను అభినందించిన కలెక్టర్, ప్రతి విద్యార్థి తప్పనిసరిగా ఆల్బెండజోల్ మాత్రలు తీసుకోవాలని సూచించారు. మంచి అలవాట్లు అలవరుచుకుని ఆరోగ్యంగా ఉంటేనే చదువు, క్రీడల్లో ఉత్సాహంగా రాణించగలరని పేర్కొంటూ, "ఆరోగ్యకరమైన శరీరంలో ఆరోగ్యకరమైన మనస్సు" అనే సూక్తిని ఎల్లప్పుడూ గుర్తుంచుకోవాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారి ధనరాజ్, ఎంఈవో శ్రీనివాస్ రెడ్డి, పాఠశాల ప్రిన్సిపల్, వైద్యశాఖ సిబ్బంది, స్థానిక ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా ప్రధాన న్యాయమూర్తిగా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ఎం. నాగరాజు



ఖమ్మం:లోకల్ గైడ్ :జిల్లా ప్రధాన న్యాయమూర్తిగా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ఎం. నాగరాజు జిల్లా కోర్టు ప్రాంగణంలో జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్ గారు మర్యాదపూర్వకంగా కలిసి పర్యావరణ పరిరక్షణకు ప్రతీకగా పూల మొక్కను అందించి శుభాకాంక్షలు తెలిపారు.

## ముఖ్యమంత్రి పర్యటనకు పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలి . పాఠశాల విద్యార్థినీలతో సీఎం ముఖాముఖి

జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ..



వనపర్తి లోకల్ గైడ్ ప్రతినిధి జులై 13: జులై 15న రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కొత్తకోట పర్యటనను విజయవంతంగా నిర్వహించేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. ముఖ్యమంత్రి కొత్తకోట పర్యటన సందర్భంగా చేపట్టాల్సిన ఏర్పాట్లపై జిల్లా కలెక్టర్ సోమవారం దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి, జిల్లా ఎస్పీ సునీతా రెడ్డితో కలిసి ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో సమీక్ష సమావేశం నిర్వహిం చారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ముఖ్యమంత్రి పర్యటనను విజయవంతంగా నిర్వహించేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల ప్రారంభోత్సవ కార్యక్రమంతో పాటు, రాష్ట్ర ముఖ్యమంత్రి విద్యార్థులతో ముఖాముఖిగా మాట్లాడనున్నారని తెలిపారు. కార్యక్రమం జరిగే ప్రాంగణంలో బారికేడ్లు, వేదిక, సౌండ్ సిస్టమ్, విద్యుత్, తాగునీరు తదితర ఏర్పాట్లలో ఎలాంటి లోపాలు లేకుండా పూర్తి చేయాలని సూచించారు. ముఖ్యమంత్రి విద్యార్థులతో నిర్వహించే ముఖాముఖి సంభాషణ కార్యక్రమాన్ని దృష్టిలో ఉంచుకుని అన్ని సాంకేతిక ఏర్పాట్లు సమర్థవంతంగా ఉండాలని తెలిపారు. కార్యక్రమానికి హాజరయ్యే 9, 10వ తరగతి విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా కూర్చునే ఏర్పాట్లు, కార్పెట్లు, తరగతి గదుల్లో ఫర్నిచర్, తాగునీరు, అల్పాహారం అందుబాటులో ఉంచాలని ఆయన ఆదేశించారు. విద్యార్థుల రాకపోకలు, వారి నిర్వహణకు ప్రత్యేక బృందాలను నియమించి, కార్యక్రమం ప్రశాంతంగా జరిగేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. కార్యక్రమం సమయంలో ఎలాంటి అంతరాయం కలగకుండా అన్ని శాఖలు అప్రమత్తంగా ఉండాలన్నారు. జిల్లా ఎస్పీ సునీతా రెడ్డి పోలీసు బందోబస్తుపై అధికారులకు దిశానిర్దేశం చేస్తూ, ట్రాఫిక్ నియంత్రణ, భద్రతా చర్యలు, వీఐపీ రూట్, ప్రజల సౌకర్యాలను దృష్టిలో ఉంచుకుని సమగ్ర భద్రతా ఏర్పాట్లు చేపట్టాలని సూచించారు. అనంతరం సీఎం హెలికాప్టర్ ల్యాండ్ అయ్యే హెలిపాడ్ ప్రదేశాన్ని సందర్శించి అక్కడ భద్రత ఏర్పాట్లపై పోలీస్ అధికారులకు సూచనలు చేశారు. బారికేడ్ల విషయంపై ఆర్ అండ్ బి అధికారులకు తగు సూచనలు చేశారు. ఈ సమీక్ష సమావేశంలో ఏ ఆర్ అదనపు ఎస్పీ వీరారెడ్డి, జెడ్పి సీఈవో యాదయ్య, ఆర్ అండ్ బి అధికారి దేశ్యా నాయక్, మున్సిపల్ కమిషనర్, సంబంధిత శాఖల అధికారులు, విద్యాశాఖ అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## పోలీస్ కమిషనర్ కార్యాలయం ఖమ్మం...



( లోకల్ గైడ్: ఖమ్మం:)రోడ్లపై కేజ్ వీల్స్ ట్రాక్టర్లు నడిపితే కఠిన చర్యలు: పోలీస్ కమిషనర్రోడ్లపై కేజ్ వీల్స్ (ఝుస్త్రవ ఔష్ట్రవవశ్రీం) అమర్చిన ట్రాక్టర్లను నడపడం చట్టరీత్యా నేరమని, నిబంధనలు ఉల్లంఘించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ తెలిపారు. ప్రజల కోసం ప్రభుత్వం ఎంతో ఖర్చు చేసి గ్రామాల వరకు మెరుగైన రహదారులను నిర్మిస్తోందని, కాబట్టి వాటిని సురక్షితంగా ఉంచడం, రోడ్డు దెబ్బతినకుండా చూసుకోవడం అందరి బాధ్యతని అన్నారు.వ్యవసాయ పనుల కోసం ట్రాక్టర్లకు కేజ్ వీల్స్ అమర్చడం సాధారణమే అయినప్పటికీ,పొలాల వద్ద పనులు ముగిసిన తర్వాత కేజ్ వీల్స్ తొలగించిసాధారణ టైర్లు వేసుకోవాలి. లేదా రోడ్లకు నష్టం జరగకుండా ప్రత్యామ్నాయాలు వాడాలన్నారు.వ్యవసాయ పనులకు ఉపయగించే కేజ్ వీల్స్ ట్రాక్టర్లు నిబంధనలకు విరుద్ధంగా సత్తుపల్లి మండలం కాకర్లపల్లి గ్రామ శివారులో కాకర్లపల్లి నుండి రుద్రాక్షపల్లి మధ్య గల =ఒదీ రోడ్డులో రోడ్లపై కేజ్ వీల్స్‌తో ట్రాక్టర్లు నడుపుతున్నారని, వాటితోనే రోడ్లు తీవ్రంగా దెబ్బతింటున్నాయని, సంబంధిత =ఒదీ అధికారులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు ట్రాక్టర్ డ్రైవర్లకు, యజమానులైన సారా కృష్ణ, పమ్మి కృష్ణయ్య, గుత్తి ముత్యాలరావు, బోసి కొర్రాజులు పై సత్తుపల్లి పోలీస్ స్టేషన్ లో కేసులు నమోదు చేసి ట్రాక్టర్లను సీజ్ చేయడం జరిగిందన్నారు.ప్రజల ప్రాణాలు, ఆస్తుల రక్షణే పోలీస్ శాఖ ప్రధాన లక్ష్యమని, రైతులు, ట్రాక్టర్ యజమానులు నిబంధనలు పాటించి సహకరించాలని కోరారు. ఎవరైనాని బంధనలు ఉల్లంఘిస్తున్నట్లు గుర్తించినా లేదా అత్యవసర పరిస్థితులు ఎదురైనా వెంటనే డయల్ --100 లేదా సమీప పోలీస్ స్టేషన్‌కు సమాచారం అందించాలని విజ్ఞప్తి చేశారు. అదేవిదంగా ట్రాక్టర్ డ్రైవర్లకు, యజమానులకు క్షేత్రస్థాయిలో అవగాహన కల్పించాలాని పోలీస్ అధికారులకు ఆదేశించారు.

## : పిల్లల సంపూర్ణ ఆరోగ్యమే దేశ అభివృద్ధికి పునాది.. మున్సిపల్ చైర్ పర్సన్ సామినేని సుజాత..

మధిరలో ఘనంగా జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం..



మధిర :లోకల్ గైడ్ :పిల్లల సంపూర్ణ ఆరోగ్యమే లక్ష్యంగా ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం కార్యక్రమంలో భాగంగా మధిర పట్టణంలోని టీవీఎం స్కూల్,మరియు ఇల్లందులపాడులో పాఠశాల లో సోమవారం ప్రత్యేక వైద్య శిబిరం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మధిర మున్సిపల్ చైర్‌పర్సన్ సామినేని సుజాత,వైద్య సిబ్బందితో కలిసి విద్యార్థులకు నులిపురుగుల నివారణ మందులను స్వయంగా పంపిణీ చేశారు.ఈ సందర్భంగా చైర్‌పర్సన్ సామినేని సుజాత మాట్లాడుతూ,పిల్లల ఎదుగుదలకు,వారి శారీరక,మానసిక వికాసానికి నులిపురుగుల నివారణ ఎంతో అవసరమని అన్నారు.పాఠశాల స్థాయిలో పిల్లలు తరచుగా ఎదుర్కొనే రక్తహీనత వంటి సమస్యలను అరికట్టేందుకు ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని చేపట్టిందని తెలిపారు.మందు వేసుకోవడం వల్ల కలిగే ప్రయోజనాలను పరిశుభ్రత ఆవశ్యకతను విద్యార్థులకు ఆమె వివరించారు.కలుషితమైన ఆహారం,నీరు మరియు అపరిశుభ్రమైన అలవాట్ల వల్ల పిల్లల కడుపులో నులిపురుగులు చేరి,వారిలో ఎదుగుదల లోపాలు,అలసట మరియు రక్తహీనతకు దారితీస్తాయని, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు అప్రమత్తంగా ఉండి పిల్లల ఆరోగ్య అంశాలపై దృష్టి పెట్టాలని ఆమె సూచించారు.ఈ కార్యక్రమంలో దెందుకూరు పిహెచ్సి వైద్యులు డాక్టర్ పృథ్వి నాయక్,ఆరోగ్య శాఖ సిబ్బంది,ఉపాధ్యాయులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు సామినేని రామనాథం,సూర్యదేవర కోటేశ్వరరావు,కౌన్సిలర్ నకిరికంటి రాజేశ్వరి, చిన్నారుల తల్లిదండ్రులు,తదితరులు, పాల్గొన్నారు...

## ప్రభుత్వ పాఠశాలల్లో కామన్ డైట్ మెనూ తప్పనిసరి -- రుచికరమైన, నాణ్యమైన భోజనం అందించాలి: కలెక్టర్ కె. హైమావతి

దుద్దెడ ప్రాథమిక పాఠశాలలో ఆకస్మిక తనిఖీ -- మధ్యాహ్న భోజనం, పరిశుభ్రత, కిచెన్ గార్డెన్‌పై కీలక ఆదేశాలు



లోకల్ గైడ్ సిద్దిపేట, జూలై 13: జిల్లాలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో కామన్ డైట్ మెనూను తప్పనిసరిగా అమలు చేస్తూ విద్యార్థులకు రుచికరమైన, నాణ్యమైన ఆహారాన్ని అందించాలని జిల్లా కలెక్టర్ కె. హైమావతి అధికారులను ఆదేశి ంచారు.సోమవారం కొండపాక మండలం దుద్దెడ గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించి మధ్యాహ్న భోజన ఏర్పాట్లను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా ఆలుగడ్డ--టమాట--



వంకాయ కూర, వెజిటేబుల్ బిర్యానీ, గుడ్డు నాణ్యతను పరిశీలించి విద్యార్థులకు అందిస్తున్న ఆహారంపై వివరాలు తెలుసుకున్నారు.విద్యార్థుల రోజువారీ హాజరు ఆధారంగా కూరగాయలు, వంట సరుకులను సరైన కొలతల ప్రకారం వినియోగించాలని, మధ్యాహ్న భోజన కార్యక్రమాన్ని ప్రధానోపాధ్యాయుడు లేదా ఒక ఉపాధ్యాయుడు తప్పనిసరిగా పర్యవేక్షించాలని ఆదేశించారు.సీజనల్ వ్యాధులు ప్రబలకుండా పాఠశాల ప్రాంగణాన్ని పరిశుభ్రంగా ఉంచాలని, ఎక్కడా నీటి నిల్వలు లేకుండా దోమలు, ఈగలు రాకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. విద్యార్థులకు వ్యక్తిగత పరిశుభ్రతపై అవగాహన కల్పించి సీజనల్ వ్యాధుల బారిన పడకుండా చూడాలని ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులకు ఆదేశాలు జారీ చేశారు.అనంతరం పాఠశాల కిచెన్ గార్డెన్‌ను పరిశీలించిన కలెక్టర్, మరిన్ని రకాల ఆకుకూరలను సాగు చేసి వాటిని రోజువారీ మధ్యాహ్న భోజనంలో వినియోగించేలా కిచెన్ గార్డెన్‌ను మరింత అభివృద్ధి చేయాలని సూచించారు.

## ప్రభుత్వ జూనియర్ కళాశాల మధిరలో జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం



మధిర,:లోకల్ గైడ్ :ప్రభుత్వ జూనియర్ కళాశాల మధిర లో ప్రిన్సిపల్ +.శంకర్ ఆధ్వర్యంలో ఘనంగా జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం కార్యక్రమంలో ఐతీ. రామ్మోహన్ నాయక్ౕా.సంధ్య ాాచీవీ,ఎ వసంత కుమారి ఆశా వర్కర్ పాల్గొని విద్యార్థినీ విద్యార్థులకు నులిపురుగుల నివారణ మందులను స్వయంగా వేసి, వారికి అనేక ఆరోగ్య సూత్రాలను తెలియజేసినారు. కళాశాల ప్రిన్సిపల్ మాట్లాడుతూ విద్యార్థినీలు తరచుగా ఎదుర్కొనే రక్తహీనత వంటి సమస్యలను అరికట్టేందుకు ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని చేపట్టిందని తెలియజేశారు. ఎన్ఎస్ఎస్ పి ఓ బి .తౌరియాలి,కె గురవయ్య, ర్ .లత,యూ కృష్ణ మరియు అధ్యాపకులు, అధ్యాపకేత్ర బృందం, విద్యార్థిని విద్యార్థులు పాల్గొని యున్నారు.

## రేవంత్ వ్యాఖ్యలపై బీఆర్ఎస్ వినూత్న నిరసన.. రక్తదానం చేసి బ్లడ్ ప్యాకెట్లు పంపింపు

కాళేశ్వరం, రైతుల అంశంపై సీఎం వ్యాఖ్యలను ఖండిస్తూ సిద్ధిపేటలో బీఆర్ఎస్ శ్రేణుల ఆందోళన



లోకల్ గైడ్ సిద్దిపేట: కాళేశ్వరం ప్రాజెక్టు మోటార్లు ఆన్ చేసి రైతాంగానికి సాగునీరు అందించాలని ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తే, రైతుల పంట పొలాల్లో కేసీఆర్, హరీశ్‌రావులను కోసి వారి రక్తం చల్లాలంటూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను నిరసిస్తూ సిద్ధిపేటలో బీఆర్ఎస్ నాయకులు వినూత్న నిరసన



చేపట్టారు.మాజీ మంత్రి హరీష్‌రావు క్యాంపు కార్యాలయంలో బీఆర్ఎస్ శ్రేణులు రక్తదానం చేసి, సేకరించిన బ్లడ్ ప్యాకెట్లను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నివాసానికి పంపించారు. సీఎం చేసిన వ్యాఖ్యలు ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని, రాజకీయాల్లో ఇలాంటి భాషను ఖండిస్తున్నామని వారు పేర్కొన్నారు.రైతుల సమస్యలపై ప్రశ్నించిన ప్రతిపక్ష నేతలపై ఇటువంటి వ్యాఖ్యలు చేయడం తగదని బీఆర్ఎస్ నాయకులు విమర్శించారు. రేవంత్ రెడ్డి తన వ్యాఖ్యలను వెంటనే వెనక్కి తీసుకుని రైతులకు, ప్రజలకు క్షమాపణ చెప్పాలని వారు డిమాండ్ చేశారు.

## జాతీయ ఎస్సీ కమిషన్ చైర్మన్ కిషోర్ మక్వానతో రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య భేటీ

ఎస్సీ, ఎస్టీ సంక్షేమం, హక్కుల పరిరక్షణ, రిజర్వేషన్లు, సంక్షేమ పథకాల అమలుపై విస్తృత చర్చ



లోకల్ గైడ్ హైదరాబాద్ జూలై 13: తెలంగాణ రాష్ట్ర పర్యటనకు వచ్చిన జాతీయ ఎస్సీ కమిషన్ చైర్మన్ కిషోర్ మక్వానను తెలంగాణ రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య సోమవారం మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా రాష్ట్రంలో ఎస్సీ, ఎస్టీ వర్గాల సంక్షేమం, వారి హక్కుల పరిరక్షణ, సంక్షేమ పథకాల అమలు, విద్య, ఉపాధి అవకాశాలు, రిజర్వేషన్లు, సామాజిక న్యాయానికి సంబంధించిన పలు కీలక అంశాలపై ఇరువురు విస్తృతంగా చర్చించారు.రాష్ట్రంలోని ఎస్సీ, ఎస్టీ ప్రజల సమస్యల పరిష్కారానికి కేంద్ర, రాష్ట్ర కమిషన్లు పరస్పర సమన్వయంతో పనిచేస్తూ వారి అభ్యున్నతికి కృషి చేయాల్సిన అవసరాన్ని ఈ సందర్భంగా వారు నొక్కిచెప్పారు.ఈ భేటీలో రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ సభ్యులు జిల్లా శంకర్, రాంబాబు నాయక్, కొంకటి లక్ష్మీనారాయణ, జాతీయ ఎస్సీ కమిషన్ సభ్యుడు వడ్డేపల్లి రామచంద్రయ్య, దళిత నాయకుడు బిట్ల వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ పట్టిసీమప రాజీవ్ లింక్ కెనాల్

(లోకల్ గైడ్: ఖమ్మం:).గోదావరి కృష్ణా నదుల అనుసంధానం గా నిలిచిన జల వారధి రాజీవ్ లింక్ కెనాల్ఎండుతున్నపంటలకుభరోసాగా మారిన సీతారామ రాజీవ్ లింక్ కెనాల్రాజీవ్ లింక్ కెనాల్ కు రూపకల్పన చేసిన మంత్రి తుమ్మలసీతారామ ప్రాజెక్ట్ నుంచి రాజీవ్ లింక్ కెనాల్ కు 1600 క్యూసెక్కుల నీటి విడుదల.గోదావరి నుంచి వంద కిలో మీటర్ల దూరంలో గల రాజీవ్ కెనాల్ కు చేరనున్న గోదావరి జలాలు.రాజీవ్ కెనాల్ ద్వారా వైరా రిజర్వాయర్ కు గోదావరి జలాలు నాగార్జున సాగర్ ఆయకట్టు స్థిరీకరణ కు గోదావరి జలాలుమంత్రి తుమ్మల పై రైతాంగం ప్రశంసలులక్షా పాతిక వేల ఎకరాల ఆయకట్టు... సాగర్ నీళ్లపైనే రైతాంగం ఆధారంనీళ్లు వస్తాయని వానాకాలం పంటల సాగు చేశారు రైతన్నలు.కానీ సాగర్ నీళ్లు వచ్చేట్టు లేదు పైగా ఎల్ నినో ప్రభావంతో ఇక వేసిన పంటలు ఎండిపోతే ఆరుగాలం రెక్కల కష్టం మట్టిపాలేనని అన్నదాత తల్లడిల్లుతుంటేసాగర్ ఆయకట్టుకు భరోసాగా నిలిచింది సీతారామ ప్రాజెక్టుగోదావరి కృష్ణా నదుల అనుసంధానంగా జల వారధి గా నిలిచిన రాజీవ్ లింక్ కెనాల్ కు మంత్రి తుమ్మల ఎలా రూపకల్పన చేశారు?తెలంగాణ పట్టిసీమ గా ఉమ్మడి ఖమ్మం జిల్లాను అన్నపూర్ణ గా మార్చనున్న రాజీవ్ లింక్ కెనాల్ చరిత్ర ఇలాఎల్ నినో ప్రభావంతో వర్షాలు కురవక నాగార్జున సాగర్ నీళ్లు రాక ఖమ్మం జిల్లాలో సాగర్ ఆయకట్టు కింద సాగు చేసిన పంటలు ప్రశ్నార్థకంగా మారాయి.వైరా రిజర్వాయర్ లో నీళ్లు లేక కాలం అదును పోతుంది వరి నారుమళ్లకు నీళ్లు ఎలా అని రైతులు ఆందోళనలోలి ఉంటే ,సాగర్ ఆయకట్టు కింద లక్షా పాతిక వేల ఎకరాల్లో పంటల సాగుకు నీరు లేక పడుతున్న అవస్థలు మంత్రి తుమ్మల కు తెలిపారు రైతులుసాగర్ ఆయకట్టుకు గోదావరి జలాలు అందించాలని నీటి పారుదల శాఖ అధికారులకు మంత్రి తుమ్మల ఆదేశాలతో రాజీవ్ లింక్ కెనాల్ కు నీటి విడుదల చేశారులి.గోదావరి కృష్ణా నదుల అనుసంధానం గా మంత్రి తుమ్మల రూపకల్పన చేసిన రాజీవ్ లింక్ కెనాల్ భరోసాగా నిలిచింది.భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వాపురం మండలం బీ జీ కొత్తూరు వద్ద సీతారామ ప్రాజెక్టు మొదటి పంపు హౌస్ మోటార్ ఆన్ చేసి 1600 క్యూసెక్కుల గోదావరి జలాలు రాజీవ్ లింక్ కెనాల్ కు తరలిస్తున్నారుతెలంగాణ పట్టిసీమప రాజీవ్ లింక్ కెనాల్ ఖమ్మం జిల్లాలో నాగార్జున సాగర్ ఆయకట్టు కింద వైరా మధిర సత్తుపల్లి నియోజక వర్గాల్లో ఆయకట్టు ఉంది.సాగర్ నుంచి నీటి ఎద్దడి ఉంటే పంటలు ఎండి పోకుండా సాగర్ ఆయకట్టు స్థిరీకరణ కోసం రాజీవ్ కెనాల్ కు మంత్రి తుమ్మల రూపకల్పన చేసారులి.ఉమ్మడి ఖమ్మం జిల్లాను గోదావరి జలాలతో సశ్య శ్యామలంగా మార్చాలనే పట్టుదలతో ఉన్న మంత్రి తుమ్మల రాష్ట్ర విభజన తర్వాత కేసీఆర్ టీ.ఆర్.ఎస్ పార్టీలోకిలి ఆహ్వానించినపుడు సీతారామ ప్రాజెక్టు నిర్మాణం చేయాలని షరతు పెట్టారు2016 ఫిబ్రవరి 16 న నాటి సీఎం కేసీఆర్ సీతారామ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు కు శంకుస్థాపన చేశారు.కేసీఆర్ మొదటి టర్మ్ పాలనలో మంత్రిగా ఉన్న తుమ్మల సీతారామ ప్రాజెక్ట్ పనులు స్వయంగా పర్యవేక్షించి ప్రాజెక్ట్ ప్రధాన పనులకు బాటలు వేశారు.కానీ కేసీఆర్ రెండో దఫా పాలనలో తుమ్మల ఓటమితో ప్రాజెక్ట్ పనులకు నిర్లక్ష్య గ్రహణం పట్టింది.వేల కోట్లు ఖర్చు పెట్టీ మోటార్లు పెట్టీ నిరుపయోగంగా మార్చారు2023 సెప్టెంబర్ లో నాడు పీసీసీ అధ్యక్షుడు గా ఉన్న రేవంత్ రెడ్డి ఆహ్వానంతో టీ ఆర్.ఎస్ పార్టీ వీడి కాంగ్రెస్ లో చేరే ముందు



సీతారామ ప్రాజెక్టు తన రాజకీయ జీవిత సాఫల్య ప్రాజెక్ట్ అని అది పూర్తి చేసి ఉమ్మడి ఖమ్మం జిల్లా గోదావరి జలాలతో సశ్య లిశ్యామలంగా మార్చాలనే రాజకీయ షరతు పెట్టారు తుమ్మల.రేవంత్ సర్కార్ కొలువు తీరాక మంత్రి తుమ్మల సీతారామ ప్రాజెక్ట్ పూర్తి అవ్వడానికి చేసిన ప్రతిపాదనలు క్యాబినెట్ లో పెట్టీ బడ్జెట్ సవరించిన అంచనాలకు ఆమోదం తెలిపారు.సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేక చొరవ వల్ల సీతారామ ప్రాజెక్టు కు నిధులు విడుదల కాగా పంపు హౌస్ లు మోటార్లను రన్ చేసేందుకు చైనా నుంచి సాంకేతిక నిపుణులను రప్పించి ట్రయల్ రన్ సక్సెస్ చేసి2024 ఆగస్ట్ 15 తేదీన సీతారామ ప్రాజెక్టు ను సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభించారుసీతారామ ప్రాజెక్టు పూర్తి అవ్వాలంటే యాతాలకుంట టన్నెల్ జూలూరుపాడు టన్నెల్ డిస్ట్రిబ్యూటరీ కెనాల్స్ భూ సేకరణ పనులు ఆలస్యం అయ్యే అవకాశం ఉండటంతోసాగు నీరు అందించాలనే పట్టుదలతో మంత్రి తుమ్మల రాజీవ్ లింక్ కెనాల్ కు రూపకల్పన చేశారవంద కోట్ల రూపాయల ఖర్చుతో నిర్మాణం చేసిన రాజీవ్ లింక్ కెనాల్ సాగర్ ఆయకట్టు రైతులకు భరోసాగా నిలిచింది.అశ్వాపురం బీ.జీ కొత్తూరు వద్ద మొదటి పంప్ హౌస్ లిఫ్ట్ నుంచి 1600 క్యూసెక్కుల గోదావరి జలాలు వంద కిలో మీటర్లు దూరంలో ఉన్న రాజీవ్ కెనాల్ చేరతాయి.అక్కడ నుంచి కెనాల్ లో గోదారమ్మ పరుగులు తీస్తూ వైరా రిజర్వాయర్ కు చేరతాయి.అక్కడ నుంచి సాగర్ ఆయకట్టు కు గ్రావిటీ కెనాల్స్ ద్వారా సాగు నీరు పంట పొలాలు చేరతాయి.లక్షా పాతిక వేల ఎకరాల్లో ఆయకట్టు కు నీటి ఎద్దడి లేకుండా సీతారామ ప్రాజెక్ట్ భరోసా గా నిలిచిందిభద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూలూరుపాడు మండలం వినోభా నగర్ వద్ద రాజీవ్ లింక్ కెనాల్ కు నీటి విడుదల చేశారు మంత్రి తుమ్మల.వానాకాలం పంటల సాగుకు నాగార్జున సాగర్ నీళ్లు సకాలంలో రాని పక్షంలో గోదావరి జలాలతో సాగు అయ్యేలా రాజీవ్ లింక్ కెనాల్ రూపకల్పన చేశామని సాగర్ ఆయకట్టు కు సీతారామ రాజీవ్ లింక్ కెనాల్ భరోసాగా నిలిచిందని మంత్రి తుమ్మల సంతోషం వెలిబుచ్చారుతెలంగాణ అన్నపూర్ణ గా ఉమ్మడి ఖమ్మం జిల్లాఉమ్మడి ఖమ్మం జిల్లాగోదావరి కృష్ణా రెండు నదీ బేసిన్ల మధ్య ఉండటంతో తెలంగాణ లో మిగతా జిల్లాలకు లేని విధంగా ఉమ్మడి ఖమ్మం జిల్లా రైతాంగానికి వరంగా మారింది.ఎలానంటే వాతావరణ పరిస్థితులు చూస్తే ప్రతి ఏటా జులై నెలలో గోదావరి నదికి వరదలు వస్తాయి.కానీలి ప్రాజెక్ట్ లు లేక గోదావరి జలాలు సాగు భూముల్లో పారకుండావృథాగా సముద్రంలో కలిసేవిఖమ్మం జిల్లాలో నాగార్జున సాగర్ ఎడమ కాలువ కింద లక్షా పాతిక వేల ఎకరాల ఆయకట్టు ఉంది.ప్రతి ఏటా వానాకాలం పంటలు సాగు చేద్దామంటే ఆగస్ట్ నెలలో మాత్రమే నాగార్జున సాగర్ డ్యాం నిండేది.సాగర్ నీళ్లు సకాలంలో రాక రైతులు సాగు నీటి కష్టాలు నిత్యం ఉండేవిసెంట్రల్ వాటర్ కమీషన్ లెక్కలు చూస్తే గత డెబ్బై ఏళ్ల కాలంలో గోదావరి నదిలో జులై మాసంలోనే వరదలు వచ్చేవి.వేలాది టీ. ఎం సీ లు సముద్రం పాలవుతుంటే సీతారామ ప్రాజెక్టు కు ఉమ్మడి రాష్ట్రంలో ప్రతిపాదన చేస్తే నిధులుసమస్యతో ముందుకు సాగలేదుతెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం జరిగి 12 ఏళ్ళు గడిచినా నేటికి సీతారామ ప్రాజెక్టు పూర్తి అవ్వలేదు.దాంతో జులై నెలలో గోదావరి జలాలు సాగర్ ఆయకట్టు కు తరలించాలని ఎంతో దార్శనికత తో లింక్ కెనాల్ కు రూపకల్పన చేశారు మంత్రి తుమ్మల.కేవలం వంద కోట్ల ఖర్చుతో నిర్మాణం చేసిన రాజీవ్ లింక్ కెనాల్ గోదావరి కృష్ణా నదుల అనుసంధానం చేస్తూ జల వారధి గా నిలిచిందసాగర్ నీళ్లు రాక పోయినా వానాకాలం పంటలకు గోదావరి నీళ్లు భరోసాగా మార్చింది రాజీవ్ లింక్ కెనాలతెలంగాణ పట్టిసీమ గా చరిత్రలో నిలిచిన రాజీవ్ లింక్ కెనాల్ వల్ల వానాకాలం పంటలకు గోదావరి నీళు ్యాసంగి పంటలకు కృష్ణా నీళ్లతో రెండు నదులు రెండు పంటలతో తెలంగాణ కే అన్నపూర్ణ గా ఉమ్మడి ఖమ్మం జిల్లా మారనుందని,ఉమ్మడి ఖమ్మం జిల్లా నీటి ప్రాజెక్ట్ ల చరిత్రలో మంత్రి తుమ్మల ముందు తరాలకు తెలిసేలా చరిత్రలో నిలిచారనీ రైతులు రైతు సంఘాలు హర్షం వ్యక్తం చేస్తున్నారుస్లమంత్రి తుమ్మల సీఎం రేవంత్ పై రైతాంగం హర్షం.ఉమ్మడి ఖమ్మం జిల్లా అభివృద్ధికి అహర్నిశలు పాటు పడుతున్న మంత్రి తుమ్మల నలభై ఏళ్ల రాజకీయ ప్రస్థానం లో గోదావరి జలాలతో ఉమ్మడి ఖమ్మం జిల్లా సశ్య శ్యామలంగా మార్చడమే తన జీవిత సాఫల్యం గా పేర్కొన్నారు.ఉమ్మడి రాష్ట్రంలో లిఫ్ట్ లు ఏర్పాటుచెక్ డ్యామ్ ల నిర్మాణంగత ప్రభుత్వంలో భక్త రామదాసు ప్రాజెక్ట్ తో పాలేరు ను పచ్చగా మార్చిన తుమ్మలసీతారామ ప్రాజెక్టు తో ఉమ్మడి ఖమ్మం జిల్లా రైతాంగానికి సాగు నీటి ఇబ్బంది లేకుండా,లాంగ్ విజన్ తో గోదావరి కృష్ణా నదుల అనుసంధానం గా నిర్మాణం చేసిన రాజీవ్ లింక్ కెనాల్ వానాకాలం సాగర్ ఆయకట్టు కు వర ప్రదాయిని గా మారింది.తక్కువ ఖర్చుతో లింక్ కెనాల్ కు రూపకల్పన చేసి లక్షా పాతిక వేల ఎకరాల్లో సిరులు పంటలు పండేలా చేసి సాగునీటి ప్రాజెక్టులు విషయంలో అపర భగీరథుడు లా మారిన మంత్రి తుమ్మల సీఎం రేవంత్ రెడ్డి పై రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు

## ఆరోగ్య పరిరక్షణలో తోటి సిబ్బందికి స్ఫూర్తిగా నిలవాలి

### వరంగల్ పోలీస్ కమిషనర్ ఎన్. శ్వేత,ఐపిఎస్



హనుమకొండ జిల్లా ప్రతినిధి,జూలై13(లోకల్ గైడ్ న్యూస్):ఆరోగ్య పరిరక్షణలో పోలీస్ క్రీడాకారులు తోటి సిబ్బందికి స్ఫూర్తిగా నిలవాలని వరంగల్ పోలీస్ కమిషనర్ ఎన్.శ్వేత ఐపిఎస్ తెలిపారు. ఇటీవల మల్కాజిగిరి పోలీస్ కమిషనరేట్‌లో జరిగిన ఐదవ రాష్ట్ర స్థాయిలో పోలీస్ గేమ్స్ అండ్ స్పోర్ట్స్ మీట్ మొదటి క్లస్టర్‌లో మొత్తం 61 పతాకాలను సాధించిన వరంగల్ పోలీస్ కమిషనరేట్ క్రీడాకారులకు సోమవారం వరంగల్ కమిషనరేట్ కార్యాలయములో అభినందన సభ నిర్వహించారు.



ఈ సభకు వరంగల్ పోలీస్ కమిషనర్ ముఖ్య అతిధిగా పాల్గొని పతాకాలను సాధించిన క్రీడాకారులను అభినందించారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ వరంగల్ పోలీస్ కమిషనరేట్ తరుపున ప్రాతినిద్యం వహించి రాష్ట్ర స్థాయి పోలీస్ క్రీడల్లో పతకాలను సాధించడం వరంగల్ కమిషనరేట్ గర్వించదగిన విషయమని ఇందుకు పతకాలను సాధించిన క్రీడాకారులకు అభినందనలు తెలుపుతూ, ఇదే స్ఫూర్తితో నిత్యం క్రీడల సాధనతో ఆరోగ్యంగా వుంటూ, మిమ్మల్ని అదర్శంగా తీసుకుని వారంలో మూడు నుండి నాలుగు రోజులు పాటు కొద్ది సమయాన్ని కేటాయించి క్రమశిక్షణతో తమ ఆరోగ్య పరిరక్షణకై కృషి చేసే విధంగా తోటి పోలీస్ సిబ్బందికి ప్రేరణ కలిగించాలని పోలీస్ కమిషనర్ తెలియజేసారు. ఈ కార్యక్రమములో అదనపు డిసిపిలు సురేష్‌కుమార్, శ్రీనివాస్,బాలస్వామి, ప్రభాకర్ రావు, ఏసిపి నాగయ్య, ఆర్.ఐ స్పర్జన్ రాజ్‌తో ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## పార్ట్ టైమ్ ఇన్స్ట్రక్టర్లను యదా స్థానంలో ఉంచాలి




నారాయణపేట జూలై 13(లోకల్ గైడ్ న్యూస్)::జిల్లాలో పని చేస్తున్న పార్ట్ టైమ్ ఇన్స్ట్రక్టర్లను యధాస్థానంలో ఉంచాలని సోమవారం కలెక్టరేట్ లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ఉద్యోగులు విన్నవించారు.వర్క్ అడ్జస్ట్మెంట్ లో నుండి పార్ట్ టైం ఇన్స్ట్రక్టర్స్ ని తొలగించాలని చూడడం సాటి కాదని పేర్కొన్నారు. ఉన్న స్థానంలోనే వారిని కొనసాగించాలని, కళా విద్యను, వృత్తి విద్యను ఉన్నత పాఠశాలలో అభివృద్ధి చెందేలా ఉన్న స్థానాన్ని కొనసాగించాలని కలెక్టర్ గారికి వినతి పత్రం అందజేశారు.

## ప్రభుత్వం వెంటనే ఏకీకృత సర్వీసు రూల్ రూపొందిం చాలి

### పి ఆర్ టి యు టీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎల్ నర్సింగరావు



నారాయణపేట జూలై 13:ప్రభుత్వం ఉపాధ్యాయులు ఏకీకృత సర్వీస్ రూల్ రూపొందించాలని పి ఆర్ టి యు రాష్ట్ర ఉపాధ్యక్షుడు నర్సింగ్ రావు కోరారు.సోమవారం పి ఆర్ టి యు టి ఎస్ నారాయణపేట పట్టణ శాఖ ఆధ్వర్యంలో మధ్యాహ్న భోజన విరామ సమయంలో పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల బాలికల, ప్రభుత్వ ఉన్నత పాఠశాల మార్కెట్ లైన్ లో పిఆర్టియుటిఎస్ సభ్యత్వ నమోదు కార్యక్రమంను పట్టణ శాఖ అధ్యక్షురాలు వాణిశ్రీ,ప్రధాన కార్యదర్శి జహీరోద్దీన్ ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నరాష్ట్ర ఉపాధ్యక్షులు నర్సింగ్ రావు మాట్లాడుతూ వెంటనే ఏకీకృత సర్వీస్ రూల్స్ ను రూపొందించి మండల విద్యాధికారులను, లెక్చరర్ పోస్టులను డిప్యూటీఈ వో పోస్టులను ప్రమోషన్ల ద్వారా నింపాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా పిఆర్టియు సంఘము అన్ని యాజమా న్యాల ఉపాధ్యాయుల సంక్షేమం కోసం కృషి చేస్తుందని త్వరలోనే ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పింగిలి శ్రీపాల్ రెడ్డి ఆధ్వర్యంలో ఏకీకృత సర్వీస్ రూల్స్ సాధించబడతాయని ఆశాభవాన్ని వ్యక్తం చేశారు. పి ఆర్టియు సంఘం ఉపాధ్యాయులకు ఎ చిన్న కష్టం వచ్చినా కుటుంబం లాగా ఆదుకుంటుందని అన్నారు.ప్రభుత్వము తమ మేనిఫెస్టోలో పెట్టిన విధంగా కాంట్రిబ్యూటర్ పెన్షన్ స్కీమును రద్దుచేసి వెంటనే పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని అన్నారు. సిపిఎస్ రద్దు కోసం జరిగే అన్ని పోరాటాలకు పి ఆర్టీయూ సంఘం బేసరత్తుగా మద్దతిస్తుందని ఈ సందర్భంగా ఉపాధ్యాయులను ఉద్దేశించి మాట్లాడుతూ అన్నారు. మూడు సంవత్సరాలగా పెండింగ్లో పెట్టిన పిఆర్సి నివేదికను వెంటనే తెప్పించుకొని 51 శాతం ఫిట్మెంట్తో పిఆర్సిని అమలు చేయాలని లేని పక్షంలో ఉద్యమ బాట పట్టడానికి సంఘం సిద్ధంగా ఉందని వారు అన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర జిల్లా అధ్యక్షులు వై జనార్దన్ రెడ్డి మండల అధ్యక్షులుఎం.రఘువీర్ ప్రధాన కార్యదర్శి ఎం. జనార్ధన్,రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు కె.శ్రీనివాస్ జిల్లా కార్యవర్గ సభ్యులు సాయిలు, ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు మొహమ్మద్ హనీఫ్, జయంత్, సునీత పాఠశాలల ఉపాధ్యాయ బృందం వినోద్ కళ్యాణి బసవరాజ్ శశికళ పర్వీన్ అబ్దుల్ హాక్ శ్రీనివాస్ అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## జి పి ఎచ్ ఎస్ కు నూతన భవనం నిర్మించాలి

### ఎ బి వి పి



నారాయణపేట జూలై 13(లోకల్ గైడ్ న్యూస్):: నారాయణపేట జిల్లా కేంద్రంలో నీ పురాతన పాఠశాల అయిన జి.పి.ఎచ్ ఎస్ కు నూతన భవనం నిర్మించాలనీ సోమవారం కలెక్టరేట్ లో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో భారతీయ విద్యార్థి పరిషత్, నారాయణపేట శాఖ ఆధ్వర్యంలో ఏబీవీపీ నాయకులు వినతి పత్రం సమర్పించారు.ఈ సందర్భంగా ఎ బి వి పి నాయకులు మాట్లాడుతూ నారాయణపేటలోని అతి పురాతనమైన పాఠశాల అయిన ప్రాక్టీసింగ్ ఉన్నంత పాఠశాల శివాజీ నగర్ లోని పాఠశాల60 సంవత్సరాలు నుండి ఉన్నది కానీ పురాతమైనందున అట్టి పాఠశాలను ప్రస్తుతం ఉన్న బిల్డింగ్ నుండి యాదగిరి రోడ్డుకు మార్చాలని విద్యాశాఖవారు ఆలోచిస్తున్నారన్నారు. ఒకవేళ యాదగిరి రోడ్లోకి మార్చినట్లయితే ప్రస్తుతం ఉన్న పరిసర ప్రాంత విద్యార్థులకు పాఠశాల దూరం అవుతుందని భావన తో వారు పాఠశాలకు వెళ్లలేరన్నారు. దీనితో పాఠశాల విద్యార్థులుసంఖ్య ణియంగా పడిపోతుందన్నారు.ఈ పాఠశాల నిర్మాణ ప్రభుత్వము కూడా సిద్ధంగా ఉన్నది కానీ ప్రభుత్వ స్థలం లేక నిర్మాణం చేపట్టలేదన్నారు.ప్రస్తుతం పాఠశాల ఉన్న దగ్గర్లోనే ఎక్కడైనా ప్రభుత్వ స్థలం గుర్తించి అట్టి స్థలం లోనే పాఠశాల నూతన భవనం నిర్మాణము చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కన్వీనర్ నరేష్ ,నగర కార్యదర్శి సతీష్, చరణ్ రెడ్డి, ఇంతియాజ్ తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వ పథకాలను అర్హులకు అందించేలా కృషి చేయాలి

### బూతు స్థాయిలో పార్టీని పటిష్టం చేయాలి

### బిజెపి రాష్ట్ర నేతలు నామాజీ,రతంగ్




నారాయణపేట జూలై 13:(లోకల్ గైడ్ న్యూస్):కేంద్ర ప్రభుత్వ పథకాలను అర్హులకు అందించేలా నాయకులు,కార్యకర్తలు కృషి చేయాలనీ,బూతు స్థాయి నుండి పార్టీని మరింత పటిష్టం చేయాలని బిజెపి రాష్ట్ర సీనియర్ నేత రాష్ట్ర క్రమ శిక్షణ సంఘం సభ్యులు నాగురావు నామాజీ,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కే.రతంగ్ పాండురెడ్డి పిలుపునిచ్చారు. సోమవారం నూతన బిజెపి జిల్లా పార్టీ కార్యాలయంలో నారాయణపేట మండల కార్యవర్గ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి బిజెపి సీనియర్ నాయకులు నాగురావ్ నామాజీ, రతంగ్ పాండు రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ నిధి పథకం ద్వారా అర్హులైన రైతులకు సంవత్సరానికి కేంద్రం రూ. 6 వేల ఆర్థిక సహాయం అందిస్తుందన్నారు. ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకం ద్వారా నిరుపేదలకు ఇండ్ల నిర్మాణం కోసం కేంద్రం ఆర్థిక సహాయం అందిస్తుందని తెలిపారు. ఉజ్వల పథకం లో భాగంగా అర్హులైన మహిళలకు ఉచిత ఎల్పిజి గ్యాస్ కలెక్షన్లు అందిస్తున్న ఘనత బిజెపికి దక్కిందన్నారు. బోగస్ ఓట్ల తొలగింపు కార్యక్రమంలో భాగంగా ఎస్ ఐ ఆర్ ద్వారా కేంద్రం గొప్ప కార్యక్రమాన్ని తీసుకోవచ్చిందని ప్రతి ఒక్కరు ఎస్ ఐ ఆర్ పత్రంలో తమ వివరాలను నమోదు చేసి బీ ఎల్ ఓ లకు అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి శ్రేణులు ఉత్సాహంగా పాల్గొని విజయవంతం చేసేలా కృషి చేయాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు వివరించాలన్నారు. కాంగ్రెస్ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల అమలు కోసం గ్రామస్థాయి నుంచి ప్రజలను చైతన్యపరిచి హామీలు అమలు అయ్యేలా చూడాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకంలో కేంద్రం వాటా ఉందన్న విషయాన్నివివరించాలన్నారు. కార్యక్రమంలో బిజెపి జిల్లా కేంచే శ్రీనివాస్, తిరుపతి రెడ్డి, గోవర్ధన్ గౌడ్, వెంకట్ రాములు, సర్పంచులు నాగిరెడ్డి, చంద్రశేఖర్, వెంకటేష్, రాందాస్, మాజీ సర్పంచులు రామకృష్ణ, శివప్ప, అశోక్, బాల్ రెడ్డి, నరసింహులు తో పాటు మండల కార్యవర్గ క్రియాశీల బాధ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రపంచ జనాభా దినోత్సవం సందర్భంగా అవగాహన ర్యాలీ



నారాయణపేట, జూలై 13(లోకల్ గైడ్ న్యూస్)::ప్రపంచ జనాభా దినోత్సవం సందర్భంగా జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో సోమవారం నారాయణ పేటలో అవగాహన ర్యాలీ నిర్వహించారు.ఈ ర్యాలీ ఆర్డీఓ కార్యాలయం నుండి జిల్లాపాత దవాఖాన వరకు కొనసాగింది. ఈ కార్య క్రమానికి ఉప జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డా. కె. సిద్ధప్ప ముఖ్య అతిథిగా హాజరై ర్యాలీని జెండా ఊపి ప్రారంభించారు.ఈ సందర్భంగా



ఆయన మాట్లాడుతూ, ప్రపంచ జనాభా దినోత్సవం యొక్క ముఖ్య ఉద్దేశ్యం జనాభా పెరుగుదల వల్ల ఏర్పడే సామాజిక, ఆర్థిక, ఆరోగ్య సమస్యలపై ప్రజల్లో అవగాహన కల్పించడం అని తెలిపారు. ప్రతి దంపతులు కుటుంబ నియంత్రణ పద్ధతులను అవలంబించి, ఆరోగ్యకరమైన చిన్న కుటుంబాన్ని ఏర్పరచుకోవాలని సూచించారు. డాక్టర్ సుధేష్ణ ప్రోగ్రామ్ అధికారి గారు మాట్లాడుతూ బిడ్డకు బిడ్డకు మధ్య ఎడం పాటించడం వలనఆరోగ్యకరమైన,నైపుణ్యతను కలిగిన బిడ్డను పెంపొందించడం జరుగుతుందని తెలిపారు. మరియు తల్లి--శిశు ఆరోగ్య పరిరక్షణ, కుటుంబ సంక్షేమ సేవలను ప్రభుత్వ ఆరోగ్య సంస్థల ద్వారా ఉచితంగా పొందవచ్చని తెలిపారు.ర్యాలీలో పాల్గొన్న వైద్య, ఆరోగ్య శాఖ అధికారులు, సిబ్బంది, ఆశా కార్యకర్తలు, ఏఎన్ఎంలు, ఇతర ఆరోగ్య సిబ్బంది " పిల్లలకు సరైన అంతరం ఉంటే కుటుంబాలు ఆరోగ్యంగా నైపుణ్యంతో ఉంటాయి" "చిన్న కుటుంబం సంతోషకరమైన కుటుంబం", "కుటుంబ నియంత్రణతో ఆరోగ్యకరమైన సమాజం", "ప్రణాళికాబద్ధమైన కుటుంబమే అభివృద్ధికి పునాది" వంటి నినాదాలతో ప్రజలకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమం లో ప్రోగ్రాం అధికారులు డా సుధేష్ణ, డా. లక్ష్మీ కాంత్, వైద్యదికారి డా తిరుపతి, కోఆర్డినేటర్లు అశోక్ కుమార్, విజయ్ కుమార్, అరవింద్ కుమార్ , సురేష్ , పి ఎచ్ ఎన్ జానకమ్మ, సూపర్‌వైజర్లు, ఆరోగ్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా ఆల్బెండజోల్ మాత్రల పంపిణీ ఈ ర్యాలీ తో పాటు నారాయణపేట పట్టణంలో జిల్లా ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల లో మున్సిపల్ చైర్మన్ కొండ శ్వేత, వైస్ చైర్మన్ మంజుల ఈ యొక్క కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరై ఆల్బెండ జోల్ మాత్రలను పిల్లలకు వేసి ఈ కార్యక్ర మాన్ని ప్రారంభించడం ప్రారంబించారు. కార్యక్రమంలో డిప్యూటీ డిఎంహెచ్వో డాక్టర్ కే సిద్ధప్ప. ప్రోగ్రాం అధికారులు డాక్టర్ సాయిరాం డాక్టర్ లక్ష్మీకాంత్, డాక్టర్ సుధేష్ణ, డాక్టర్ సత్య ప్రకాష్, జిల్లా కోఆర్డినేటర్లు మరియు ఆరోగ్య శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వడ్డేపల్లి చర్చి నుండి అంబేద్కర్ సర్కిల్ వరకు కాజీపేట ట్రాఫిక్ పోలీసుల ప్రత్యేక డ్రైవ్

### వరంగల్ ట్రాఫిక్ ఏసీపీ టి.సత్యనారాయణ.....వెల్లడి



హనుమకొండ జిల్లా ప్రతినిధి,జూలై(లోకల్ గైడ్ న్యూస్):ఔటర్ రింగ్ రోడ్ నుండి వరంగల్ నగరానికి నేరుగా అనుసంధానమయ్యే ప్రధాన రహదారి కావడంతో ఈ మార్గంలో నిత్యం అధిక సంఖ్యలో వాహనాల రాకపోకలు జరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో ట్రాఫిక్ అంతరాయాలను తొలగించి, వాహనాల రాకపోకలను సులభతరం చేయాలనే ఉద్దేశంతో అదనపు డీసీపీ (ట్రాఫిక్ ఢ లా అండ్ ఆర్డర్) రాయల ప్రభాకర్ ఆదేశాల మేరకు ప్రత్యేక కార్యాచరణ చేపట్టబడింది అన్నారు.గత రెండు రోజులుగా వరంగల్ ట్రాఫిక్ ఏసీపీ టి. సత్యనారాయణ, కాజీపేట ట్రాఫిక్ సీఐ శ్రీ పిట్టల వెంకన్న ఆధ్వర్యంలో ట్రాఫిక్ పోలీసు సిబ్బంది, డీఆర్ఎఫ్ సిబ్బందితో కలిసి వడ్డేపల్లి చర్చి నుండి అంబేద్కర్ సర్కిల్ వరకు రహదారికి ఇరువైపులా ట్రాఫిక్‌కు ఆటంకంగా ఉన్న చెట్ల కొమ్మలను తొలగించారు. అలాగే రహదారిపై వాహనాల రాకపోకలకు అంతరాయం కలిగిస్తున్న షాపుల నేమ్‌బోర్డులు, సైన్‌బోర్డులను కూడా తొలగించి రహదారిని ట్రాఫిక్‌కు అనుకూలంగా తీర్చిదిద్దారు.ఈ సందర్భంగా కాజీపేట ట్రాఫిక్ పోలీసులు పట్టణ ప్రజలకు, ముఖ్యంగా షాపు యజమానులకు విజ్ఞప్తి చేస్తున్నది ఏమనగా, వడ్డేపల్లి చర్చి రహదారి రానున్న రోజుల్లో 100 అడుగుల వెడల్పుతో విస్తరించనున్న నేపథ్యంలో రహదారిపై ఎలాంటి నేమ్‌బోర్డులు, సైన్‌బోర్డులు లేదా ఇతర ఆక్రమణలు ఏర్పాటు చేయరాదు. సంబంధిత నిబంధనలను ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా పాటించాలి. ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోబడతాయి.-- పిట్టల వెంకన్నఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్‌కాజీపేట ట్రాఫిక్ పోలీస్ స్టేషన్

## ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును కాపాడుకోవాలి

### 20వ వార్డు కౌన్సిలర్ జైదుపల్లి విజయలక్ష్మి మాత మురళి

### ఎన్యుమరేషన్ ఫారమ్‌లను తప్పనిసరిగా సమర్పించాలి



లోకల్ గైడ్, వికారాబాద్ :వికారాబాద్ జిల్లా రాజీవ్ గృహ కల్ప,లో అంతగిరి పల్లి మున్సిపాలిటీ పరిధిలోని 20వ వార్డు కాలనీలో కౌన్సిలర్ జైదుపల్లి విజయలక్ష్మి మాత మురళి ఆధ్వర్యంలో ప్రత్యేక ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమంలో భాగంగా ఎన్యుమరేషన్ ఫారమ్‌లను సంబంధిత బూత్ స్థాయి అధికారులకు (బీఎల్ఓలకు) సమర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును కాపాడుకోవడం తమ బాధ్యతగా భావించాలని అన్నారు. ఎన్నికల సంఘం చేపట్టిన ప్రత్యేక ఓటరు జాబితా సవరణ కార్యక్రమంలో అర్హులైన ప్రతి ఓటరు తప్పనిసరిగా ఎన్యుమరేషన్ ఫారమ్‌లను నింపి సమర్పించాలని కోరారు. ఓటరు జాబితాలో పేర్లు సక్రమంగా నమోదు కావడానికి, భవిష్యత్తులో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఉండేందుకు ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె సూచించారు. ఎన్నికల సంఘం నిర్వహిస్తున్న ఈ కార్యక్రమాన్ని కాలనీ ప్రజలందరూ విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

## దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి... జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్

### ప్రజావాణిలో ప్రజల అర్జీలు స్వీకరించిన జిల్లా కలెక్టర్



ఖమ్మం, జూలై- 13:లోకల్ గైడ్ :ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ జిల్లా అధికారులను ఆదేశించారు.కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి, ట్రైనీ అసిస్టెంట్ కలెక్టర్ పారస్ కుమార్ లతో కలిసి ప్రజల అర్జీలను స్వీకరించారు.కూసుమంచి మండలం పాలేరు గ్రామానికి చెందిన ప్రజలు గ్రామ జనాభా అధికంగా ఉన్నందున తమ గ్రామానికి రెండవ రేషన్ దుకాణం మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారికి రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు.చింతకాని మండలం వందనం గ్రామానికి చెందిన అమర్లపూడి వసంత రాణి తాను ఇంటర్ చేశానని, ఖాళీగా ఉన్న ప్రీ ప్రైమరీ ఆయా పోస్ట్ కొరకు దరఖాస్తు చేసుకోగా మెరిట్ లిస్ట్ లో పేరు ఉన్నా కూడా పోస్ట్ రాలేదని, ఆయా పోస్ట్ ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, జిల్లా విద్యాశాఖ అధికారికి రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు.తల్లాడ మండలం గొల్లగూడెంకు చెందిన జి. సురేష్ తన కుమారుడు గుండ్ల సాత్విక్ కు వైరా బీసీ మహాత్మ జ్యోతి బాపూలే స్కూల్ నందు సీటు ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, ఆర్సిఓ బీసీ సంక్షేమ అధికారికి రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు.ఖమ్మం రూరల్ మండలం గొల్లగూడెం గ్రామానికి చెందిన డి.ఉపేంద్ర తనకు బ్లాక్ ఫంగస్ వచ్చి కంటిచూపు పోయిందని తనకు దివ్యాంగుల పెన్షన్ మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, డీపీఎం, సదరంకు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు.ఈ ప్రజావాణి కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, కలెక్టరేట్ సూపరింటెండెంట్ లు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## డిమాండ్ల పరిష్కారం చేయాలి

### అసిస్టెంట్ ప్రాజెక్టు మేనేజర్ కు వి ఓ ఏ ల వినతి పత్రం



నారాయణపేట జూలై 13(లోకల్ గైడ్ న్యూస్):: రాష్ట్ర జిల్లా వి ఓ ఏ ల యూనియన్, సిఐటియు పిలుపుమేరకు సోమవారం గ్రామ సంఘాలలో పనిచేస్తున్నటువంటి గ్రామ సంఘ సహాయకులు వివోఏ లు వారి న్యాయమైన డిమాండ్ల అమలు చేయాలని కోరుతూ ప్రాజెక్ట్ మేనేజర్ కు వినతి పత్రం సమర్పించారు.ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు బాబు మాట్లాడు తూ గ్రామస్థాయిలో పనిచేస్తున్నటువంటి గ్రామ సంఘ సహాయకులు మహిళా సంఘాలు అభివృద్ధికి కీలక పాత్ర పోషిస్తున్నటువంటి వివోఏ లు రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన అన్ని కార్యక్రమాలు, పథకాలు విజయవంతం చేయడంలో కీలక పాత్ర ఎంతో ఉన్నదన్నారు. కానీ ఈ ప్రభుత్వం ఇస్తున్నటువంటి జీతం సరిపోవడం లేదు ఏదైతే ఎలక్షన్ లో హామీ ఇచ్చిన మేరకు 18 వేల రూపాయలు వెంటనే ప్రభుత్వం అమలు చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం అనేక రకరకాల యాప్లతో ఆన్లైన్ పనులు చేయడం చాలా ఇబ్బందిగా ఉన్నదన్నారు. అందుకు ఈ ప్రభుత్వం ట్యాబు, నెట్ సౌకర్యం కల్పించాలని, అలాగే వివోఏ ల కు సాధారణ భీమా జీవిత బీమా సౌకర్యం కల్పించాలని , గ్రామ సంఘాల అభివృద్ధికి 20 లక్షల స్పెషల్ ఫండు కేటాయించాలని డిమాండ్ చేశారు .ఈ మధ్యనే వచ్చిన వి ఓ ఏ ల సర్కులర్ లో గ్రామ సంఘాలలో లక్షల ఆదాయము చూపించి వేతనాలు తీసుకోవాలని ఆంక్షలు విధిస్తూ అన్ని గ్రామ సంఘాలలో అమలు కానీ పరిస్థితి ఉన్నదన్నారు. సరైన వేతనం మంజూరు చేయాలనీ న్యాయమైన డిమాండ్లను ఈ ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లాలని ఎ పి ఎం జీవరత్నం కోరారు.ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా నాయకులు భరత్ కుమార్, మండల అధ్యక్షులు బాబు కార్యదర్శి విష్ణు, పావని, బాలు, అనసూయ, వరలక్ష్మి, మహేశ్వరి, భాగ్యమ్మ, రాఘవేంద్ర, మారుతీ, బుగ్గప్ప, సూర్య నారాయణ, రామలింగ మ్మ,రవి, రవి తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదుల నుపరిష్కరించాలి..

### -- జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి..



వనపర్తి లోకల్ గైడ్ ప్రతినిధి , జులై 13:ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదులను అధికారులు ఎప్పటికప్పుడు పరిష్కరించి ఫిర్యాదుదారునికి సమాచార ఇవ్వాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ ఎన్ ఖీమ్యా నాయక్, అదనపు కలెక్టర్ రెవెన్యూ వినోద్ కుమార్ తో కలిసి ప్రజల నుంచి అర్జీలు, వినతి పత్రాలు స్వీకరించారు. ఈసందర్భంగా కలెక్టర్ అధికారులకు సూచనలు ఇచ్చారు. ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదులను ఎప్పటికప్పుడు పరిష్కరించి అట్టి సమాచారాన్ని సంబంధిత ఫిర్యాదు దారునికి



పంపించటమే కాకుండా ఆన్లైన్ లో పెట్టాలని ఆదేశించారు. ఒకవేళ ఫిర్యాదుకు సంబంధించిన అంశం తమ శాఖ పరిధిలో లేనిది అయితే సంబంధిత శాఖకు లేఖ రాస్తూ పంపించాలని తెలియజేశారు. పరిష్కరించలేని అంశం ఏదైనా ఉంటే పై అధికారులకు పంపించడం లేదా ఏ నిబంధన ప్రకారం పరిష్కారం చేయలేమో ఫిర్యాదు దారునికి తెలియజేయాలి తప్ప తమ వద్ద పెండింగ్ లో పెట్టుకోవద్దని సూచించారు. పెండింగ్ లో ఉన్న దరఖాస్తులను పరిశీలించి, వెంటనే పరిష్కరించేలా తగు చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు. సీఎం, జిల్లా మంత్రి నుంచి వచ్చిన ప్రజావాణి దరఖాస్తులను సైతం సత్వరమే పరిష్కరించాలని అన్ని శాఖల అధికారులను ఆదేశించారు. నేటి ప్రజావాణి కార్యక్రమంలో 60 దరఖాస్తులు వచ్చాయి. ఆర్డీవో కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 9 దరఖాస్తులు వచ్చాయి. నేటి ప్రజావాణిలో జెడ్పి సీఈవో యాదయ్య, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ ఎన్. తిరుపతయ్య, శిక్షణ ఉప కలెక్టర్లు మేడం శ్రావ్య, రజనీకాంత్ రెడ్డి, అన్ని శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## భరోసా కేంద్రాన్ని సందర్శించిన వరంగల్ పోలీస్ కమిషనర్ ఎన్. శ్వేత



హనుమకొండ జిల్లా ప్రతినిధి,జూలై13(లోకల్ గైడ్ న్యూస్):వరంగల్ పోలీస్ కమిషనర్ ఎన్. శ్వేత, ఐపీఎస్ సోమవారం రంగంపేటలోని వరంగల్ భరోసా కేంద్రాన్ని ఆకస్మికంగా సందర్శించి కేంద్రంలో అందిస్తున్న సేవలను పరిశీలించారు.ఈ సందర్భంగా భరోసా కేంద్రంలో బాధితులకు అందిస్తున్న కౌన్సెలింగ్, న్యాయ సహాయం, వైద్య సేవలు, మానసిక పరామర్శ, పునరావాస చర్యలు తదితర అంశాలపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. కేంద్రానికి వచ్చే ప్రతి బాధితుడిని సానుభూతితో, గౌరవప్రదంగా స్వాగతించి, వారి సమస్యలను పూర్తిగా తెలుసుకుని సత్వర న్యాయం అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.మహిళలు,చిన్నారులు, ఇతర బాధితులకు ఒకే వేదికపై అన్ని సేవలు అందించే భరోసా కేంద్రం ప్రజలకు మరింత చేరువ కావాలని, ప్రతి కేసును నాణ్యతతో, వేగవంతంగా పరిష్కరించేలా సమన్వయంతో పనిచేయాలని కమిషనర్ సూచించారు. బాధితుల గోప్యతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వడంతో పాటు వారికి అవసరమైన అన్ని రకాల సహాయ సహకారాలు అందేలా చూడాలని అధికారులకు తెలిపారు.ఈ సందర్శనలో క్రైమ్ అదనపు డీసీపీ బాలస్వామి, ఏసీపీ సదయ్య, భరోసా కేంద్రం ఇన్స్ స్పెక్టర్ సువర్ణ, మహిళా పోలీస్ స్టేషన్ 1 ఇన్స్ స్పెక్టర్ సూర్య ప్రసాద్, భరోసా ఎస్.ఐ కిరణ్మయితో పాటు కౌన్సెలర్లు సిబ్బంది పాల్గొన్నారు.

### నిరుద్యోగ సమస్యలు పరిష్కరించాలి.

### 15న మహా ధర్నాను జయప్రదం చేయండి. తుమ్మల వీరారెడ్డి.

నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి. లోకల్ గైడ్. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న ఉద్యోగాలను భర్తీ చేయాలని సిపిఎం ఆధ్వర్యంలో జూలై 15వ తేదీన ఇందిరా పార్క్ వద్ద మహాధర్నాన్ని జయప్రదం చేయాలని సిపిఐ ఎం జిల్లా కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి నిరుద్యోగులకు పిలుపునిచ్చారు.సోమవారం మహాత్మా గాంధీ యూనివర్సిటీ, జిల్లా గ్రంథాలయం, మల్లు వెంకట నరసింహారెడ్డి విజ్ఞాన కేంద్రం లైబ్రరీ లో, పట్టణంలోని పలు వివిధ స్టడీ హాళ్లలో నిరుద్యోగుల సమస్యలపై సిపిఎం ఆధ్వర్యంలో చేస్తున్నటువంటి మహా ధర్నాని జయప్రదం చేయాలని కోరుతూ కరపత్రాలు పంచుతూ ప్రచారం చేయడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి మాట్లాడుతూ నేడు ప్రపంచంలోనే అత్యధిక యువశక్తి కలిగిన దేశం మనది అని యువశక్తి సామర్థ్యాన్ని దేశాభివృద్ధికి ఉపయోగించుకోవడంలో పాలకులు విఫలమవుతున్నారని నిరుద్యోగ కోరల్లో చిక్కిన యువత భవిష్యత్తు ప్రశ్నార్థకమవుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఉపాధి అవకాశాలు కల్పించాల్సిన బాధ్యత పాలకులపై ఉన్నదని ఆగ్రహం వ్యక్తం చేశారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఏమీ ఎరగనట్లు నిరుద్యోగ యువత ఆశలతో రాజకీయాలు చేస్తూ వారి భవిష్యత్తును అంధకారంలోకి నెట్టు వేస్తుందని విమర్శించారు. మేక్ ఇన్ ఇండియా పేరుతో ప్రజాధనాన్ని వృధా చేయడమే తప్ప కొత్త రిక్రూట్మెంట్లు లేవని అన్నారు. మరోవైపు ప్రభుత్వ రంగ సంస్థలను కేంద్ర ప్రభుత్వం నిర్వీర్యం చేస్తున్నదని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో ఎన్నో ఆశలు ఆకాంక్షలు వేలాదిమంది యువత త్యాగాలు నిరుద్యోగుల ఆత్మబలిదానాల ఫలితంగానే తెలంగాణ రాష్ట్రము ఆవిర్భవించింది తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత గత పదివేల లో టీఆర్ఎస్ ప్రభుత్వం వంచిందని ఉద్యోగాలు ఇవ్వకుండా ఇచ్చిన నోటిఫికేషన్లు కూడా పేపర్ లీకేజీలు పరీక్ష వాయిదాలు కోర్టు వివాదాలు సృష్టించేలా ఉండడంతో నిరుద్యోగుల్లో తీవ్రమైన ఆందోళన వ్యక్తం అయింది అని కాంగ్రెస్ అధికారంలోకి రావడానికి నిరుద్యోగ సమస్యని ప్రధాన ఆయుధంగా ఎన్నికల్లో కాంగ్రెస్ మేనిఫెస్టోలో యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలపై యూత్ డిక్లరేషన్ ప్రకటించడం జరిగింది. స్వయంగా కాంగ్రెస్ అధినేత రాహుల్ గాంధీ అశోక్ నగర్ లో నిరుద్యోగులతో మాట్లాడుతూ కాంగ్రెస్ వస్తే నిరుద్యోగుల బతుకు మారుతుందని భరోసా ఇచ్చారు మొదటి ఏడాదిలోని రెండు లక్షల ఉద్యోగాలను భర్తీ చేస్తామని హామీ ఆమె చి అధికారంలోకి కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి రెండున్నర ఏళ్లు గడుస్తున్నా కేవలం 16 వేల ఉద్యోగాలు మాత్రమే భర్తీ చేసి గొప్పలు చెప్పుకుంటున్నా కాంగ్రెస్ ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్పాలని అన్నారు జాబ్ క్యాలెండర్ను అమలు చేయాలని డిమాండ్ చేశారు లక్షల రూపాయలు ఖర్చు చేసి కోచింగ్ తీసుకుంటూ హాస్టల్లో మగ్గిపోతూ ఉద్యోగాల కోసం ఎదురుచూస్తున్న యువత ఆశలను కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా వమ్ము చేస్తుందని నోటిఫికేషన్లో రాక భవిష్యత్తుకు భరోసా లేక ఈ ప్రభుత్వంలో కూడా నిరుద్యోగులు ఆత్మహత్య చేసుకోవడం అత్యంత విషాదకరమని అన్నారు. తెలంగాణ రాష్ట్ర నిర్మాణం అభివృద్ధి యువత ఆశయాల పునాదులపైనే నిలిచింది అట్లాంటి యువత భవిష్యత్తును రక్షించడం ప్రభుత్వ చారిత్రక బాధ్యత అని అన్నారు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఖాళీగా ఉన్న ప్రభుత్వ ఉద్యోగాలను వెంటనే భర్తీ చేయాలని డిమాండ్ చేస్తూ సిపిఐఎం ఆధ్వర్యంలో జూలై 15వ తేదీన హైదరాబాద్లోని ఇందిరాపార్కు వద్ద మహాధర్నా నిర్వహిస్తుంది. ఈ మహా ధర్నాలో యువకులు పెద్ద ఎత్తున నిరుద్యోగులు పాల్గొని జయప్రదం చేయాల్సిందిగా విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పాలడుగు నాగార్జున పట్టణ కార్యదర్శి దండంపెల్లి, సత్తయ్య ,మండల కార్యదర్శి నలపరాజు సైదులు ,జిల్లా కమిటీ సభ్యులు మల్ల మహేష్ నాయకులు ఆకారపు నరేష్, బొల్లు రవీందర్, పోలే సత్యనారాయణ ,మేడి కిరణ్ జంజిరాల శ్రీనివాస్, కిరణ్ అదిల్ మరియు తదితరులు పాల్గొన్నారు.

### వైరా టీజీఎంఆర్ఎస్ , జేసీ బాలికల పాఠశాలకు 10 ఫ్యాన్లు విరాళం

సింగరేణి బిఆర్ఎస్ పార్టీ మైనారిటీ జిల్లా నాయకులు షేక్. గౌసుద్దీన్



ఖమ్మం జిల్లా, కారేపల్లి (సింగరేణి ) : లోకల్ గైడ్, జులై 13 : వైరా టీజీఎంఆర్ఎస్ , జేసీ గర్ల్స్--1 పాఠశాలలో పదో తరగతి చదువుతున్న షేక్ . మాహియా తండ్రి , పాఠశాల అడ్మిషన్ కమిటీ సభ్యుడు షేక్ . గౌసుద్దీన్ మైనారిటీ విద్యాసంస్థల అభివృద్ధిని దృష్టిలో ఉంచుకుని , విద్యార్థినుల సౌకర్యార్థం పాఠశాలకు 10 ఫ్యాన్లను విరాళంగా అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ డి. సావిత్రి , ఉపాధ్యాయులు , తల్లిదండ్రులు షేక్ . గౌసుద్దీన్ను శాలువాతో ఘనంగా సత్కరించి , వారి సేవాభావాన్ని అభినందించారు. విద్యార్థుల సంక్షేమం కోసం అందించిన ఈ సహకారం ఇతరులకు ఆదర్శంగా నిలుస్తుందని కొనియాడుతూ , పాఠశాల తరపున హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు...

### నోటిఫికేషన్ ఆధారంగా పాత పెన్షన్ విధానం వర్తింపు చేయాలి - టి ఆర్ టి ఎఫ్ ప్రభుత్వానికి విజ్ఞప్తి.

నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి . లోకల్ గైడ్.ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తాజాగా విడుదల చేసిన జీ.ఓ.ఎం.ఎస్. నంబర్ 53 ద్వారా, 01-09-2004 కంటే ముందు నోటిఫికేషన్ వెలువడి ఆ తర్వాత విధుల్లో చేరిన ఉద్యోగులకు పాత పెన్షన్ విధానాన్ని వర్తింపజేస్తూ చారిత్రాత్మక నిర్ణయం తీసుకుంది. ఉమ్మడి రాష్ట్రంలో ఒకే నియామక ప్రక్రియ ద్వారా ఎంపికైన తెలంగాణ ఉద్యోగ, ఉపాధ్యాయులకు కూడా అదే ప్రాతిపదికన పాత పెన్షన్ సౌకర్యాన్ని కల్పించాలని తెలంగాణ రాష్ట్ర టీచర్స్ ఫెడరేషన్ ప్రభుత్వాన్ని కోరింది. కేంద్ర ప్రభుత్వ ఉత్తర్వుల స్ఫూర్తితో, 01-09-2004 కు ముందు నోటిఫికేషన్ ప్రక్రియ ప్రారంభమైన ఉద్యోగ, ఉపాధ్యాయులందరికీ పాత పెన్షన్ వర్తింపజేయాలని టీఆర్టీఎఫ్ నల్లగొండ జిల్లా అధ్యక్షులు నిమ్మనగోటి జనార్ధన్, ప్రధాన కార్యదర్శి తరాల పరమేశ్ యాదవ్ లు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. మేనిఫెస్టోలో హామీ ఇచ్చిన మేరకు రాష్ట్ర ప్రభుత్వం ఈ రోజు రాష్ట్రంలో జరుగుతున్న సిపిఎస్ ఉద్యోగుల ఆందోళనను పరిశీలించి సి పి ఎస్ రద్దుకు చర్యలు తీసుకోవాలని వారు ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని కోరారు.

# ప్రజలకు సురక్షితమైన రవాణా వ్యవస్థను అందించడమే ప్రభుత్వ లక్ష్యం

- మక్తల్ సభలో రాష్ట్ర రోడ్లు భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి.

- మక్తల్ నియోజక వర్గంలో రూ. 573.28 కోట్లతో హ్యామ్ రోడ్ల నిర్మాణ పనులకు జిల్లా మంత్రులు జూపల్లి, వాకిటి శ్రీహరి తో కలిసి శంకుస్థాపన చేసిన కోమటి రెడ్డి



నారాయణపేట జూలై 13:రాష్ట్ర ప్రజలకు సురక్షితమైన రవాణా వ్యవస్థను అందించడమే ప్రభుత్వ లక్ష్యం అని రాష్ట్ర రోడ్లు,భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటి రెడ్డి వెంకటరెడ్డి స్పష్టం చేశారు. సోమవారం మక్తల్ నియోజకవర్గంలో హ్యామ్ రోడ్ల శంకుస్థాపన కార్యక్రమం కోసం విచ్చేసిన రాష్ట్ర మంత్రులు జూపల్లి కృష్ణారావు, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి గార్లకు రాష్ట్ర పశుసంవర్ధక, పాడి పరిశ్రమాభివృద్ధి, మత్స్య, యువజన సర్వీసులు, క్రీడల శాఖ మంత్రి వాకిటి శ్రీహరి ఘన స్వాగతం పలికారు.అనంతరం మంత్రులు కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, జూపల్లి కృష్ణారావు, వాకిటి శ్రీహరి, ఎమ్మెల్యేలు యెన్నం శ్రీనివాస్‌రెడ్డి, వీర్లపల్లి శంకర్, జిల్లా కలెక్టర్ ప్రియాంక, ఎస్పీ డాక్టర్ వినీత్ తో పాటు ప్రజాప్రతినిధులు కలిసి రూ.237 కోట్లతో నిర్మించనున్న మక్తల్--నారాయణపేట నాలుగు లైన్ల హ్యామ్ రోడ్డుకు శంకుస్థాపన చేసి, హ్యామ్ రోడ్ల పైలాన్‌ను మంత్రి కోమటి రెడ్డి. వెంకట్ రెడ్డి ఆవిష్కరించారు. అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన సభలో మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి మాట్లాడుతూమక్తల్ నియోజకవర్గంలో రూ.573.28 కోట్లతో హ్యామ్ రోడ్ల నిర్మాణ పనులకు నేడు శంకుస్థాపన చేశాం.ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి మంత్రి కాక ముందు నుంచే ప్రతి సమావేశంలోమక్తల్-- నారాయణపేట రహదారి గురించి ప్రస్తావిస్తూ, ఈ రోడ్డు నిర్మా ణాన్ని మంజూరు చేయాలని నిరంతరం కోరేవారని, ఆ విజ్ఞప్తికి అనుగుణంగానే ఈ ప్రాజెక్టును ప్రభుత్వం చేపట్టిం దని ఆయన తెలిపారు.గతంలో తాను ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా ఇన్ ఛార్జ్ మంత్రిగా ఉన్నానని, ఇక్కడి రహదారుల పరిస్థి తిపై తనకు పూర్తి అవగా హన ఉందన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి క్లిష్టంగా ఉందనీ, గత ప్రభుత్వ హయాంలోపంచాయతీరాజ్, రవాణా, ఆర్‌అండ్‌బీ శాఖల్లో చేపట్టిన పనులకు సుమారు రూ.40 వేల కోట్ల బకాయిలు మిగిల్చడంతో పాటు రూ.8 లక్షల కోట్లకు పైగా అప్పుల భారం రాష్ట్రంపై మోపారని ధ్వజమెత్తారు. పదేళ్లపాటు రోడ్లను సరిగా అభివృద్ధి చేయకుండా ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురిచేశారని ఆయన విమర్శించారు. ఈ రోజు శంకుస్థాపన చేసిన మక్తల్-- నారాయణపేట రహదారిని 12 నుంచి 16 నెలల్లో పూర్తి చేసి, ప్రజలు కేవలం 20 నిమిషాల్లో నారా యణపేటకు చేరుకునేలా నిర్మిస్తామని తెలిపారు. రహదారి విస్తరణకు ప్రజలు సహకరించి అవసరమైన భూమిని ఇవ్వాలని, భూము లు ఇచ్చే వారికి ప్రభుత్వం న్యాయమైన పరిహారం అందిస్తుందనీ, రహదారి నిర్మాణం విషయంలో అవస రమైన పరిపాలన అనుమ తులన్నింటినీ తొందరగా మంజూరు చేయాలని జిల్లా కలెక్టర్ ప్రియాంక ను మంత్రి ఆదేశించారు. మంచి రహ దారులు ఉంటేనే పరిశ్రమలు వస్తాయనీ, వ్యాపారాలు పెరుగుతాయని, యువతకు ఉద్యోగ అవకాశాలు లభి స్తాయని, అభివృద్ధికి నాణ్య మైన రోడ్లే పునాది అని మంత్రి పేర్కొన్నారు. గత ప్రభుత్వ కాలం నాటి బిల్లుల కోసం ఇప్పటికీయ కాంట్రా క్టర్లు తిరుగుతున్నా, ప్రజలకు మెరుగైన సౌకర్యాలు కల్పిం చాలనే లక్ష్యంతో ప్రభుత్వం ముందుకు సాగుతోంద న్నారు.రాష్ట్ర ప్రభుత్వం రూ.20 వేల కోట్లతో ప్రజా సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తోందనీ, అన్నిం టికి కలిపి ఏడాదికి 50 వేల కోట్లు ఖర్చు చేస్తున్నామని మంత్రి వెల్లడించారు. గత పదేళ్లలో ఒక్క కొత్త రేషన్ కార్డు కూడా ఇవ్వని పరిస్థితి ఉండగా, తమ ప్రభుత్వం రేషన్ కార్డుల జారీ, సన్న బియ్యం పంపిణీతో పాటు అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నాం అని చెప్పారు. తాము ప్రచారం కంటే పనులకే ఎక్కువ ప్రాధా న్యం ఇస్తాం అని మంత్రి స్పష్టం చేశారు. సభలో మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ ఒక్క ప్యాకే జీలో రూ. 547 కోట్లు అందు లో 4 లైన్ల రోడ్డు నిర్మాణం అంటే ఆషామాషీ కాదు అని అన్నారు. రోడ్డు వ్యవస్థ ఉంటేనే అభివృద్ధి జరుగు తుందన్నారు. మంత్రి వాకిటి శ్రీహరి పట్టుదల, ఏమన్నా చేయాలన్న తపన ఉన్న నాయకుడు అని కొనియా డారు. సాగునీటి పరంగా మక్తల్ మంచి పురోగతి సాధిస్తుందని, వచ్చే ఎన్నికల నాటికి సాగునీటి వనరులు ఇక్కడ గణనీయంగా పెరుగుతాయని జూపల్లి తెలిపారు. ఈ రెండున్నర సంవత్సరాల కాలంలోనే 30వేల కోట్ల తో ఇందిరమ్మ ఇండ్లను నిర్మింప చేస్తున్నా మన్నారు. ఇటీవల రోజు 1000 కోట్లు రైతు భరోసా నిధులను రైతుల ఖాతాల్లో జమ చేయడం జరిగింద న్నారు. ప్రతీ నియోజక వర్గంలో 200 కోట్లతో ఇంటిగ్రేటెడ్ స్కూల్ ను నిర్మింప చేస్తున్నామని మంత్రి తెలిపారు. వాకిటి శ్రీహరి నేతృత్వంలో మక్తల్ నియోజక వర్గ రూపురేఖలు మారుతాయని మంత్రి జూప ల్లి పేర్కొన్నారు. సభకు అధ్యక్షత వహించిన మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరి మాట్లాడుతూమక్తల్ నియో జకవర్గంలో ఈరోజు ప్రారంభ మైన రోడ్ల నిర్మాణ పనులు చారిత్రాత్మకమైనవని అన్నారు. ప్రజాప్రభుత్వం ప్రజల అవసరాలనే ప్రాధా న్యంగా తీసుకొని ఈ భారీ రహదారి ప్రాజెక్టులను మంజూరు చేసిందని తెలిపారు.మక్తల్ నుంచి నారాయణపేట వరకు రహదారి నిర్మాణం ఎన్నో ఏళ్లుగా అగ్నిపరీక్షగా మారిం దన్నారు. దాదాపు పది మంది జిల్లా పాలన అధికా రులు, పలువురు ఎమ్మెల్యే లు మారినా ఈ రోడ్డు మంజూరు కాలేదని గుర్తు చేశారు.గత ప్రభుత్వం అభివృద్ధి పేరుతో గొప్పలు చెప్పిందని, కానీ నాణ్యమైన రహదారుల నిర్మాణంలో పూర్తిగా విఫలమైందని విమర్శించారు. పదేళ్ల పాటు మాటలు, ప్రచార ఆర్భా టాలు, రంగురంగుల హామీలతో ప్రజలను మోసం చేశారన్నారు. నిర్మించిన రహదారులు కూడా నాసిర కంగా ఉండటంతో వందలాది గుంతలు ఏర్పడి ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారని చెప్పారు.ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజల రవాణా కష్టాలు తొల గించాలనే సంకల్పంతో రూ.237 కోట్లతో మక్తల్-- నారాయణపేట నాలుగు లైన్ల రహదారిని ప్రభుత్వం మంజూరు చేసిందని తెలి పారు.మక్తల్ నియోజకవ ర్గానికి ఏ అభివృద్ధి పని కోరినా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, సంబంధిత మంత్రులు వెంటనే సానుకూలంగా స్పందిస్తూ నిధులు మంజూ రు చేస్తున్నారని, ఇందుకు ప్రభుత్వానికి ప్రత్యేక కృత జ్ఞతలు తెలిపారు.ఎన్నో ఏళ్లుగా వెనుకబడిన మక్తల్ నియోజకవర్గం ఇప్పుడు అభివృద్ధి బాటలో దూసుకు పోతోందని, ప్రజలు స్వేచ్ఛ గా, గౌరవంగా జీవించే పరిస్థితులుఏర్పడుతున్నాయని పేర్కొన్నారు.మక్తల్ అభివృద్ధి ప్రయాణాని కి ప్రజల ఆశీర్వాదం, సహకా రం ఎల్లప్పుడూ ఉండాలని మంత్రి వాకిటి శ్రీహరి ఆకాంక్షించారు. ఈ కార్య క్రమంలో మక్తల్ మున్సిపల్ చైర్ పర్సన్ వాకిటి మానస, మార్కెట్ చైర్మన్ లు రాధా లక్మారెడ్డి, సదా శివా రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థల చైర్మన్ వార్ల విజయ్ కుమార్, ఆర్ అండ్ బీ సీ . ఈ .వెంకటే శ్వర్ రావు, ఎస్.ఈ రాజేంద ర్, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.




# జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించాలి

అర్హులైన ప్రతి జర్నలిస్టుకు అక్రిడేషన్ కార్డు ఇవ్వాలి

ప్రభుత్వ ఉద్యోగుల తరహాలో జర్నలిస్టులకు హెల్త్ కార్డులు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ టీ డబ్ల్యూ జె ఎఫ్ రాష్ట్ర కమిటీ పిలుపు

టిడబ్ల్యుజేఎఫ్ జిల్లా అధ్యక్షులు రామచంద్రయ్య




లోకల్ గైడ్, వికారాబాద్ :వికారాబాద్ సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు నిరసన వ్యక్తం చేస్తూ ధర్నా నిర్వహించారు. అనంతరం జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం అందజేశారు.రాష్ట్ర ఉపాధ్యక్షులు వెంకట్రాంరెడ్డి అధ్యక్షతన జరిగిన ధర్నాను ఉద్దేశించి టిడబ్ల్యుజేఎఫ్ జిల్లా అధ్యక్షులు టి. రాంచందర్ మాట్లాడుతూ జర్నలిస్టుల దీర్ఘకాలికంగా పెండింగ్‌లో ఉన్న సమస్యలను పరిష్కరించాలని వికారాబాద్ జిల్లాలో వర్కింగ్ జర్నలిస్టులు భారీ సంఖ్యలో ఉన్నారని ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారధిగా ఉంటూ ప్రజల అభివృద్ధి, సంక్ష?మం కోసం కృషిచేస్తున్నారని ఎండనక, వాననక విధుల్లో ఉంటున్నారని తెలంగాణ ఉద్యమంలోనూ ప్రాణాలకు తెగించి పోరాడారని ఉద్యమం సందర్భంగా, ఆ తరువాత కూడా వందలాది మంది చనిపోయారని పరిస్థితులు మారుతున్నాయి. ప్రభుత్వాల విధానాలు మారిపోతున్నాయి. కానీ, జర్నలిస్టుల బతుకుల్లో మాత్రం ఎలాంటి అభివృద్ధి కనిపించడం లేదని ఉన్న రెండు వర్కింగ్ జర్నలిస్టు చట్టాలను యూనియన్ గవర్నమెంట్ కోడ్‌ల కింద మార్చేసి హక్కులను కాలరాసిందని కార్మిక చట్టాలను తుంగలో తొక్కిందని అటు యూనియన్ ప్రభుత్వం, ఇటు రాష్ట్ర ప్రభుత్వం నుంచి అభివృద్ధి, సంక్ష?మ పథకాలను జర్నలిస్టులకు అందడం లేదని చివరకు వృత్తి నిర్వహణకు కావాల్సిన అక్రిడిటేషన్ కార్డులు సైతం సకాలంలో ఇవ్వడం లేదని అనేక ఉద్యమాల ఫలితంగా గత రెండు నెలల నుంచి అక్రిడిటేషన్ కార్డులు జారీచేస్తున్నారని అర్హులైన వారందరికి ఇవ్వాలనేది తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్(టీడబ్ల్యూజేఎఫ్) ప్రధాన ఉద్దేశమని ఆయన అన్నారు. జిల్లా కార్యదర్శి ఎండి షఫీ మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగుల తరహాలో హెల్త్‌కార్డులిచ్చి ఆదుకోవాలని గత 40 ఏండ్లుగా ఉమ్మడి రాష్ట్రంతోపాటు తెలంగాణలోనూ జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు ఇవ్వలేదని రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి ఇచ్చిన హామీని త్వరితగతిన అమలుచేయాలని జర్నలిస్టులకు ఆర్టీసీ బస్సు పాసులు ఉచితంగా ఇవ్వాలని అలాగే కొత్తగా మెట్రో పాసులను ఉచితంగా జారీచేయాలని ఇకపోతే కరోనాకు ముందు జర్నలిస్టులకు ఉన్న రైల్వే పాసుల సౌకర్యాన్ని యూనియన్ ప్రభుత్వం రద్దుచేసిందని దీన్ని పునరుద్ధరించేలా మోడీ సర్కార్‌పై ఒత్తిడి తేవాలని ఈ సమస్యలను వెంటనే స్పందించి సానుకూలంగా పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు.

**సమస్యలు:**

1. జర్నలిస్టులకు అక్రిడిటేషన్ కార్డులను త్వరితగతిన జారీచేయాలి. అర్హులైన ప్రతి ఒక్క జర్నలిస్టుకూ కార్డు ఇవ్వాలి. 2. ఒకే యూనియన్ నుంచి ప్రాతినిథ్యం వహించే వారిని అక్రిడిటేషన్ కమిటీల నుంచి తొలగించాలి. అందరికి సమాన ప్రాతినిథ్యం కల్పించాలి. జర్నరలిస్టులకు న్యాయం జరిగేలా చూడాలి. 3. ప్రభుత్వ ఉద్యోగుల తరహాలో జర్నరలిస్టుకూ హెల్త్‌కార్డులివ్వాలి. కంట్రిబూషన్‌ను ప్రభుత్వమే జర్నలిస్టుల తరపున చెల్లించాలి. 4. సీఎం రేవంత్‌రెడ్గి ఇచ్చిన హామీ మేరకు ఇండ్లస్థలాలు వెంటనే ఇవ్వాలి. యుద్ధప్రాతిపదికన ప్రక్రియకు శ్రీకారం చుట్టాలి. 5. రాత్రిపూట మహిళా జర్నలిస్టులకు పనిచేసే ప్రదేశం నుంచి ఇంటి వరకు ఉచిత రవాణా సౌకర్యం కల్పించాలి. 6. జర్నలిస్టులకు ఉచితంగా ఆర్టీసీ, మెట్రో పాసులను అందజేయాలి. 7. రైల్వే పాసుల పునరుద్ధరణ కోసం మోడీ సర్కార్‌పై రాష్ట్ర ప్రభుత్వం ఒత్తిడి తేవాలి ఈ కార్యక్రమంలో నేషనల్ కౌన్సిల్ మెంబర్ మాసాని వెంకటయ్య, కోశాధికారి ప్రశాంత్, ఉపాధ్యక్షులు హాఫీజ్, భీమ్ శాప్ప, శ్రీనివాస్, అనంతయ్య, మురళి గుప్త, కృష్ణ, ఉదయ్, కార్యదర్శులు ఏ. ఆనంద్, ఎజాజ్, జి శ్రీనివాస్, కృష్ణ, అరుణ్ రెడ్డి, నాగిరెడ్డి, తలారి జగన్, శ్రీకాంత్, రాకేష్, సంతోష్, అరుణ్ తదితరులు పాల్గొన్నారు

## న్యాయం చేస్తారా..?కారుణ్య మరణానికి అనుమతి ఇస్తారా...?

## కలెక్టరేట్ ప్రజావాణిలో రిటైర్డ్ ఉపాధ్యాయుడి హాల్ చల్

## తహసీల్దార్,డి టి లను సస్పెండ్ చేయాలని డిమాండ్



నారాయణపేట జూలై 13( లోకల్ గైడ్: :నారాయణపేట కలెక్టరేట్ లో సోమవారం జరిగిన ప్రజావాణిలో నారాయణపేట మండలం కోటకొండ గ్రామానికి చెందిన రిటైర్డ్ ఉపాధ్యాయుడు చంద్రశేఖర్ తనకు న్యాయం. చేస్తారా లేక నాకు కారుణ్య మరణానికి అనుమతి ఇస్తారా అంటూ ప్లేకార్డు ప్రదర్శిస్తూ హాల్ చల్ చేశారు.తనకు అన్యాయం చేసిన నారాయణపేట తహసీల్దార్ ను,కలెక్టరేట్ లో ఉన్న దితి బాలరాజును సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నారాయణపేట మండలం అభాంగాపూర్ శివారులో కోటకొండకు చెందిన వ్యక్తి కరుబసప్ప ప్రభుత్వ భూమిని ఆక్రమించడమే కాకుండా ఆభూమిలో ఆయిల్ ఫాం సాగు చేస్తున్నాడనీ తెలిపారు అంతే కాకుండా ఆక్రమించిన ప్రభుత్వ భూమి చుట్టూ కంచె వేయడంతో ఆపై భాగంలో ఉన్న దాదాపు 50 ఎకరాలకు పైగా బాటలేక సభ్యులు బీడుగా మారాయి.ఈ విషయంపై తను గత మూడేళ్లుగా పోరాటం చేస్తున్న రెవిన్యూ అధికారులు ఎవరు పట్టించుకోవడం లేదన్నారు.కరుబసప్ప సర్వే నెంబర్ 524 ప్రభుత్వ భూమిని ఆక్రమించినట్లు సర్వే లో తేలినా ఈ విషయాన్ని తహశీల్దార్ దృష్టికి తీసుకుపోయిన పట్టించుకోవడం లేదని చంద్ర శేఖర్ తెలిపారు. ఈ వ్యవహారం మొత్తం తహశీల్దార్ అవినీతి కారణంగానే జరిగిందని తెలిపారు.కాగా ఫిర్యాదు చేస్తే తననే కేసు పెడతానని తహసీల్దార్ భయపెడు తున్నారనిఅన్నారు.ప్రజావాణిలో పలుమార్లు వినతి పత్రం సమర్పించినా న్యాయం జరుగడం లేదని అన్నారు.జిల్లా కలెక్టర్ స్పందించి ప్రభుత్వ భూమిని ఆక్రమించి అక్రమంగా ఆయిల్ ఫాం సాగు చేస్తూ ప్రభుత్వ పరంగా సబ్సిడీ పొందుతున్న వ్యక్తిపై చర్యలు తీసుకోవాలని ఆవ్యక్తి సహకరిస్తున్న నారాయ ణపేట తహశీల్దార్,డి టి పై చర్యలు తీసుకోవాలని కోరారు.

## లయన్స్ క్లబ్ ఉచిత కంటి

## వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

60 మందికి కంటి పరీక్షలు -- 18 మందికి ఉచిత శస్త్రచికిత్స కోసం ఎంపిక






లోకల్ గైడ్:ఆమనగల్లు, జూలై 13 లయన్స్ క్లబ్ ఆఫ్ ఆమనగల్లు మరియు రాంరెడ్డి లయన్ ఐ హాస్పిటల్ సంయుక్త ఆధ్వర్యంలో ఆమనగల్లు పట్టణంలోని రామ్‌రెడ్డి విజన్ సెంటర్‌లో నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ఆమనగల్లు మున్సిపాలిటీ 5వ వార్డు కౌన్సిలర్ పాపిశెట్టి రాముతో కలిసి లయన్స్ క్లబ్ కార్యదర్శి గంగుల శ్రీనివాస్ రెడ్డి ప్రారంభించారు.ఈ సందర్భంగా గంగుల శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో నిరంతరం నిర్వహిస్తున్న ఉచిత కంటి వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. వృద్ధాప్యంతో కంటిచూపు సమస్యలు ఎదుర్కొంటున్న వారిని గుర్తించి ఉచితంగా కంటి శస్త్రచికిత్సలు నిర్వహిస్తున్నామని తెలిపారు. అలాగే ప్రతి ఒక్కరూ నేత్రదానం చేయాలని పిలుపునిచ్చారు.శిబిరంలో కంటి వైద్య నిపుణులు డా. ఎం. చంద్రశేఖర్ 60 మందికి కంటి పరీక్షలు నిర్వహించగా, వారిలో 18 మందిని ఐ ఓ ఎల్ కంటి శస్త్రచికిత్స కోసం రాంరెడ్డి లయన్ ఐ హాస్పిటల్‌కు తరలించినట్లు నిర్వాహకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా చైర్మన్ నటరాజ్, బి. యాదయ్య, 5వ వార్డు కౌన్సిలర్ పాపిశెట్టి రాము, కంటి వైద్య నిపుణులు డా. ఎం. చంద్రశేఖర్, కోఆప్షన్ సభ్యులు లయన్ చుక్కా అల్లాజీ గౌడ్, కర్నాటి కొండల్ రెడ్డి, క్లబ్ పీఆర్ఓ ఎం.ఏ. పాషా, శిరీష ఆసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా ఆధార్ ఆపరేటర్లకు శిక్షణ



నారాయణపేట జూలై 13లోకల్ గైడ్::నారాయణపేట జిల్లా కలెక్టరేట్‌లో జిల్లా వ్యాప్తంగా పనిచేస్తున్న ఆధార్ ఆపరేటర్లకు సోమవారం ఆధార్ నమోదు నవీకరణ సేవలను మరింత సమర్థవంతంగా అందించేందుకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో యూఐడీఏఐ తెలంగాణ రాష్ట్ర మేనేజర్ శ్రీ నరేష్ చంద్ర ప్రధాన వక్తగా పాల్గొని, ఆధార్ నమోదు మరియు అప్డేట్ ప్రక్రియ, ఈ-ప్రాసెస్ విధానం, ధృవీకరణ ప్రక్రియలు, వివిధ ఆధార్ సేవలకు అవసరమైన చెల్లుబాటు అయ్యే సహాయ క పత్రాల గురించి అవగా హన కల్పించారు. అలాగే, యూఐడీఏఐ మార్గదర్శ కాలను తప్పనిసరిగా పాటిస్తూ ప్రజలకు వేగవం తమైన, పారదర్శకమైన నాణ్యమైన సేవలను అందించాలని సూచించారు.ఈ శిక్షణ కార్యక్రమంలో జిల్లా ఆధార్ ఆపరేటర్లందరూ పాల్గొన్నారు. అలాగే ఈ డి ఎం కె. విజయ్ కుమార్,జిల్లా మేనేజర్ కె. రామ్ మోహన్, శివ ప్రసాద్, హాజరయ్యారు.శిక్షణ సందర్భంగా పాల్గొన్న ఆపరేటర్ల సందేహాలకు సమాధానాలు ఇవ్వడంతో పాటు, ఆధార్ సేవల నిర్వహణలో నాణ్యత, ఖచ్చితత్వం, సామర్థ్యాన్ని పెంపొందించే అంశాలపై ప్రత్యేకంగా అవగాహన కల్పించారు.

## దిగ్విజయంగా క్రీడా అవగాహన కార్యక్రమం



నారాయణపేట జూలై 13లోకల్ గైడ్:గ్రామీణ స్థాయి వరకు నాణ్యమైన క్రీడా విజ్ఞానాన్ని అందించి, రాష్ట్రంలో క్రీడా సంస్కృతిని మరింత బలోపేతం చేయాలనే లక్ష్యంతో తెలంగాణ క్రీడా ప్రాధికార సంస్థ ఆధ్వర్యంలోసోమవారం నిర్వహించిన "తెలంగాణ స్పోర్ట్స్ నాలెడ్జ్ ఆన్ వీల్స్" కార్యక్రమం మక్తల్ నియోజకవర్గ కేంద్రంలో విజయవంతంగా నిర్వహించారు.మక్తల్ బాయ్స్ హై స్కూల్లో ఈ కార్యక్రమాన్నినిర్వహించారు.తెలంగాణ క్రీడా శాఖ రూపొందించిన ఈ వినూత్న కార్యక్రమం ద్వారా క్రీడా నిపుణుల జ్ఞానాన్ని రాష్ట్రంలోని ప్రతి గ్రామం, మండలం, జిల్లాకు చేరవే యడం ప్రధాన లక్ష్యంగా పెట్టుకున్నారు.ప్రతి మొబైల్ బృందంలో ముగ్గురు కోచ్‌లు, ఒక ఫిజియోథెరపిస్టు, ముగ్గురు సీనియర్ క్రీడాకారులు, ఒక ప్రత్యేక అధికారి పాల్గొని క్రీడలకు సంబంధించిన శాస్త్రీయ అవగాహన, ప్రాయోగిక శిక్షణ, మార్గదర్శకాన్ని అందించారు. ఇందుకు అవసరమైన ప్రత్యేక శిక్షణ కిట్లను కూడా వారికి అందజేశారు.ఈ కార్యక్ర మంలో ప్రధానంగా క్రీడల ప్రాథమిక నైపుణ్యాలు, ఆధునిక సాంకేతికతలు, గాయాల నివారణ, పునరా వాసం, పునరుద్ధరణ, హైడ్రేషన్, క్రీడా పోషకాహారం, ఒత్తిడి నిర్వహణ, క్రీడాకా రుల మానసిక ఆరోగ్యం వంటి అంశాలపై సమగ్ర అవగాహన కల్పించారు.ఇటీవల స్పోర్ట్స్ యూనివ ర్సిటీ ప్రారంభ కార్యక్రమం లో గచ్చిబౌలి స్టేడియంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఇండియన్ ఒలింపిక్ అసోసియేషన్ అధ్యక్షురాలు పి.టి. ఉష చేతుల మీదుగా ప్రారంభమైన ఈ కార్యక్రమం. ఆయా జిల్లాలకు చెందిన వ్యాయామ ఉపాధ్యా యులు , ఫిజికల్ డైరెక్టర్లు, సీనియర్ క్రీడాకారులు, స్పోర్ట్స్ అథారిటీ అకాడమీ క్రీడాకారులు, కోచ్‌లు కోచ్‌లు, ఫిజికల్ ఎడ్యుకేషన్ టీచర్లు, ఫిజికల్ డైరెక్టర్లు, క్రీడాకారులు, క్రీడాభిమాను లకు రిఫ్రెషర్ శిక్షణ అందిం చారు. ఈ శిక్షణ పొందిన కోచ్‌లు, పీఈటీలు, సీనియర్ క్రీడాకారులు తమ పరిధిలోని ప్రాథమిక స్థాయి క్రీడాకా రులకు అదే విజ్ఞానాన్ని అందించేలా ప్రత్యేకంగా తీర్చిదిద్దారు.గ్రామీణ ప్రాంతాలకు నాణ్యమైన క్రీడా విజ్ఞానాన్ని చేరవేయడం ద్వారా రాష్ట్రంలో క్రీడా సంస్కృతిని మరింత బలోపేతం చేయడం, కోచింగ్ ప్రమాణాలను మెరుగు పరచడం, శాస్త్రీయ క్రీడా శిక్షణను ప్రోత్సహించడం, ప్రతి జిల్లాలో ప్రతిభా వంతులైన క్రీడాకారులను తీర్చిదిద్దడం ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యంగా నిర్వాహకులు తెలిపారు.క్రీడా విజ్ఞానాన్ని మారుమూ ల ప్రాంతాలకు తీసుకెళ్లే ఈ కార్యక్రమానికి క్రీడాకారులు, కోచ్‌లు, క్రీడాభిమానుల నుంచి విశేష స్పందన లభించింది. కోచింగ్ ప్రమాణాలను పెంపొందించి, శాస్త్రీయ క్రీడా శిక్షణను విస్తృత స్థాయిలో అందించేం దుకు ఇటువంటి కార్యక్ర మాలు ఎంతో ఉపయోగప డతాయని వారు అభిప్రా యపడ్డారు.నాలుగు రోజుల నుండి రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న ఈ కార్యక్రమా లను హైదరాబాద్‌లోని తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ అధికారులు నిరంతరం సమన్వయం చేస్తూ, స్వయంగా పలు జిల్లాలను సందర్శించి పర్యవేక్షించారు.ఈ సందర్భంగా జిల్లా యువ జన క్రీడల అభివృద్ధి అధికారి శెట్టి వెంకటేశ్వర్లు మాట్లాడు తూ,క్రీడల్లో క్రియాశీలకంగా ఉన్న ప్రాంతాలకు విస్తరించి మరింత మంది క్రీడాకారుల కు ప్రయోజనం చేకూర్చేలా చర్యలు తీసుకుంటాం" అని తెలిపారు.

## విద్యార్థినీలకు అల్బెండజోల్ మాత్రలు పంపిణీ చేసిన కలెక్టరం .

వనపర్తి లోకల్ గైడ్ ప్రతినిధి జులై 13: జిల్లాలో 1--19 సంవత్సరాల వయసు కలిగిన ప్రతి ఒక్క విద్యార్థి తప్పని సరిగా ఆల్బెండజోల్ మాత్ర తీసుకుని, జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవాన్ని విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి పిలుపునిచ్చారు . వనపర్తి జిల్లా నాగవరం శివారులోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాల ( టీజీ ఎస్ డబ్ల్యూ ఆర్ ఎస్ )(పెద్దమందడి)లో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించిన జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవం కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కలెక్టర్ విద్యార్థులకు స్వయంగా ఆల్బెండాజోల్ మాత్రలను పంపిణీ చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా 1 నుంచి 19 సంవత్సరాల వయస్సు గల విద్యార్థులందరికీ నేడు ఆల్బెండాజోల్ మాత్రలు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. ప్రతి విద్యార్థి తప్పనిసరిగా ఈ మాత్రను నమిలి నీటితో మింగాలని సూచించారు. పిల్లలు చేతులు శుభ్రంగా కడుక్కోకుండా ఆహారం తీసుకోవడం వల్ల నులిపురుగులు కడుపులోకి చేరి ఆరోగ్యాన్ని దెబ్బతీస్తాయని, ఆల్బెండాజోల్ మాత్ర తీసుకోవడం ద్వారా అవి నశిస్తాయని చెప్పారు. ముఖ్యంగా యుక్తవయస్సులో ఉన్న బాలికలకు రక్తహీనత వచ్చే అవకాశం ఎక్కువగా ఉంటుందని, అందువల్ల ఈ మాత్రను తప్పనిసరిగా తీసుకోవడంతో పాటు ఆకుకూరలు, ప్రోటీన్లు అధికంగా ఉండే పోషకాహారం తీసుకోవాలని ఆయన సూచించారు. ఏ విద్యార్థి కూడా ఆల్బెండాజోల్ మాత్ర తీసుకోవడం మిస్ కాకూడదని, పాఠశాల ఉపాధ్యాయులు ప్రతి విద్యార్థికి మాత్ర అందేలా ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఆదేశించారు. నేడు హాజరు కాని విద్యార్థులకు ఈ నెల 20న నిర్వహించే మాప్-అప్ డేలో ఆల్బెండాజోల్ మాత్రలు అందజేయనున్నట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం, ముఖ్యమంత్రి సంక్షేమ విద్యాసంస్థల అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తున్నారని, విద్యార్థులు కష్టపడి చదివి జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. త్వరలో ప్రభుత్వ పాఠశాలల్లో కృత్రిమ మేధస్సు (ఏఎల్) తరగతులను ప్రారంభిస్తున్నామని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ సాయినాథ్ రెడ్డి, ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ పరిమళ, పాఠశాల ప్రిన్సిపాల్, వైద్య సిబ్బంది, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## సమస్యలు లేకుండా ఆర్టీసీ విలీన ప్రక్రియ జరగాలి

( లోకల్ గైడ్: ఖమ్మం:)ఆర్టీసీ లో ఐక్య పోరాటాల వేదిక ఎస్ డబ్ల్యూ ఎఫ్ ను బలపరచండిఖమ్మం డిపో విస్తృత స్థాయి సమావేశంలో గడ్డం లింగమూర్తి,తుమ్మ విష్ణువర్ధన్ ల పిలుపు తెలంగాణ ఆర్టీసీ కార్మికులు ప్రభుత్వంలో విలీనం ప్రక్రియ అన్ని సమస్యలు పరిష్కరించుకున్న తర్వాత ఏ విధమైన సమస్యలు లేకుండా జరగాలని, క్షేత్రస్థాయిలో ఆర్టీసీ కార్మికుల సమస్యలను సేకరిస్తూ పరిష్కరించాలంటూ ఆర్టీసీ యాజమాన్యానికి,ప్రభుత్వానికి నివేదికలందిస్తున్న ఆర్టీసీ కార్మికుల ఐక్య పోరాటాల వేదిక ఎస్ డబ్ల్యూ ఎఫ్ ను బలపరచడం ద్వారా ఐక్య పోరాటాలను మరింత బలోపేతం చేయాలని స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ డిప్యూటీ జనరల్ సెక్రటరీ గడ్డం లింగమూర్తి,సిఐటియు ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి తుమ్మ విష్ణువర్ధన్ లు పిలుపునిచ్చారు.సోమవారం ఖమ్మం లోని కొండబోలు వెంకయ్యచౌదరి మీటింగ్ హాల్ లో గడ్డం వెంకటయ్య అధ్యక్షతన ఏర్పాటైన ఖమ్మం డిపో విస్తృత స్థాయి సమావేశంలో గడ్డం లింగమూర్తి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.డిపో కమిటీ సహాయ కార్యదర్శి జి.బాబు ఆహుతులను వేదికపైకి ఆహ్వానించగా,ఉపాధ్యక్షులు గుర్రం రామారావు సంతాప తీర్మానం ప్రవేశపెట్టారు. ప్రతినిధులు అందరూ మౌనం పాటించి నివాళులర్పించారు.డిపో కార్యదర్శి రోశయ్య కార్యదర్శి నివేదిక ప్రవేశ పెట్టారు.ప్రతినిధులు అందరూ చర్చల్లో పాల్గొన్నారు.ఈ సందర్భంగా లింగమూర్తి ప్రసంగిస్తూ తెలంగాణ ఆర్టీసీలో గుర్తింపు సంఘం ఎన్నికల ప్రక్రియ ప్రారంభమైందని త్వరలోనే ఆర్టీసీలో ఎన్నికల ప్రకటన విలువడనుందని తెలిపారు అందుకని గత కెసిఆర్ ప్రభుత్వ కాలంలో ఆర్టీసీలో సంఘాల పట్ల ఆంక్షలు విధించినప్పటినుండి అనేక కార్మిక కార్మిక సమస్యల పట్ల ఎస్ డబ్ల్యూ ఎఫ్ గా స్పందించామని కరపత్రాలు పంచటం,డిమాండ్ బ్యాడ్జీలు ధరించడం,సమస్యల పరిష్కారం కోరుతూ ఆర్టీసీ అధికారులకు విజ్ఞాపన పత్రాలు అందించడం,పెన్షన్ స్కీము,ఆర్టీసిలో విద్యుత్ బస్సుల పథకం,ఆర్టీసీ కార్మికుల ప్రభుత్వంలో విలీనంపై అధ్యయనం వంటి కార్యక్రమాలతో నిత్యం కార్మికులతోనే ఉన్నా మన్నారు.అందువల్ల విలీన ప్రక్రియ సజావుగా జరగాలంటే,ఆర్టీసీ కార్మికులకు మెరుగైన పని పరిస్థితులు కావాలంటే,సమరశీల పోరాటాల వేదిక ఎస్ డబ్ల్యూ ఎఫ్ నుబలోపేతం చేయాలని,అందుకోసం ఎస్ డబ్ల్యూ ఎఫ్ కార్యకర్తలు నిరంతరం ప్రచారంలో ఉండాలని పేర్కొన్నారు. సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి తుమ్మ విష్ణువర్ధన్ ప్రసంగిస్తూ ఆర్టీసీలో జరిగిన అన్ని సమ్మె పోరాటాల్లో సిఐటియు ఆర్ టి సి కార్మికులకు అండగా నిలిచిందని సిఐటియు అనుబంధం గా ఉన్న స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ కు సిఐటి ఒక మందులో కమిటీ ఎల్లవేళలా సంపూర్ణ అండగా ఉంటుందని తెలిపారు.ఖమ్మం రీజియన్ అధ్యక్ష,కార్యదర్శులు గుండు మాధవరావు,పిట్టల సుధాకర్ లు ప్రసంగిస్తూ ఖమ్మం రీజయన్లో స్థానిక గుర్తింపు సంఘం గా స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ కార్మిక సమస్యల పరిష్కారానికి గుర్తింపును ఆయుధంగా ఉపయోగించిందని తెలిపారు.ఎస్ డబ్ల్యూఎఫ్ గుర్తింపు కాలంలో ఖమ్మం రీజియన్ లో కార్మికుల పని పరిస్థితులు మెరుగ్గా ఉన్నాయన్నారు.గుర్తింపు సంఘంగా ఉంటూనే టిమ్స్ ,సింగల్ క్రూ,అద్దె బస్సులు అవుట్ పుర్సింగు కాంట్రాక్టీకరణ విధానాలకు వ్యతిరేకంగా సమస్యల పోరాటాల నిర్వహించామన్నారు.అందుకోసం ఎస్ డబ్ల్యూ ఎఫ్ ను బలోపేతం చేయడం కోసం కార్యకర్తలు అందరూ కంకణ భద్దులు కావాలని పిలుపునిచ్చారు. ఖమ్మం రీజియన్ ప్రచార కార్యదర్శి తోకల బాబు ప్రసంగించిన ఈ కార్యక్రమంలో రీజనల్ ఉపాధ్యక్షులు కుదుదుల వెంకన్న,రీజియన్ సహాయ కారదర్శి వి.రమేష్ కోశాధికారి పగుళ్ళపల్లి నరసింహారావు డిపో కమిటీ ప్రచార కార్యదర్శి చెరుకూరి రామకృష్ణ(ఆర్కే నాయుడు) వి.ఎస్ మారుతి సూతగాని రాములు యాకూబ్ వెంకటేష్ రవి మనీ శాంతకుమారి జ్యోతి మాధవి వాణిశ్రీ జ్యోతి రాజనాల నాగమల్లేశ్వరరావు కె ఎస్ రావు మిలట్రీ కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

## ప్రజవాణి లో వచ్చిన ప్రజల వినతులను సత్వరమే

## పరిష్కరించాలి -రంగారెడ్డి జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి



రంగారెడ్డి జిల్లా బ్యూరో, ( లోకల్ గైడ్ ): ప్రజావాణిలో వచ్చిన ప్రజల వినతులను సత్వరమే పరిష్కరించాలని రంగారెడ్డి జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి అన్నారు. సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజలు తమ సమస్యలను జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డికి విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. ఈ కార్యక్రమంలో మొత్తం (103) ఫిర్యాదులు అందాయి.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసం ప్రభుత్వం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమానికి ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వాలని అధికారులను ఆదేశించారు. ప్రజలు సమర్పించిన ప్రతి వినతిని సంబంధిత శాఖ అధికారులు క్షుణ్ణంగా పరిశీలించి, పెండింగ్‌లో ఉంచకుండా నిర్ణీత గడువులోగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రజలకు పారదర్శకంగా, జవాబుదారీతనంతో సేవలు అందించాలని అధికారులను ఆదేశించారు.ప్రజావాణి కార్యక్రమంలో రెవెన్యూ శాఖకు 23, ఇతర శాఖలకు 80, మొత్తం 103 దరఖాస్తులు అందాయి.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు కె.కిరణ్మయి, కె.చంద్రారెడ్డి, జిల్లా రెవెన్యూ అధికారి శారద, వివిధ శాఖల జిల్లా అధికారులు, కలెక్టరేట్ సూపరింటెండెంట్లు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



## జూలై 18న చెక్ బౌన్స్ కేసుల

## స్పెషల్ లోక్ అదాలత్:ప్రిన్సిపల్ జిల్లా జడ్జి జి. సుదర్శన్

రాజీ ద్వారా కేసుల పరిష్కారానికి కృషి చేయాలి:




లోకల్ గైడ్ సిద్దిపేట, జూలై 13: తెలంగాణ రాష్ట్ర న్యాయసేవాధికార సంస్థ, హైదరాబాద్ ఆదేశాల మేరకు జిల్లా న్యాయసేవాధికార సంస్థ, సిద్దిపేట ఆధ్వర్యంలో ఈ నెల 18న నిర్వహించనున్న స్పెషల్ లోక్ అదాలత్ ఏర్పాట్లపై బ్యాంకు మేనేజర్లు, వారి స్టాండింగ్ కౌన్సెల్స్‌తో సోమవారం సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ అండ్ సెషన్స్ జడ్జి, జిల్లా న్యాయసేవాధికార సంస్థ చైర్పర్సన్ జి. సుదర్శన్ మాట్లాడుతూ, సిద్దిపేట జిల్లాలో ప్రస్తుతం 1,324 చీ×ూఖ్ (చెక్ బౌన్స్) కేసులు పెండింగ్‌లో ఉన్నాయని తెలిపారు. జూలై 18న జరిగే స్పెషల్ లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకొని కక్షిదారులు పరస్పర రాజీ ద్వారా తమ కేసులను త్వరితగతిన పరిష్కరించుకోవాలని సూచించారు. బ్యాంకులు, వారి న్యాయవాదులు సమన్వయంతో పనిచేసి అధిక సంఖ్యలో చెక్ బౌన్స్ కేసులు రాజీ పడేలా చర్యలు తీసుకోవాలని కోరారు.సమావేశంలో ఐ-అడిషనల్ డిస్ట్రిక్ట్ అండ్ సెషన్స్ జడ్జి వై. జయ ప్రసాద్, ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి, జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి ఎన్. సంతోష్ కుమార్, ఐ-అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి వి. తరణి, బ్యాంకు మేనేజర్లు, స్టాండింగ్ కౌన్సెల్స్ పాల్గొన్నారు.

## ప్రమీల సూపర్ మల్టీ స్పెషాలిటీ

## హాస్పిటల్‌ను సందర్శించిన ఎమ్మెల్సీ,

## బీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి శ్రీ తాతా మధుసూదన్..



లోకల్ గైడ్: ఖమ్మం:ఖమ్మంలోని ప్రమీల సూపర్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ను ఎమ్మెల్సీ, బీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి శ్రీ తాతా మధుసూదన్ మర్యాదపూర్వకంగా సందర్శించారు. ఈ సందర్భంగా హాస్పిటల్‌లో అందుబాటులో ఉన్న ఆధునిక వైద్య సదుపాయాలు, అత్యాధునిక వైద్య పరికరాలు, నిపుణులైన వైద్యుల సేవలు, అత్యవసర చికిత్సా విభాగం, వైద్య సేవల గురించి హాస్పిటల్ నిర్వాహకులు తాతా మధుసూదన్ వివరించారు.ప్రజలకు అత్యున్నత ప్రమాణాలతో వైద్య సేవలు అందించాలనే సంకల్పంతో హాస్పిటల్ నిర్వహణ చేస్తున్న కృషిని ఎమ్మెల్సీ శ్రీ తాతా మధుసూదన్ అభినందించారు. భవిష్యత్తులో కూడా మరింత మంది ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందిస్తూ సేవాభావంతో ముందుకు సాగాలని ఆకాంక్షించారు.ఈ సందర్భంగా హాస్పిటల్ నిర్వాహకులు శ్రీ పిట్టల నాగేశ్వరరావు మరియు పిట్టల సతీష్ లను శాలువాతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు పగడాల నాగరాజుబొమ్మెర రామ్మూర్తి, బలుసు మురళి, సద్దాం షేక్,మహమ్మద్ రఫీ, మహమ్మద్ షారుక్, పటేటి సాయి, భరత్సాయి తదితరులు పాల్గొన్నారు.



## మక్తల్ కాంగ్రెస్ సభ విజయవంతం

## మాగనూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు శివరాం రెడ్డి



నారాయణపేట జూలై 13లోకల్ గైడ్ :మక్తల్ నియోజకవర్గం కేంద్రంలో సోమవారం నిర్వహించిన కాంగ్రెస్ సభ విజయవంతం అయిందని అందుకు తరలి వచ్చిన కాంగ్రెస్ నాయకులు ,కార్యకర్తలు,ప్రజలకు మాగనూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు శివరాం రెడ్డి హర్షం వ్యక్తం చేస్తూ కృతజ్ఞతలు తెలిపారు. మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరి గారి ఆధ్వర్యంలో జరుగుతున్నటువంటి అభివృద్ధి జాతరలో భాగంగా మక్తల్ నుండి నారాయణపేట జిల్లాలోని సింగారం వరకు ఫోర్ వే లైన్ రోడ్డు 237 కోట్లతో మంజూరి అయినటువంటి సందర్భంగా మక్తల్ నియోజకవర్గానికి విచ్చేసినటువంటి తెలంగాణ మంత్రివర్యులుకోమటిరెడ్డివెంకటరెడ్డిజూపల్లికృష్ణారావు ఎమ్మెల్యేలు ఎన్నం శ్రీనివాస్ రెడ్డి, వీర్లపల్లి శంకర్ వచ్చిన సందర్భంగా వారికి రోడ్డు ర్యాలీ ద్వారా ఘన స్వాగతం పలుకుతూ సభాస్థలికి తీసుకొని వచ్చి రోడ్డు పనులను ప్రారంభించిన సభకు వచ్చినటువంటి మాగనూరు మండల కాంగ్రెస్ నాయకులకు మాజీ ఎంపీపీ లకు మాజీ జడ్పిటిసి లకు యూత్ కాంగ్రెస్ మండల నాయకులకుతాజా సర్పంచు లకు ఉపసర్పంచులకుమాజీ సర్పంచులకు మాజీ ఉపస ర్పంచులకు ఎంపిటిసి లకు మైనార్టీ నాయకులకు ఎస్సీ సెల్ నాయకులకు ఎస్టీ సెల్ నాయకులకు గ్రామస్థాయి కాంగ్రెస్ పార్టీ నాయకులకు కార్యకర్తలకు ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాద ములు తెలిపారు.

## 'ప్రాజెక్ట్ సిద్ధి'తో పోలీస్ సంక్షేమానికి కొత్త దిశ --

## ఆధునిక జిమ్ ప్రారంభించిన సీపీ రష్మి పెరుమాళ్

ఆరోగ్యం, నైపుణ్యాభివృద్ధి, మానసిక దృఢత్వానికి ప్రాధాన్యం..

పోలీస్ సిబ్బందికి సమగ్ర సంక్షేమ కార్యక్రమాలు



లోకల్ గైడ్ సిద్దిపేట, జూలై 13: సిద్దిపేట పోలీస్ కమిషనర్ రష్మి పెరుమాళ్, ఐపీఎస్ ప్రత్యేక చొరవతో పోలీస్ సిబ్బంది సంక్షేమం, శారీరక-మానసిక దృఢత్వం, నైపుణ్యాభివృద్ధి లక్ష్యంగా రూపొందించిన 'ప్రాజెక్ట్ సిద్ధి' విజయవంతంగా కొనసాగుతోంది. ఈ కార్యక్రమంలో భాగంగా సోమవారం సిద్దిపేట ఆర్మ్‌డ్ రిజర్వ్ (ఏఆర్) హెడ్‌క్వార్టర్స్‌లో అత్యాధునిక సౌకర్యాలతో ఏర్పాటు చేసిన జిమ్‌ను ప్రారంభించారు.'సిద్ధి' (౨×ణణ౧×) పేరుకు అనుగుణంగా శ్తీవఅస్త్రీష్ఠ (సామర్థ్యం), ×త్వస్త్రతీత్ఎ (నిజాయితీ), ఐవజవశ్రీశీజూఎవత్ (అభివృద్ధి), ఐఅం౩ఇజూశ్రీఇఅవ (క్రమశిక్షణ), నఋశ్రీష్ఠ (ఆరోగ్యం), ×అ్ఱఙఅజవ (చొరవ) అంశాలను కేంద్రంగా చేసుకుని ఈ కార్యక్రమాన్ని అమలు చేస్తున్నారు.ప్రాజెక్ట్ కింద పోలీస్ సిబ్బందికి వారానికొకసారి 3.2, 5, 10 కిలోమీటర్ల రన్నింగ్, యోగా, ధ్యానం, కరాటే శిక్షణతో పాటు ఆధునిక జిమ్ సౌకర్యాన్ని కల్పించారు. అలాగే ఐటీఐ ఆధారిత వెహికల్ మెకానిక్, ఎలక్ట్రికల్ కోర్సులు, టైలరింగ్ శిక్షణ, ఫైనాన్షియల్ మేనేజ్‌మెంట్, స్ట్రెస్ మేనేజ్‌మెంట్ తరగతులు నిర్వహించనున్నారు.ఒత్తిడి నివారణలో భాగంగా చేరియాల్ పెయింటింగ్ వర్క్‌షాప్ నిర్వహించగా, 2024 బ్యాచ్ సివిల్ పోలీస్ కానిస్టేబుళ్లకు ప్రత్యేక స్కిల్ అప్‌గ్రేడేషన్ శిక్షణ కూడా అందించారు.ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ రష్మి పెరుమాళ్ మాట్లాడుతూ, పోలీస్ సిబ్బంది విధుల్లోనే కాకుండా వ్యక్తిగత జీవితంలోనూ ఆరోగ్యంగా, ఒత్తిడి లేకుండా ఉండేలా చూడటమే 'ప్రాజెక్ట్ సిద్ధి' ప్రధాన లక్ష్యమని తెలిపారు. భవిష్యత్తులో పోలీస్ సంక్షేమం కోసం మరిన్ని వినూత్న కార్యక్రమాలను అమలు చేస్తామని వెల్లడించారు.



## ప్రజావాణికి 156 ఫిర్యాదులు



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్ ), జూలై 13 : ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని అదనపు కలెక్టర్ భుజంగరావు అధికారులకు సూచించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 156 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను అదనపు కలెక్టర్ భుజంగరావు తో పాటు డీఆర్ఓ గీత, జెడ్పీ సీఈఓ సాయాగౌడ్, డీఆర్డీఓ సాయన్న, డీపీఓ శ్రీనివాస్ రావు, బోధన్ ఏసీపీ శ్రీనివాస్ లకు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. కాగా, అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ సత్వరమే పరిష్కరించాలని అదనపు కలెక్టర్ భుజంగరావు అధికారులను ఆదేశించారు. ప్రజావాణి కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ప్రత్యేక ఓటరు జాబితా సవరణను

## యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలి: కలెక్టర్ కె. హైమావతి



లోకల్ గైడ్ సిద్దిపేట, జూలై 13: జిల్లాలో ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమాన్ని నిర్ణీత గడువులోగా యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కె. హైమావతి అధికారులను ఆదేశించారు. సోమవారం సిద్దిపేట మున్సిపల్ కార్యాలయంలో పట్టణానికి సంబంధించిన నోడల్ అధికారులు, సూపర్వైజర్లు, బీఎల్వోలతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో కలెక్టర్ పురోగతిని పరిశీలించారు.పోలింగ్ కేంద్రాల వారీగా ఆశించిన స్థాయిలో పురోగతి లేకపోవడంపై కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేశారు. తక్కువ శాతం నమోదు చేసిన సూపర్వైజర్లు, బీఎల్వోలను హెచ్చరిస్తూ, పట్టణంలో ఒక్క అర్హ ఓటరు కూడా జాబితా నుంచి మిస్ కాకుండా చూడాలని, ఒకే వ్యక్తికి రెండు చోట్ల ఓటు నమోదు కాకుండా అత్యంత పారదర్శకంగా విధులు నిర్వహించాలని స్పష్టం చేశారు.బీఎల్వోలు, సూపర్వైజర్లు నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకోవాలని మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున్ను కలెక్టర్ ఆదేశించారు. ప్రతి ఇంటికి వెళ్లి ఎస్ఐఆర్ ఫారాలు సేకరించాలని, ఓటర్లకు ఫారం నింపడంలో ఇబ్బందులు ఉంటే వారి సమక్షంలోనే పూర్తి చేసి వెంటనే డిజిటలైజేషన్ చేయాలని సూచించారు.అన్ని వార్డుల నోడల్ అధికారులు, బీఎల్వోలు, సూపర్వైజర్లు పరస్పర సమన్వయంతో పనిచేసి ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ ప్రక్రియను గడువులోగా విజయవంతంగా పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు.ఈ సమావేశంలో ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ భవ్య, ఆర్డీవో సదానందం, మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున్, తహసీల్దార్ హరికిరణ్, మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.




# ప్రజలకు మెరుగైన పోలీసింగ్ అందించడమే ప్రతి పోలీసు అధికారి లక్ష్యం -- యాదాద్రి జోన్-ఎ డీఐజీ డి.జోయెల్ డేవిస్.

శాంతిభద్రతల విషయంలో రాజీ లేదు -- నేర నియంత్రణకు ముందస్తు చర్యలే విజయానికి మూలం.

ప్రతి కేసులో నాణ్యమైన దర్యాప్తు నిర్వహించి శాస్త్రీయ ఆధారాలతో విచారణ చేపట్టాలి .

నల్లగొండ జిల్లా పోలీసు శాఖ పనితీరు ప్రశంసనీయం -- ఇదే అంకితభావంతో సేవలు కొనసాగించాలి .




నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి. లోకల్ గైడ్.యాదాద్రి జోన్-ఎ డి.ఐ.జి, డి.జోయెల్ డేవిస్, సోమవారం నల్లగొండ జిల్లా పర్యటనలో భాగంగా జిల్లా పోలీసు కార్యాలయాన్ని సందర్శించి జిల్లా పోలీసు అధికారులతో సమగ్ర నేర సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు.సమావేశంలో జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ జిల్లాలోని బౌగోళిక పరిస్థితులు,శాంతిభద్రతల పరిస్థితి, నేరాల ధోరణి, పోలీస్ స్టేషన్ల పనితీరు, పెండింగ్ కేసులు, దర్యాప్తు పురోగతి, బందోబస్తు నిర్వహణ, ట్రాఫిక్ నియంత్రణ, సైబర్ నేరాల నివారణ, మాదకద్రవ్యాల నిర్మూలన, కమ్యూనిటీ పోలీసింగ్, ప్రజలకు అందిస్తున్న సేవలు, పోలీసింగ్‌లో సాంకేతిక పరిజ్ఞానం వినియోగం తదితర అంశాలపై సమగ్ర ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఈ సందర్భంగా డీఐజీ డి. జోయెల్ డేవిస్, ఐపీఎస్ మాట్లాడుతూ, నల్లగొండ జిల్లా పోలీసు శాఖ పనితీరు అత్యుత్తమంగా ఉందని అభినందించారు. ఇదే క్రమశిక్షణ, అంకితభావం, ప్రజాసేవా దృక్పథంతో ప్రతి అధికారి విధులు నిర్వర్తించాలని సూచించారు. ప్రజలకు నాణ్యమైన, పారదర్శకమైన, వేగవంతమైన పోలీసు సేవలు అందించడం ప్రతి పోలీసు అధికారి ప్రధాన లక్ష్యంగా ఉండాలని, ప్రజల విశ్వాసాన్ని మరింత బలోపేతం చేసే విధంగా వ్యవహరించాలని అన్నారు.శాంతిభద్రతల విషయంలో ఎలాంటి రాజీ ఉండకూడదని స్పష్టం చేస్తూ, ప్రజల ధన, మాన, ప్రాణ రక్షణే పోలీసు శాఖ అత్యున్నత బాధ్యత అని పేర్కొన్నారు. నేరాలు జరిగిన తరువాత స్పందించడం కంటే అవి జరగకుండా ముందస్తు చర్యలు తీసుకోవడమే సమర్థవంతమైన పోలీసింగ్ అని చెప్పారు. ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో నేరాలకు దారితీసే పరిస్థితులను ముందుగానే గుర్తించి, సమాచార వ్యవస్థను మరింత బలోపేతం చేయాలని సూచించారు.గ్రామస్థాయిలో విలేజ్ పోలీస్ వ్యవస్థ ద్వారా ప్రజలతో నిరంతరం మమేకమై స్థానిక సమస్యలు, వివాదాలు, అనుమానాస్పద కదలికలపై ముందస్తు సమాచారం సేకరించి నేరాలను ప్రారంభ దశలోనే అరికట్టాలని ఆదేశించారు. ప్రజలతో సత్సంబంధాలు కొనసాగిస్తూ, కమ్యూనిటీ పోలీసింగ్‌ను మరింత సమర్థవంతంగా అమలు చేయాలని సూచించారు.రౌడీషీటర్లు, బైండోవర్ వ్యక్తులు, పాత నేరస్తులు, మాదకద్రవ్యాల అక్రమ రవాణాదారులు, అసాంఘిక శక్తులపై నిరంతర నిఘా కొనసాగించాలని, నైట్ పెట్రోలింగ్, నాకాబందీలు, కార్డన్ అండ్ సెర్చ్ ఆపరేషన్లు, వాహన తనిఖీలు మరింత సమర్థవంతంగా నిర్వహించాలని ఆదేశించారు. సున్నిత ప్రాంతాల్లో ముందస్తు బందోబస్తు ఏర్పాటు చేసి ప్రజల్లో భద్రతాభావాన్ని పెంపొందించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. నల్లగొండ జిల్లా అంతరాష్ట్ర సరిహద్దు ప్రాంతం కావడంతో గంజాయి, మాదకద్రవ్యాల అక్రమ రవాణా, ఇతర నేర కార్యకలాపాలపై ప్రత్యేక దృష్టి సారించాలని, ఇంటెలిజెన్స్ వ్యవస్థను బలోపేతం చేస్తూ నిరంతర పర్యవేక్షణ కొనసాగించాలని ఆదేశించారు. ప్రతి కేసులో క్వాలిటీ ఇన్వెస్టిగేషన్ అత్యంత కీలకమని పేర్కొంటూ, శాస్త్రీయ, సాంకేతిక ఆధారాలు, ఫోరెన్సిక్ సాక్ష్యాలు, డిజిటల్ ఎవిడెన్స్‌ను సమర్థవంతంగా వినియోగించి దర్యాప్తు చేపట్టాలని సూచించారు. దర్యాప్తులో నాణ్యత పెరిగితేనే కోర్టుల్లో నిందితులకు శిక్షలు పడతాయని, ప్రతి దర్యాప్తు అధికారి చట్టపరమైన అంశాలపై పూర్తి అవగాహనతో విచారణ నిర్వహించాలని తెలిపారు. ప్రస్తుతం వేగంగా పెరుగుతున్న సైబర్ నేరాల పట్ల ప్రజలను అప్రమత్తం చేయాలని, ఆన్‌లైన్ మోసాలు, డిజిటల్ చెల్లింపుల భద్రత, సోషల్ మీడియా నేరాలపై గ్రామాలు, విద్యాసంస్థలు, ప్రభుత్వ కార్యాలయాలు, వ్యాపార సంస్థల్లో విస్తృత స్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు.అదేవిధంగా ట్రాఫిక్ అవగాహన, రోడ్డు భద్రత, మహిళల భద్రత అంశాలపై నిరంతర ప్రచార కార్యక్రమాలు నిర్వహించాలని, రోడ్డు ప్రమాదాల నివారణకు ట్రాఫిక్ నిబంధనల అమలులో ఎలాంటి రాజీ పడకుండా కఠిన చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. ప్రతి ఎస్‌హెచ్ఓ ఒక సమర్థవంతమైన నాయకుడిగా తన పోలీస్ స్టేషన్‌కు దిశానిర్దేశం చేస్తూ, సిబ్బందిని సమన్వయం చేసుకొని నేర నియంత్రణలో తనదైన ముద్ర వేయాలని డీఐజీ సూచించారు. పారదర్శకత, జవాబుదారీతనం, క్రమశిక్షణతో విధులు నిర్వర్తిస్తూ, భవిష్యత్ పోలీసింగ్ అవసరాలకు అనుగుణంగా సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకుని ప్రజలకు మరింత నాణ్యమైన సేవలు అందించాలని పిలుపునిచ్చారు.అనంతరం ఎస్పీ , జిల్లా డీఎస్పీలు, సీఐలు, ఎస్‌హెచ్‌ఓలతో సమావేశమై వారి పోలీస్ స్టేషన్ల పరిధిలోని నేరాల పరిస్థితి, పెండింగ్ కేసులు, దర్యాప్తు పురోగతి, శాంతిభద్రతల నిర్వహణ, కమ్యూనిటీ పోలీసింగ్, ట్రాఫిక్ నిర్వహణ, ప్రజా ఫిర్యాదుల పరిష్కారం తదితర అంశాలపై సమీక్ష నిర్వహించి అవసరమైన సూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ రమేష్, ఎస్‌బీ డీఎస్పీ మల్లారెడ్డి, నల్లగొండ డీఎస్పీ కె. శివరాం రెడ్డి, దేవరకొండ డీఎస్పీ శ్రీనివాసరావు, డీసీఆర్‌బీ డీఎస్పీ రవి, డీటీసీ డీఎస్పీ నగేష్, సైబర్ క్రైమ్ డీఎస్పీ లక్ష్మీనారాయణ,ఏ.ఆర్ డిఎస్పీ శ్రీనివాసులు,జిల్లా సీఐలు, ఆర్ఐలు, ఎస్ఐలు మరియు ఇతర పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.ి18:30, 13/07/2026ి ం91 6281 634 764: ఖమ్మం జిల్లా వైరా నియోజకవర్గ కేంద్రంలో జిల్లా పరిషత్ ఉన్నత లోకల్ గైడ్: వైరా జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన విద్యార్థులకు నులుపురుగులు నివారణ మందులు పంపిణీ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే రాందాస్ నాయక్ సుడా చైర్మన్ పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ ప్రారంభించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థుల ఆరోగ్య భద్రత ప్రభుత్వ లక్ష్యమని అన్నారు రాష్ట్ర ప్రభుత్వం ముందు జాగ్రత్త చర్యగా విద్యార్థుల ఆరోగ్య భద్రత కోసం నులిపురుగుల నివారణ మందుల పంపిణీ కార్యక్రమం చేపట్టిందని అన్నారు విద్యార్థులు చదువుతోపాటు ఆరోగ్యం విషయంలో జాగ్రత్తలు పాటించాలని కోరారు రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలల్లో కార్పొరేట్ స్థాయి విద్యను అందిస్తుందని అన్నారు పేద విద్యార్థుల కోసం ప్రతి నియోజకవర్గంలో 200 కోట్ల రూపాయలతో ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ మండల కేంద్రాల్లో తెలంగాణ పబ్లిక్ స్కూల్స్ నిర్మాణం చేపట్టడం జరుగుతుందని తెలిపారు అనంతరం పాఠశాలలో ఏర్పాటు చేసిన మధ్యాహ్న భోజన పథకాన్ని పరిశీలించారు ఈ కార్యక్రమంలో అధికారులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# ముఖ్యమంత్రి సీట్లో కూర్చొని30నెలలు దాటింది,ఇంత అజ్ఞానంతో మాట్లాడవచ్చా...?

ఎమ్మెల్సీ తక్కెళ్లపల్లి రవీందర్ రావు...వెల్లడి




హనుమకొండ జిల్లా ప్రతినిధి,జూలై 13(లోకల్ గైడ్ న్యూస్):హనుమకొండ బాలసముద్రంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన ప్రెస్ మీట్ లో ఎమ్మెల్సీ తక్కెళ్ళపల్లి రవీందర్ రావు మాట్లాడుతూ ఈ ముఖ్యమంత్రి సీట్లో కూర్చొని 30 నెలలు దాటింది అయినా కాళేశ్వరం, మేడిగడ్డ, కన్నెపల్లి పంప్ హౌస్ల గురించి ఆయనకు ఏం తెలియకపోవడం సిగ్గుచేటు అన్నారు. సీఎం రేవంత్ అజ్ఞానం చూస్తే అందరికీ జాలేస్తున్నది.మేడిగడ్డ గేట్లు మూయకుండా కన్నెపల్లి మోటర్లు ఎలా ఆన్ చేస్తారు..?అంటడుముఖ్యమంత్రికి ఏం తెలియక మాట్లాడుతున్నడని పక్కనే ఉన్న మంత్రి ఉత్తమ్ అర్థం చేసుకొని మైక్ తీసుకొంటడు.గేట్లు మూయకుండా నీళ్లు లిఫ్ట్ చేయొచ్చని చెబుతడు.అంటే ఒక సీఎం ఇంత అజ్ఞానంతోని మాట్లాడవచ్చా...?మేడిగడ్డతో పనేమిటి..? కన్నెపల్లి మోటార్లు నడపండి, రైతుల పొలాల్లో నీళ్లు పారించాలని బీఆర్ఎస్ అడిగితే తప్పా..?దానికే ఇంత




దారుణంగా, అడ్డదిడ్డంగామాట్లాడతావా..?బీఆర్ఎస్ నాయకులను కోసి, ఆ రక్తం పొలాల మీద చల్లుతే పంట పండుతది అంటావా..? ఒక సీఎం ఇట్లా మాట్లాడొచ్చా..?రైతులకు సాగునీళ్లివ్వకుండా రక్తం భాష మాట్లాడుతావా..?మాట్లాడితే లాగుల తొండలు ఇడుస్తా.! పండబెట్టి తొక్కుతా.!పేగులు మెడలో వేసుకుంటా.! రక్తం పొలాలకు పారిస్తా.!గద్దెలు కూలుస్తా.! కనుగుడ్లు పీకి గోళీలాడుతా.!అంటవుఆఖరికి బెల్ట్ ట్రీట్మెంట్ ఇస్తా.!.. ఇదేనా సీఎం మాట్లాడే భాష..?అలాగే మీరూ ప్రజలకు ఏం చేస్తలేరు గనుకనే మీపై వ్యతిరేకత పెరిగిందని అన్నారు.ఆ ఫ్రస్టేషన్ తో బూతులు మాట్లాడుతరు, అందర్నీ బెదిరిస్తరు.సియం మీ అరాచక భాషను.. ప్రతిపక్షమే కాదు, మేధావులు, ప్రభుత్వ అధికారులు, సామాన్యులు కూడా భరిస్తున్నరు.ముఖ్యమంత్రి మాటలతో సమాజ స్వభావం మారుతున్నది అన్నారు.మీ రెండున్నరేండ్ల పాలనలో క్రైం రేటు పెద్దఎత్తున పెరిగిందని అన్నారు.నేషనల్ క్రైం బ్యూరో రికార్డులు చూసుకో, నీకే తెలుస్తుంది అన్నారు. 60 ఏండ్లుగా తెలంగాణ ప్రజల రక్తాన్ని తాగింది కాంగ్రెస్ పార్టీ.1952 ఉద్యమంలో ఏడుగురిని కాల్చి చంపించింది కాంగ్రెస్ పార్టీ అన్నారు.1969 ఉద్యమంలో 369 మంది అమాయకులపై బుల్లెట్ల వర్షం కురిపించి, రక్తం ఏరులై పారింది ఇదే కాంగ్రెస్ పార్టీ వల్ల తెలంగాణలో ఉపాధి కల్పించకుండా, వందలాది యువకుల్ని ఎన్ కౌంటర్ల పేరుతో కాల్చి చంపింది కూడా ఇదే కాంగ్రెస్ పార్టీతెలంగాణ ఇస్తమని ప్రకటన చేసి, సమైక్యవాదుల ఒత్తిళ్లతో వెనక్కి తగ్గింది కూడా ఇదే కాంగ్రెస్ పార్టీవెయ్యి మంది తెలంగాణ బిడ్డల ప్రాణాలను బలితీసుకున్నది కూడా ఇదే కాంగ్రెస్ పార్టీ అన్నారు.ఇంకా మీ రక్త దాహం తీరలేదా..? ఇంకా ఎంత రక్తం కావాలి..?పదేండ్లలో 48 లక్షల ఎకరాలకు నీళ్లిచ్చింది కేసీఆరే కదా..?మీ రెండున్నరేండ్ల పాలనలో ఒక్క ఎకరానికైనా నీళ్లిచ్చినరా.?గురుదక్షిణ కింద ఏపీకి నీళ్లు వదిలేస్తున్నది నువ్వే కదా.?ఎందుకు వదిలేస్తున్నవు, అడిగేవాళ్లు లేరనుకున్నవా.మొన్నటిదాకా గోదావరిలో నీళ్లు లేవని అబద్ధాలు చెప్తవు.కేటీఆర్ వెళ్లి చూపించగానే ఎన్.డి.ఎస్.ఏ.రిపోర్ట్ అంటవు.ఇంకెంతకాలం ఈ డ్రామాలు ఆడుతవు రేవంత్ రెడ్డీ..?కాళేశ్వరం బాగుచేస్తే, ఆ నీళ్లు వస్తే.. కేసీఆర్ కు పేరొస్తది అనే కదా నీ బాధ..? ఇంకెంతకాలం రైతులను తప్పుదోవ పట్టిస్తవు..?మొన్న రిటైర్డ్ ఇంజినీర్లను నిపుణులని ఆకాశానికెత్తుతవు.ఇపుడు వాళ్లు నీళ్లు వదలాలి అనగానే జైల్లో పెడతనంటవు..?బీఆర్ఎస్క లొంగిపోయారని ఆరోపణలు చేసి బెదిరిస్తవు..?తెలంగాణ రాకముందు మీ పదేండ్ల కాంగ్రెస్ పాలనలో కేవలం 6 లక్షల 64 వేల ఎకరాలకు మాత్రమే నీళ్లిచ్చారు కదా.మా పదేండ్ల బీఆర్ఎస్ పాలనలో 48 లక్షల 74 వేల ఎకరాలకు సాగునీరు ఇచ్చినమనే విషయాన్ని గుర్తుంచుకో.ఇన్ని ప్రగల్భాలు పలుకుతున్న రేవంత్రెడ్డి.. మీ పాలనలో కనీసం ఎకరానికైనా నీళ్లిచ్చారా.? ఏం సమాధానం చెప్తరు.?కన్నెపల్లి మోటర్ల ద్వారా ఎల్లంపల్లికి నీళ్లు తరలించవచ్చని మీ ఇరిగేషన్ అధికారులే లేఖ రాశారు కదా..దమ్ముంటే ఆ లేఖను బయటపెట్టిన తర్వాతే మాట్లాడు.ఎన్.డి.ఎస్.ఏ. పేరుతో ఇంకెంతకాలం కాలయాపన చేస్తవు.?మాట్లాడితే ఆర్మీ ఇంజినీర్లను తెస్తనని గొప్పలు చెబుతవు.ఎస్ఎల్బీసీ కుప్పకూలి 8 మంది మరణించడమే మీ గొప్పా సుంకిశాల కుప్పకూలడమే మీ ప్రభుత్వం గొప్పతనమా.?వట్టెం పంప్ హౌస్ మునగిపోవడమే మీ గొప్పతనమామా.?ఖమ్మంలో పెద్దవాగు కొట్టుకుపోవడమే మీ గొప్పతనమా.?ఈ రెండున్నరేండ్లలో రైతులకు మీరు చేసిందేమీ లేదని ఆయన అన్నారు. పంతాలు, పట్టింపులకు పోయి పంటలను ఎండబెట్టకండి.కన్నెపల్లి, దేవాదుల మోటర్లను వెంటనే నడిపించండి.ఈ రాష్ట్రాన్ని, రైతులను కరువుబారి నుంచి కాపాడండి.లేకపోతే ఎండిన పంటలకు, రైతు కన్నీళ్లకు మీరే బాధ్యత వహించాల్సి వస్తుంది జాగ్రత్త అన్నారు.ఇప్పటికైనా కండ్లు తెరవండి, కన్నెపల్లి మోటర్లు నడపండికరువుతో అరిగోసపడుతున్న అన్నదాతలను కాపాడండి.బాధ్యత గల ప్రతిపక్షంగా బీఆర్ఎస్ ఆధ్వర్యంలో రైతులను ఏకం చేస్తాం, మీ ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాడుతాం.మిమ్మల్ని దోషిగా ప్రజల ఎదుట నిలబెడతాం..ఖబడ్దార్!అనంతరం తెలంగాణ రాష్ట్ర కార్పొరేషన్ మాజీ చైర్మన్ కేతిరెడ్డి వాసుదేవ రెడ్డి మాట్లాడుతూ రైతుల కోసం పంటలకు నీళ్లు అడిగితే నాయకుల రక్తం చల్లిపండించు కోమంటావా..?ముఖ్యమంత్రి వా లేక రక్తము మరిగిన పిశాచివా..?నాడు తెలంగాణ స్వరాష్ట్ర సాధన కోసం రక్తం చిందించాం ఆ రక్తం చాల లేదా.?ప్రశ్నిస్తే కోయాలి, అడిగితే చంపెయ్యాలి, నిలదీస్తే చీరేయ్యాలి ఇదేం సంస్కృతి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి.సీఎం రేవంత్ రెడ్డి అహంకారం తలకెక్కి అన్నదాతలను అవమానిస్తే తెలంగాణ సమాజం చూస్తూ ఊరుకోదు అన్నారు.హింసను ప్రేరేపించే విధంగా చావులను కోరుకునే విధంగా మాట్లాడిన సీఎం రేవంత్ రెడ్డి పై తక్షణమే క్రిమినల్ కేసు నమోదు చేసి విచారణ జరపాలని డిమాండ్ చేశారు.చట్టం ఎవరికి చుట్టం కాకుండా ఉండుంటే వెంటనే రాష్ట్ర డిజిపి పక్షపాత వైఖరి ప్రదర్శించకుండా ఉండుంటే రాష్ట్ర ముఖ్యమంత్రిపై బిఎన్ఎస్ యాక్ట్ 351, 352, 196, 353 ప్రకారం క్రిమినల్ కేసు నమోదు చేయాలని బిఆర్ఎస్ పార్టీగా డిమాండ్ చేస్తున్నా.బిఆర్ఎస్ పార్టీ నాయకులు బాల్క సుమన్, క్రిశాంక్ లాంటి వాళ్లు మాట్లాడిన, ట్వీట్లు చేసిన రీ ట్వీట్స్ చేసిన అక్రమంగా కేసులు పెట్టి జైళ్లకు పంపించిన పోలీస్ యత్రంగం మరి రాజ్యాంగబద్ధంగా ఎన్నికైన రాష్ట్ర ముఖ్యమంత్రి ఇన్సన్ ప్రేరేపించే విధంగా మాట్లాడితే చర్యలు ఉండవా..?కరువు తో రైతంగం తల్లడిల్లుతుంటే నీళ్లపై కక్ష రాజకీయం ఏంది..?నాడు తెలంగాణ ఉద్యమంలో 1200 మంది అమరుల ప్రాణాలకు కారణమై, అనేకమంది విద్యార్థి, యువకులపై రక్తం చిందేలా లాఠీచార్జి చేసిన ఇంకా మీకు రక్త దాహం తీరలేదా..?షాబాద్ లో ఆరుగురిని చంపిన ఒక సైకోకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడే మాటలకు చేసే పనులకు తేడా ఏమీ లేదు అన్నారు.నీకు రక్తమే కావాలనుకుంటే తెలంగాణ భవన్లో విద్యార్థి, యువజనలు రక్తదానం చేస్తా ఉన్నారు తీసుకో ఇంకా కావాలంటే జిల్లాల వ్యాప్తంగా రక్తదాన శిబిరాలు ఏర్పాటు చేసి రక్తం పంపిస్తాం అన్నారు.నిరుద్యోగులు రెండు లక్షల ప్రభుత్వ ఉద్యోగాలు ఏవి అని అడిగితే వారి రక్తం కూడా కావాలంటావా..?విద్యార్థులు ఫీజు రీఅంబర్స్మెంట్ కోసం రోడ్ ఎక్కుతున్నారు, కళాశాల యజమాన్యాలు డిమాండ్ చేస్తా ఉన్నారు వారికి ఇవ్వాల్సిన బకాయిలు చెల్లించమని వారి రక్తం కూడా కావాలా మీకు..?ముఖ్యమంత్రి పిచ్చి, పిచ్చి కూతలు కూస్తే ప్రజలు తగిన సమయంలో తగిన విధంగా కర్న?కల్సి వాత పెడతారని అన్నారు.రాష్ట్రంలో తుగ్లక్ పాలన నడుస్తుంది. హిట్లర్ మాదిరిగా ముఖ్యమంత్రి పాలన కొనసాగిస్తున్నారు. చివరికి హిట్లర్ కి ఏ గతి పట్టిందో రేవంత్ రెడ్డి కూడా అదే గతి పట్టబోతుందని ఆయన అన్నారు.

## ప్రత్యేక ఓటరు జాబితా సవరణను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలి: కలెక్టర్ కె. హైమావతి

నిర్లక్ష్యం వహించే బీఎల్వోలు, సూపర్వైజర్లపై చర్యలు తప్పవు -- ప్రతి ఇంటికి వెళ్లి ఫారాలు సేకరించాలని ఆదేశం



లోకల్ గైడ్ సిద్దిపేట, జూలై 13: జిల్లాలో ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమాన్ని నిర్ణీత గడువులోగా యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కె. హైమావతి అధికారులను ఆదేశించారు. సోమవారం సిద్దిపేట మున్సిపల్ కార్యాలయంలో పట్టణానికి సంబంధించిన నోడల్ అధికారులు, సూపర్వైజర్లు, బీఎల్వోలతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో కలెక్టర్ పురోగతిని పరిశీలించారు.పోలింగ్ కేంద్రాల వారీగా ఆశించిన స్థాయిలో పురోగతి లేకపోవడంపై కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేశారు. తక్కువ శాతం నమోదు చేసిన సూపర్వైజర్లు, బీఎల్వోలను హెచ్చరిస్తూ, పట్టణంలో ఒక్క అర్హ ఓటరు కూడా జాబితా నుంచి మిస్ కాకుండా చూడాలని, ఒకే వ్యక్తికి రెండు చోట్ల ఓటు నమోదు కాకుండా అత్యంత పారదర్శకంగా విధులు నిర్వహించాలని స్పష్టం చేశారు.బీఎల్వోలు, సూపర్వైజర్లు నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకోవాలని మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున్ను కలెక్టర్ ఆదేశించారు. ప్రతి ఇంటికి వెళ్లి ఎస్ఐఆర్ ఫారాలు సేకరించాలని, ఓటర్లకు ఫారం నింపడంలో ఇబ్బందులు ఉంటే వారి సమక్షంలోనే పూర్తి చేసి వెంటనే డిజిటలైజేషన్ చేయాలని సూచించారు.అన్ని వార్డుల నోడల్ అధికారులు, బీఎల్వోలు, సూపర్వైజర్లు పరస్పర సమన్వయంతో పనిచేసి ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ ప్రక్రియను గడువులోగా విజయవంతంగా పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు.ఈ సమావేశంలో ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ భవ్య, ఆర్డీవో సదానందం, మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున్, తహసీల్దార్ హరికిరణ్, మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

## తెలంగాణ పోలీస్ గేమ్స్‌లో సిద్దిపేట పోలీసుల సత్తా -- విజేతలను అభినందించిన సీపీ రష్మి పెరుమాళ్

రెండు బంగారు, మూడు కాంస్య పతకాలతో మెరిసిన కమిషనరేట్.. 'ప్రాజెక్ట్ సిద్ధి'తో యోగా నేర్చుకుని తొలి ప్రయత్నంలోనే పతకం సాధించిన శ్రావణి



లోకల్ గైడ్ సిద్దిపేట, జూలై 13: మల్కాజ్‌గిరి పోలీస్ కమిషనరేట్‌లో జూలై 7 నుంచి 9 వరకు నిర్వహించిన 5వ తెలంగాణ పోలీస్ గేమ్స్ అండ్ స్పోర్ట్స్ మీట్లో విశేష ప్రతిభ కనబర్చి పతకాలు సాధించిన సిద్దిపేట పోలీస్ అధికారులను, సిబ్బందిని పోలీస్ కమిషనర్ రష్మి పెరుమాళ్, ఐపీఎస్ ప్రత్యేకంగా అభినందించారు.కమిషనరేట్ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో విజేతలను ప్రశంసించిన సీపీ, పోలీస్ విధుల్లో నిత్యం బిజీగా ఉంటూనే క్రీడల్లోనూ రాణించి రాష్ట్ర స్థాయిలో పతకాలు సాధించడం శాఖకు గర్వకారణమని పేర్కొన్నారు. భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షిస్తూ శాఖ తరఫున పూర్తి సహకారం అందిస్తామని తెలిపారు.పోటీల్లో ఆర్ఎస్ఐ పి. రోహిత్ పవర్‌లిఫ్టింగ్ (83 కేజీల విభాగం), ఎస్ఐపీ ఎ. అంజయ్య కరాటే (84 కేజీలకు పైబడిన విభాగం)లో బంగారు పతకాలు సాధించారు. అలాగే పీసీ ఎన్. అనిల్ కుమార్ కరాటే, ఏఆర్‌పీసీ ఎ. భరత్ టైక్వాండో, ఏఆర్‌డబ్ల్యూపీసీ డి. శ్రావణి యోగా విభాగాల్లో కాంస్య పతకాలు కైవసం చేసుకున్నారు.ప్రత్యేకంగా 'ప్రాజెక్ట్ సిద్ధి' కార్యక్రమంలో యోగా శిక్షణ పొందిన డి. శ్రావణి తొలి ప్రయత్నంలోనే రాష్ట్రస్థాయి పోటీల్లో కాంస్య పతకం సాధించడం విశేషమని సీపీ రష్మి పెరుమాళ్ అభినందించారు.ఈ కార్యక్రమంలో అదనపు డీసీపీ (ఏఆర్) సుభాష్ చంద్రబోస్, రిజర్వ్ ఇన్‌స్పెక్టర్ విష్ణు ప్రసాద్ పాల్గొన్నారు.

## చిన్నారుల ఆరోగ్యానికి నులిపురుగుల నివారణే రక్ష

ఇండియన్ పబ్లిక్ పాఠశాలలో జాతీయ నులిపురుగుల దినోత్సవం



పెద్దపల్లి జిల్లా ప్రతినిధి జులై 13 (లోకల్ గైడ్ తెలంగాణ)చిన్నారులను నులిపురుగుల బారిన పడకుండా కాపాడేందుకు ప్రభుత్వం చేపడుతున్న జాతీయ నులిపురుగుల దినోత్సవ కార్యక్రమాన్ని సోమవారం సుల్తానాబాద్ పట్టణంలోని ఇండియన్ పబ్లిక్ పాఠశాలలో నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు నులిపురుగుల నివారణ మాత్రలను పంపిణీ చేసి వాటి ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న12వ వార్డు కౌన్సిలర్ అమిరిశెట్టి శ్రావణి రాకేష్ మాట్లాడుతూ



చిన్నారుల ఆరోగ్య పరిరక్షణకు ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఆరోగ్యవంతమైన పిల్లలే విద్యలో మెరుగైన ఫలితాలు సాధిస్తారని పేర్కొన్నారు.వైద్య సిబ్బంది మాట్లాడుతూ నులిపురుగుల వల్ల పిల్లల్లో రక్తహీనత, పోషకాహార లోపం, ఎదుగుదల మందగించడం వంటి సమస్యలు తలెత్తే అవకాశం ఉందన్నారు. ప్రతి ఆరు నెలలకు ఒకసారి ప్రభుత్వం అందించే నులిపురుగుల నివారణ మాత్రలను తప్పనిసరిగా తీసుకోవాలని సూచించారు. అలాగే వ్యక్తిగత పరిశుభ్రత పాటించడం, భోజనం ముందు చేతులను సబ్బుతో శుభ్రంగా కడుక్కోవడం, పరిశుభ్రమైన ఆహారం తీసుకోవడం ద్వారా నులిపురుగుల నివారణ సాధ్యమవుతుందని వివరించారు.ఈ కార్యక్రమంలో ఇండియన్ పబ్లిక్ పాఠశాల చైర్మన్ మాటేటి సంజీవ్ కుమార్, ప్రిన్సిపాల్ కృష్ణప్రియ, మాజీ వార్డు సభ్యులు అమిరిశెట్టి తిరుపతి, ఏఎన్ఎం రమాదేవి, ఉపాధ్యాయులు, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

## జీవో నెం.641ను వెంటనే రద్దు చేయాలి

## కొత్త పరిశ్రమలు కోడంగల్ కు! 'చెత్త' పరిశ్రమలు షాద్నగర్ కా?

డంపింగ్ యార్డ్ కోడంగల్ లో ఏర్పాటు చేయాలి..

బీజేపీ కొందుర్గు మండల అధ్యక్షులు చిట్టెం లక్ష్మీకాంత్ రెడ్డి డిమాండ్



(లోకల్ గైడ్ న్యూస్ కొందుర్గు)రంగారెడ్డి జిల్లా కొత్తూరు మండలం సిద్ధాపూర్ గ్రామంలో డంపింగ్ యార్డ్ ఏర్పాటు కోసం రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన జీవో నెం. 641ను వెంటనే రద్దు చేయాలని బీజేపీ కొందుర్గు మండల అధ్యక్షులు చిట్టెం లక్ష్మీకాంత్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రైతులు పండిస్తున్న సారవంతమైన భూముల మధ్యలో డంపింగ్ యార్డ్ ఏర్పాటు చేయడం ప్రజల ఆరోగ్యం, పర్యావరణం, భూగర్భ జలాలు, పశుసంపద, వ్యవసాయ రంగంపై తీవ్ర ప్రభావం చూపుతుందని అన్నారు. స్థానిక ప్రజలు, రైతులు తీవ్ర వ్యతిరేకత వ్యక్తం చేస్తున్నప్పటికీ వారి అభిప్రాయాలను ప్రభుత్వం పూర్తిగా విస్మరించడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమని విమర్శించారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను విస్మరించి, ఇప్పుడు ప్రజలపై డంపింగ్ యార్డ్ భారాన్ని మోపాలని ప్రయత్నించడం దురదృష్టకరమన్నారు. ప్రజల మనోభావాలను గౌరవించి జీవో 641ను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు.ప్రభుత్వానికి డంపింగ్ యార్డ్ ఏర్పాటు చేయాలనే అంత ఆసక్తి ఉంటే, ముఖ్యమంత్రి ప్రాతినిధ్యం వహిస్తున్న కొడంగల్ నియోజకవర్గంలోనే ఏర్పాటు చేసి తమ చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని సవాల్ విసిరారు.ప్రభుత్వం తన నిర్ణయాన్ని వెనక్కి తీసుకోకపోతే, బీజేపీ ఆధ్వర్యంలో స్థానిక ప్రజలు, రైతులు, యువతతో కలిసి పెద్ద ఎత్తున ప్రజాస్వామ్యబద్ధమైన ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. సిద్ధాపూర్ ప్రజల హక్కుల పరిరక్షణ కోసం చివరి వరకు పోరాడుతామని స్పష్టం చేశారు.

## నులిపురుగుల నివారణ కై ఆల్బెండజోల్ మాత్రాల పంపిణీ




నిజామాబాదు జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్ ), జూలై 13: "జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవశీ"కార్యక్రమాన్నీ పురస్కరించుకొని నిజామాబాదు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో సోమవారం ఆల్బండాజోల్ మాత్రాల పంపిణి చేశారు. మాక్లూర్ మండలంలోని దాస్ నగర్ వద్ద గల మహాత్మ జ్యోతిబాపూలే హైస్కూల్ నందు ఆల్బెండజోల్ మాత్రల పంపిణీ ని అడిషనల్ కలెక్టర్ భుజంగరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా అడిషనల్ కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఒకటి నుండి 19 సంవత్సరాలలోపు విద్యార్థులందరికీ ఆల్బెండజోల్ మాత్రలు జులై 13 వ తేదీ ఈ రోజున జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా అందజేయడం జరుగుతుందని అన్నారు. విద్యార్థుల శారీరక మానసిక ఎదుగుదలకు ఆల్బెండజోల్ మాత్రలు ఉపయోగపడుతుందనీ అన్నారు. ప్రధానంగా ఏ లిక పాములు కొంకిపురుగులు, నులిపురుగులు, వల్ల విద్యార్థులలో రక్తహీనత, అలసట, కడుపులో నొప్పి, డయేరియా, డీసెంట్రీ, లక్షణాలు కనిపిస్తాయని అన్నారు. కాబట్టి ఒకటి నుండి 19 సంవత్సరాల వయసు విద్యార్థులందరూ ఆల్బెండజోల్ మాత్రను బాగా నమిలి చప్పరించాలన్నారు. భోజనానికి ముందు మల విసర్జన తర్వాత చేతులు శుభ్రత పాటించాలని తెలియజేశారు. ఈ సందర్భంగా విద్యార్థులకు పోష కాహారము, వ్యక్తిగత పరిశుభ్రత,వివిధ అంశాలపై పలు సూచనలు చేశారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని డాక్టర్ బి.రాజశ్రీ మాట్లాడుతూ జిల్లాలో అర్హులైన మొత్తం ఒకటి నుండి 19 సంవత్సరాల విద్యార్థులు 3,90,297 మంది ఉన్నారన్నారు. విద్యార్థులు చేతివేళ్ల గోళ్ల శుభ్రతను పాటించాలన్నారు, అమ్మాయిల్లో రక్తహీనత 12 గ్రాములకు మించి ఉండాలని, ఐరన్, క్యాల్షియం, ప్రోటీన్ అధికంగా ఉండే ఆహార పదార్థాలు తీసుకోవాలన్నారు. ఈరోజు ఆల్బన్ డాజోల్ మాత్రలు తీసుకొని వారు జూలై 20వ తేదీ రోజు తప్పకుండా తీసుకోవాలన్నారు.ఇంకా ఈ కార్యక్రమంలో డిఐఓ డాక్టర్ అశోక్, రీజనల్ కోఆర్డినేటర్ సత్య నాథ రెడ్డి, డీఈవో అశోక్, డిప్యూటీ డి ఎం హెచ్ ఓ డాక్టర్ సికందర్ నాయక్, ప్రిన్సిపాల్ స్వప్న ,ప్రోగ్రాం అధికారులు డాక్టర్ శిఖర, డాక్టర్ నవ్య, , వైద్యాధికారులు డాక్టర్, రాజశ్రీ ,డాక్టర్ అజ్మల్, డాక్టర్ అరవింద్, డిప్యూటీ డెమో దుర్గారావు,డి హెచ్ ఈ ఘన్పూర్ వెంకటేశ్వర్లు, డి ఈ ఐ సి మేనేజర్ సచిన్, సి హెచ్ ఓ గిరిబాబు, ఆర్ బి ఎస్ కే సిబ్బంది, పర్యవేక్షణ అధికారులు కిషన్ ,ప్రమీల ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు, పాఠశాల విద్యార్థినిలు పాల్గొన్నారు.

## చెన్నయ్య మృతికి జనంపల్లి శశికళ రెడ్డి నివాళి



మిడ్జిల్ జులై 13(లోకల్ గైడ్ ):మిడ్జిల్ మండలంలోని కొత్తూరు గ్రామ సర్పంచ్ కావలి రాములు తండ్రి చెన్నయ్య ఆదివారం రాత్రి మృతిచెందిన విషయం తెలుసుకున్న జడ్చర్ల శాసనసభ్యులు జనంపల్లి అనిరుధ్ రెడ్డి మాతృమూర్తి జనంపల్లి శశికళ రెడ్డి సోమవారం వారి నివాసానికి వెళ్లి పార్థివ దేహానికి పూలమాల వేసి ఘనంగానివాళులర్పించారు.ఈ సందర్భంగా మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి, వారి ప్రగాఢ దుఃఖంలో తాము భాగస్వాములమని తెలిపారు. భగవంతుడు మృతుని ఆత్మకు శాంతి చేకూర్చాలని, కుటుంబ సభ్యులకు ఈ విషాదాన్ని తట్టుకునే మనోధైర్యాన్ని ప్రసాదించాలని ఆమె ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామ పెద్దలు, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## మన గ్రామాలను మనం కాపాడుకుందాం'.

## సిద్ధాపూర్ పోరాట కమిటీ పిలుపుతో కదిలిన జనవాహిని

సిద్ధాపూర్‌లో రగిలిన ప్రజాగ్రహం

ఏకో టౌన్‌షిప్, డంపింగ్

యార్డ్‌కు వ్యతిరేకంగా ఉవ్వెత్తున లేచిన జనం





( లోకల్ గైడ్ షాద్ నగర్ )కొత్తూరు మండలం సిద్ధాపూర్ శివారులో ప్రభుత్వం ప్రతిపాదించిన ఏకో టౌన్‌షిప్, భారీ డంపింగ్ యార్డ్ ఏర్పాటుకు వ్యతిరేకంగా స్థానిక ప్రజలు ఉవ్వెత్తున లేచారు. మన గ్రామాలను మనం కాపాడుకుందాం రండి.. కదలిరండి.. ప్రభుత్వంపై పోరాడుదాం అంటూ సిద్ధాపూర్ డంపింగ్ యార్డ్ వ్యతిరేక పోరాట కమిటీ ఇచ్చిన పిలుపుతో పరిసర గ్రామాల ప్రజలు భారీ సంఖ్యలో సిద్ధాపూర్‌కు తరలివచ్చారు.సిద్ధాపూర్ నుంచి భారీ ర్యాలీగా బయలుదేరిన నిరసనకారులు, తమ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని సమర్పించేందుకు కొత్తూరు ఏంఆర్వో షాద్‌నగర్‌లోని ఆర్డీఓ కార్యాలయానికి తరలివెళ్లనున్నారు.

## గుప్తనిధుల తవ్వకాలు అవాస్తకం.

ఎస్సై శ్రీనివాస్ యాదవ్.

మిడ్జిల్ జులై 13(లోకల్ గైడ్ ):వాడ్యాల గ్రామంలో గుప్తనిధుల తవ్వకాలు జరుగుతున్నాయంటూ ప్రచారం అయిన వార్తలు పూర్తిగా అవాస్తవమని స్థానిక ఎస్సై శ్రీనివాస్ యాదవ్ అన్నారు ఆదివారం ఆయన ఒక ప్రకటనలో తెలిపారు పోలీసుల విచారణలోపెద్దాయపల్లి గ్రామానికి చెందిన జుట్టు ఆనంద్ ం/శీ భీమయ్య అనే వ్యక్తి తన పనుల నిమిత్తం వాటర్ ఫ్లో చెకింగ్ మెషిన్ ను తీసుకొని వాడ్యాల గ్రామ సమీపంలో వెళ్తుండగా, గ్రామస్థులు ఆ యంత్రాన్ని గుప్తనిధులను గుర్తించే యంత్రంగా అనుమానించి మిడ్జిల్ పోలీసులకు సమాచారం అందించారు.సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని, జుట్టు ఆనంద్‌ను మరియు సంబంధిత యంత్రాన్ని పోలీస్ స్టేషన్‌కు తీసుకువచ్చి పరిశీలించారు. విచారణలో అది వాటర్ ఫ్లో చెకింగ్ మెషిన్ మాత్రమేనని నిర్ధారణ కావడంతో, ఎలాంటి అక్రమ కార్యకలాపాలు లేవని తేల్చి, అతడిని విడుదల చేయడం జరిగింది.కావున, వాడ్యాల గ్రామంలో గుప్తనిధుల తవ్వకాలపై ప్రచారం అవుతున్న వార్తలను ప్రజలు నమ్మవద్దని, నిర్ధారణ లేని సమాచారాన్ని సోషల్ మీడియా లేదా ఇతర మాధ్యమాల్లో ప్రచారం చేయవద్దని పోలీసులు విజ్ఞప్తి చేస్తున్నారు.

## నులిపురుగుల మాత్రలు వేసుకోవడం వల్ల రక్తహీనత, పోషణ ఆహారలోపం వంటి సమస్యలు దూరమౌతాయి -అదనపు కలెక్టర్ డాక్టర్ కిరణ్మయి.




రంగారెడ్డి జిల్లా బ్యూరో, ( లోకల్ గైడ్ ): జాతీయ నులి పురుగుల నివారణ దినోత్సవం కార్యక్రమాన్ని ప్రారంభించిన అదనపు కలెక్టర్ డా. కిరణ్ మయి రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మండలం నల్లకంచె గ్రామంలోని తెలంగాణ సోషల్ వెల్ఫేర్ బాలికల పాఠశాల, కళాశాలలో ప్రారంభించారు. సోమవారం జాతీయ నులి పురుగుల నివారణ దినోత్సవ కార్యక్రమాన్నిఆమె ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... పిల్లల్లో నులి పురుగుల నివారణ ద్వారా రక్తహీనత, పోషకాహార లోపం వంటి సమస్యలను తగ్గించడంతో పాటు వారి శారీరక, మానసిక ఎదుగుదలకు దోహదపడుతుందని తెలిపారు. జిల్లాలోని అర్హులైన ప్రతి చిన్నారికి ఈ మాత్రలు అందేలా అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు.జిల్లా వైద్య, ఆరోగ్య శాఖాధికారి డా. స్వర్ణ కుమారి మాట్లాడుతూ జాతీయ నులి పురుగుల నివారణ కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి విద్యాశాఖ, మహిళా, శిశు సంక్షేమ శాఖల సమన్వయంతో జిల్లావ్యాప్తంగా ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు, కళాశాలలు, అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా 1 నుండి 19 సంవత్సరాల వయస్సు గల పిల్లలకు ఆల్బెండాజోల్ మాత్రలు అందజేస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో ప్రతి అర్హత కలిగిన బాలబాలిక తప్పనిసరిగా పాల్గొనాలని కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డా. షీబా, ఉప జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖాధికారి డా. సత్యరత్న, వైద్య అధికారులు, ఉపాధ్యాయులు, ఆశా కార్యకర్తలు, అంగన్‌వాడీ సిబ్బంది, విద్యార్థినులు, ఇతర అధికారులు పాల్గొన్నారు

## సర్ నమోదు ప్రక్రియను మండల ఉన్నతాధికారితో కలిసి సుడిగాలి పర్యటన చేసిన మండల అధ్యక్షులు....

కొందుర్గ్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కోగురి పురుషోత్తం రెడ్డి..



లోకల్ గైడ్ న్యూస్ 13 కొందుర్గ్..భారత ఎన్నికల సంఘం.అత్యంత ప్రతిష్టాత్మకంగా.నిర్వహిస్తున్న సమగ్ర ఓటరు నమోదు ప్రక్రియ మరియు నకిలీ ఓట్ల తొలగింపు కార్యక్రమం ను స్థానిక మండల కాంగ్రెస్ పార్టీ యువ నేత ....కొందుర్గ్ మండల. అధ్యక్షులు కోగూరి పురుషోత్తం రెడ్డి గారు మండల మెజిస్ట్రేట్ అజమ్ అలీ గారితో కలిసి. మండలంలోని చాలా గ్రామాలలో సుడిగాలి పర్యటన.గావించి ఓటరు మహాశయులకు ఎదురుతున్న. వివిధ రకాల.సమస్యలకు పరిష్కారం చూపుతూ మరియుగ్రామాలలోని సర్ నమోదు గ్రామస్థాయి అధికారుకు పలు సూచనలు చేశారు.. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత ఎన్నికల సంఘం తీసుకువచ్చిన మార్గదర్శకాల ప్రకారం మనం అందరం భారతీయులం నీకైనా. నాకైన ఒకే చోట ఒకే ఓటు అనే నినాదంతో పనిచేసి సర్ నమోదును మన రాష్ట్రాలలో చాలా విజయ వంతంగా ముగించాలని ఆయన తెలిపారు..ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కోగురి పురుషోత్తం రెడ్డి,రాములు గౌడ్ మాజీ సర్పంచులు కావాలి యాదయ్య, ఫయం, మనయ్య, జీబీ కృష్ణ,బోరేగ నరేందర్, జిల్లెల్ల ప్రసాద్ బీఎల్ఏ లు బోరేగా యాదయ్య,దుర్గని శ్రీను,కృష్ణ,శిల్ప మల్లయ్య,కావాలి లక్ష్మయ్య ,శీలం వేణు,జీపీఓ హరీష్ ,బీఎల్ఓ లు యశోద,రజియా,మానెమ్మ,జిల్లెల సంతోష ,కాంగ్రెస్ పార్టీనాయకులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## పిల్లల ఆరోగ్యమే మా లక్ష్యం

## నూలు పురుగు ట్యాబ్లెట్ కార్యక్రమాన్ని ప్రారంభించిన మున్సిపాలిటీ వైస్ చైర్ పర్సన్ అంతటి పుష్పలత



పెద్దపల్లి జిల్లా ప్రతినిధి జులై 13 (లోకల్ గైడ్ తెలంగాణ) తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి సహకారంతో పెద్దపెల్లి నియోజకవర్గం రాష్ట్ర ప్రభుత్వ శాసనసభ్యులు చింతకుంట విజయ రమణారావు ఆదేశాల మేరకు సుల్తానాబాద్ మున్సిపాలిటీ పరిధిలో 10వ వార్డు జ్ పిహాయ్ స్ బాయ్స్ స్కూల్లోచదువుతున్నటువంటి పిల్లలందరికీ నూలు పురుగు ట్యాబ్లెట్ కార్యక్రమాన్ని ప్రారంభించిన సుల్తానాబాద్ మున్సిపాలిటీ వైస్ చైర్ పర్సన్ అంతటి పుష్పలత ఈ కార్యక్రమంలో డాక్టర్ రత్నకర్,ప్రిన్సిపాల్ పద్మశ్రీ,ఉపాధ్యాములు ప్రభాకర్ రెడ్డి,పరుశరాములు,సుజాత ,సరిత,శ్రీనివాసుచారులమరియు ఆశావర్కర్లు సుగుణ, స్వరూప తదితరులు పాల్గొన్నారు.

# గల్లీ నుంచి ఢిల్లీ దాకా పోరాడుదాం..!

జర్నలిస్టులపై రాజకీయాలు చేస్తున్న ప్రెస్ అకాడమీ చైర్మన్..

మీడియాపై ఇలాంటి వివక్ష ఎప్పుడు చూడలేదు..

ముఖ్యమంత్రిని బదునాం చేస్తున్న ప్రెస్ అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి

టిడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బసవ పున్నయ్య..

ఈ సుద్దపూసల బండారం బయటపెట్టాలి - జర్నలిస్ట్ కేపీ

గుర్తింపు కార్డులు కూడా ఇవ్వలేని ప్రభుత్వాలు సిగ్గుపడాలి - జిల్లా అధ్యక్షుడు గణేష్..

రంగారెడ్డి జిల్లా కలెక్టరేట్ ముందు "టిడబ్ల్యూజెఎఫ్" జర్నలిస్టుల ఆందోళన

కలెక్టర్ నారాయణ రెడ్డికి వినతిపత్రం సమర్పించిన జర్నలిస్టులు






( లోకల్ గైడ్ షాద్ నగర్ )సమాజంలో ఉన్న సమస్యలపై నిరంతరం పోరాడుతూనే ఉన్నాం.. ఇప్పుడు పోరాడే జర్నలిస్టులే సమస్యల్లో పడ్డారు.. అయినా వదిలి పెట్టేది లేదు.. మనకోసం మనమే పోరాడుదాం.. గల్లి నుంచి ఢిల్లీ దాకా మన పోరాటాన్ని కొనసాగిద్దాం.. అని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (టిడబ్ల్యూజెఎఫ్) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బసవ పున్నయ్య అన్నారు. జర్నలిస్టుల సమస్యలపై రంగారెడ్డి జిల్లా కలెక్టరేట్ ముందు సోమవారం జిల్లా వ్యాప్తంగా జర్నలిస్టులు అక్కడికి చేరుకొని కార్యాలయ గేటు ముందు ఆందోళన నిర్వహించారు. టిడబ్ల్యూజేఎఫ్ రంగారెడ్డి జిల్లాకు అధ్యక్షుడు శేరీబాయి గణేష్ ఆధ్వర్యంలో జరిగిన ఈ ఆందోళన కార్యక్రమానికి జాతీయ, రాష్ట్ర, జిల్లా కౌన్సిల్ సభ్యులు దేవేందర్, ఎండి ఖాజాపాషా కేపి, శ్రీనివాసచారి, చంద్రశేఖర్, మన్సూర్ అలీ ఖాన్, శ్రీశైలం, నరసింహారెడ్డి, రాజశేఖర్ తదితరులతో పాటు షాద్ నగర్, ఇబ్రహీంపట్నం, అమన్ గల్, శంషాబాద్, చేవెళ్ల, శంకర్ పల్లి, షాబాద్, కడ్తాల్, తలకొండపల్లి, మహేశ్వరం, రాజేంద్రనగర్, శేరిలింగంపల్లి, గండిపేట్ తదితర ప్రాంతాల నుండి జర్నలిస్టులు పెద్ద ఎత్తున హాజరయ్యారు.రంగారెడ్డి జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డికి పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. ముఖ్యంగా అక్రిడేషన్ కార్డు ప్రక్రియలో జరుగుతున్న అవకతవకలు తదితర విషయాలను కలెక్టర్ కు వివరించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బసవ పున్నయ్య మాట్లాడుతూ.. చిన్న సమస్యల కోసం కూడా పోరాడాల్సిన పరిస్థితి జర్నలిస్టులకు ఏర్పడుతుందని, ఇది అత్యంత దారుణమని అన్నారు. ఇదంతా ప్రెస్ అకాడమీ చైర్మన్ ఆడిస్తున్న నాటకం అని, దీనిపై ప్రశ్నించడానికి వెళితే కనీసం అపాయింట్మెంట్ కూడా ఇవ్వలేదని స్పష్టం చేశారు. ప్రెస్ అకాడమీ చైర్మన్ తీరు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని బదనాం చేస్తుందని ఆరోపించారు. ఎలాంటి సమస్యలనైనా తమ వార్తల ద్వారా తెలియజేసే జర్నలిస్టులు చిన్న సమస్యల కోసం పోరాడాల్సిన దుస్థితి ప్రస్తుతం రంగారెడ్డి జిల్లాలో ఎదుర్కొంటున్నామని అన్నారు. 40 ఏండ్లుగా ఇళ్ల స్థలాల కోసం ఎదురు చూడాల్సిన పరిస్థితి ఎదురవుతుందని అన్నారు. రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాల తీరును నిరసిస్తూ రైల్వే పాసు సమస్యలపై కేంద్ర ప్రభుత్వంతో పోరాడేందుకు త్వరలో జర్నలిస్టులు ఢిల్లీ వెళ్లాల్సి ఉందని తెలిపారు.ఇక్కడ గల్లి అయిన అక్కడ ఢిల్లీ అయినా టిడబ్ల్యూజేఎఫ్ ఎవరిని వదిలిపెట్టే ప్రసక్తే లేదని హెచ్చరించారు. కొన్ని జర్నలిస్టు యూనియన్లు రాజకీయ పార్టీలలా వ్యవహరిస్తూ జర్నలిజంలో రాజకీయాలు తెచ్చి విభజించి పాలిస్తున్నారని ఆరోపించారు. దీనిపై ముఖ్యమంత్రిని, మంత్రి పొంగులేటిని కలిసి మాట్లాడటం జరిగిందన్నారు. జర్నలిస్టులకు రైలు, మెట్రో రైలులో కూడా ఉచిత ప్రయాణ సదుపాయం కల్పించాలని డిమాండ్ చేశామని తెలిపారు. అలాగే విద్య, వైద్యం విషయంలో సహకారం అందించాలని కోరారు. అర్హులైన ప్రతి జర్నలిస్టుకు గుర్తింపు అక్రిడేషన్ కార్డు ఇవ్వాలన్నారు.

### తీగ లాగుతాం.. డొంక కదిలిస్తాం..

### టిడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు కేపీ

కొంతమంది అధికారులు అంతా రూల్స్ ప్రకారమే వెళ తున్నామని బిల్డప్పులు ఇస్తున్నారు.. కానీ చదువురాని వాళ్లకు కూడా గుర్తింపు కార్డులు జారీ చేశారనీ, కానీ దశాబ్దాలుగా జర్నలిస్టులుగా పని చేస్తున్న వారిని మాత్రం పక్కన పెట్టారన్నారు. దీనిని వదిలిపెట్టేది లేదు.. తీగలాగితే డొంక కదిలిస్తాం.. అని టిడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు జర్నలిస్ట్ కేపీ అన్నారు. జర్నలిస్టులకు జరుగుతున్న అన్యాయాలపై ఆయన తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. అక్రిడేషన్ గుర్తింపు కార్డుల విషయంలో ఇంత దారుణాన్ని ఇప్పటిదాకా చూడలేదని, జర్నలిస్టులను పనిగట్టుకొని కొందరు వెంటాడుతూ వేధిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అర్హత లేని వారికి ఎంతమందికి అక్రిడేషన్ కార్డులు ఇచ్చారు ఆ జాబితా తమ వద్ద ఉన్నాయని త్వరలోనే అక్రిడేషన్ ప్రక్రియ పూర్తయ్యాక అన్ని వివరాలు బయటపెడతామని హెచ్చరించారు. దీనిపై కలిసికట్టుగా పోరాటం చేయాల్సిన అవసరం ఉందన్నారు. సుద్దపూసల వ్యవహరిస్తున్న అధికారుల బండారాన్ని త్వరలోనే బయటపెడతామని హెచ్చరించారు. నిరంతరం వార్తల ద్వారా ప్రజల్లో ఉండి సేవలు అందిస్తూ, నాయకులకు ప్రచారం కల్పించే జర్నలిస్టుల పట్ల ఇలా వ్యవహరించడం సరికాదని పేర్కొన్నారు. చాలామంది జర్నలిస్టులను కార్డులు ఇవ్వకుండా వేధిస్తున్న ఈ తీరుపై పోరాటానికి సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. కనీస అవగాహన లేని, అక్షరం ముక్క రాయలేని జర్నలిస్టులకు కార్డులు ఇచ్చారు.. ఇంగ్లీషు రాయడం చేతకాని జర్నలిస్టులకు ఆంగ్ల పత్రికల్లో కార్డులు ఇచ్చారు.. ఫీల్డ్ కు సంబంధం లేని వారికి కూడా కార్డులు ఇచ్చారని, కానీ దశాబ్దాలుగా అంకితభావంతో సేవలు అందిస్తున్న జర్నలిస్టులను విస్మరించారని ఆవేదన వ్యక్తం చేశారు. దీనిపై పోరాడి హక్కులను సాధించుకుంటామని ఈ సందర్భంగా వెల్లడించారు.

### జర్నలిస్టును గుర్తించలేని ప్రభుత్వం సిగ్గుపడాలి..

### టియుడబ్ల్యూఎఫ్ జిల్లా అధ్యక్షుడు గణేష్

సమాజానికి సేవలు అందిస్తున్న జర్నలిస్టులను గుర్తించలేని ప్రభుత్వం సిగ్గుపడాలని రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు గణేష్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గుర్తింపు కార్డుల ప్రక్రియలో పూర్తిస్థాయిలో పక్షపాత ధోరణి కొనసాగుతుందని ఆయన పేర్కొన్నారు. దీనిపై ప్రజాస్వామ్య యుతంగా పోరాటం చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఎన్నికల ముందు కాంగ్రెస్ ప్రభుత్వం జర్నలిస్టులకు ఇచ్చిన హామీలను చూసి వారి తరపున ప్రచారం చేసి గెలిపిస్తే గెలిచాక జర్నలిస్టులను పూర్తిగా పక్కన పెట్టారని ఆగ్రహం వ్యక్తం చేశారు. జర్నలిస్టులకు గుర్తింపు కార్డులు ఇవ్వడం, వైద్య సదుపాయం కల్పించడం, జర్నలిస్టుల పిల్లలకు కార్పొరేట్ పాఠశాలల్లో ఉచిత విద్య లక్ష్యంగా ఈ పోరాటం కొనసాగుతుందని వెల్లడించారు. సూర్య దినపత్రికను అదేవిధంగా మరికొన్ని దినపత్రికలను కక్షపూరిత ధోరణిలో పక్కన పెట్టారని ఇదంతా యూనియన్ల రాజకీయమని అన్నారు. ప్రెస్ అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి కక్షపూరిత రాజకీయాలు చేస్తున్నారని ఆరోపించారు. దీనివల్ల ప్రభుత్వం అప్రతిష్ట పాలవుతుందని ఎల్లప్పుడూ ప్రెస్ అకాడమీ చైర్మన్ గా శ్రీనివాస్ రెడ్డి ఉండడని అవకాశం మాకు కూడా వచ్చినప్పుడు తడాఖా చూపిస్తామని హెచ్చరించారు. ఇంతకు మునుపు ఎప్పుడూ ఇలాంటి పరిస్థితి చూడలేదు అన్నారు. హైదరాబాదులో ఈ నెల 15వ తేదీన జరిగే ధర్నాకు జిల్లా నలుమూలల నుంచి జర్నలిస్టులు పెద్ద ఎత్తున తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లాలోని ఆయా ప్రాంతాల జర్నలిస్టులు రఘు, నరేష్, గోపాల్, బుచ్చన్న, యాదగిరి, జగన్, నరసింహ, సురేంద్ర, శంకర్, కస్తూరి రంగనాథ్, ఎలక్ట్రానిక్ మీడియా షాద్ నగర్ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్, ప్రధాన కార్యదర్శి సాయినాథ్ రెడ్డి, సాయినాథ్ రెడ్డి, రాకేష్, కృష్ణ, ధరశీపాల్, శివ కుమార్, నరేందర్ గౌడ్, రామకృష్ణ, శ్రీకాంత్, ఆవుల రమేష్, శంకర్, చంద్రశేఖర్ గౌడ్, షకీల్, రియాజ్, ఖాలేద్ శ్యామ్ కుమార్, బూర్గుల రమేష్, మంచలం రమేష్, బండి గోపాల్, సత్యనారాయణ, రవి, రాజు రాజు నాయక్ తదితరులు పాల్గొన్నారు..

## రెసిడెన్షియల్ పాఠశాలలో నీటి సమస్యపై స్పందించిన ఎమ్మెల్యే రోషన్ కుమార్



ఏలూరు జిల్లా,చింతలపూడి ,జులై 13 యుద్ధ ప్రాతిపదికపై చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించిన రోషన్ప్రజాజీవనం నకు ఆటంకం కలిగించే వారిపై చర్యలకు ఉపక్రమించాలని అధికారులను ఆదేశించిన ఎమ్మెల్యే చింతలపూడి మండలం నాగిరెడ్డి గూడెం గ్రామంలోని ఏపీ రెసిడెన్షియల్ బాలికల ఉన్నత పాఠశాల లో నీటి సమస్య నెలకొందన్న సమాచారం తెలుసుకున్న చింతలపూడి శాసనసభ్యులు శ్రీ సొంగా రోషన్ కుమార్ తక్షణం స్పందించారు.లిగతంలో ఎన్నడూ లేని ఈ సమస్య ఎందుకు తలెత్తిందనే విషయంపై అధికారులతో మరియు స్థానిక నాయకులతో ఎమ్మెల్యే రోషన్ కుమార్ ఆరా తీశారు.కొంతమంది ఆకతాయిలు తరచూ నీటి సరఫరా చేసే గేటు వాల్స్ తమ ఇష్టానుసారంగా తిప్పుకొని రెసిడెన్షియల్ పాఠశాలకు వెళ్లాల్సిన నీటిని మళ్లించడం కారణంగా సమయపాలనలో వ్యత్యాసం రావడంతో నీటి సరఫరా సక్రమంగా జరగడం లేదని అధికారులు ఎమ్మెల్యే కు వివరించారు.దాంతో స్థానిక శాసనసభ్యులు రోషన్ కుమార్ పోలీస్ అధికారులకు ఈ విషయంపై ఆ ప్రాంతంలో పర్యటించి, విచారణ జరిపి మరోసారి ఇలాంటి పరిస్థితులు ఉత్పన్నం కాకుండా చర్యలు తీసుకోవాలని పోలీస్ అధికారులు ఆదేశించారు. .మున్సిపల్ అధికారులు తక్షణం పాఠశాల విద్యార్థులకు నేటి సరఫరా లో ఎలాంటి అంతరాయం కలగకుండా ప్రత్యామ్నాయ ఏర్పాటు చేయాలని, సమస్యను శాశ్వతంగా పరిష్కరించాలని ఎమ్మెల్యే రోషన్ కుమార్ ఆదేశించారు.

## కరెంట్ బిల్లులు ఆన్లైన్లోనే చెల్లించండి:- విద్యుత్ శాఖ ఏ.ఈ



కర్నూలు జిల్లా కౌతాళం మండలం జులై 13 విద్యుత్ బిల్లుల చెల్లింపులను పూర్తిగా డిజిటల్ విధానంలోకి తీసుకురావాలని ఏపీఎస్పీడీసీఎల్ లక్ష్యంగా పెట్టుకున్నట్లు కౌతాళం విద్యుత్ శాఖ సహాయ ఇంజనీర్ (ఏఈ) నర్సన్న తెలిపారు. ఈ మేరకు మండల ప్రజలు విద్యుత్ బిల్లులను అధికారిక యాప్ లేదా వెబ్‌సైట్ ద్వారా ఆన్‌లైన్‌లోనే చెల్లించాలని ఆయన సూచించారు.ఇప్పటికే ఈఆర్‌వో కార్యాలయాల్లో ఆన్‌లైన్ చెల్లింపులకే ప్రాధాన్యం కల్పిస్తున్నామని, దశలవారీగా నగదు వసూళ్ల కేంద్రాలను మూసివేసే ప్రక్రియ చేపట్టనున్నట్లు తెలిపారు. వినియోగదారులు డిజిటల్ చెల్లింపుల ద్వారా సమయాన్ని ఆదా చేసుకోవడంతో పాటు, పారదర్శకమైన సేవలను పొందవచ్చున్నారు.విద్యుత్ వినియోగదారులు అధికారిక యాప్ లేదా వెబ్‌సైట్‌ను మాత్రమే ఉపయోగించి బిల్లులు చెల్లించాలని, ఇతర అనధికారిక యాప్‌లు లేదా వ్యక్తుల ద్వారా చెల్లింపులు చేయవద్దని ఏఈ నర్సన్న విజ్ఞప్తి చేశారు.

## కామవరపు కోట మండలం తడికలపూడి గ్రామంలో డెంగ్యూ వ్యతిరేక మహోత్సవాల కార్యక్రమం




ఏలూరు జిల్లా,తడికలపూడి ,జులై 13 ఏలూరు జిల్లా కామవరపుకోట మండలం తడికలపూడి గ్రామంలో డెంగ్యూ వ్యతిరేక మాసోత్సవాలు కార్యక్రమంలో భాగంగా తనికెలపూడి ప్రాథమిక ఆరోగ్య కేంద్రమునందు డెంగ్యూ పై అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. అనంతరం గ్రామంలో డెంగ్యూ ర్యాలీ పై సెంటర్ నందు డెంగ్యూ ప్రతిజ్ఞ నిర్వహించారు మన ఇంటి పరిసరాల చుట్టూ నీటి నిల్వలు ఉండకుండా ప్లాస్టిక్ డబ్బాలు ఖాళీ కుండలు మనం తాగి పడేసిన కాళీ కొబ్బరి చిప్పలలో మన ఇళ్ల చుట్టుపక్కల ఉన్న డ్రైనేజీలలో ఖాళీ టైర్స్ లో నీటి నిలబడి ఏర్పడితే వాటిలో దోమలు గుడ్లు పెట్టి అవి సంతాన ఉత్పత్తి చెందుతాయి అవి దోమలుగా ఏర్పడి మనుషులను కొట్టడం వలన మనిషి డెంగ్యూ మలేరియా లాంటి వ్యాధులు బారిన పడి అనారోగ్య పాలు అవుతాడు అందుకనే ముందుగా మన ఇంటి పరీక్షలు పరిశుభ్రంగా ఉంచుకొని ఎలాంటి ఊరికి నీటి నిలువలు ఉండకుండా చూసుకోవాలి ఎప్పటికప్పుడు మన ఇంటి వద్ద ఉన్న నీటి కుండీలను పరిశుభ్రం చేసుకోవాలి మన చుట్టూ నీరు నిలువున్నచోట బీచింగు ఫినాయిల్ లాంటిది. చల్లుతూ ఉంటే దోమలు ఉండవు ఎవరికైనా జ్వరం వచ్చిన ఎమ్మటనే అశ్రద్ధ చేయకుండా దగ్గర్లో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వెళ్లి రక్త పరీక్షలు లాంటివి చేయించుకోవాలి అని గ్రామంలో డెంగ్యూ వ్యాధిపై ర్యాలీ నిర్వహిస్తూ ప్రజలకు అవగాహన కల్పించడం జరిగింది. ఈ రోజు తడికలపూడి గ్రామంలో ఈ కార్యక్రమంలో తడికలపూడి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య అధికారిని సిహెచ్ వి ఎస్ సుమ డాక్టర్ ఎస్.కె బిబి జాన్ సబ్ యూనిట్ ఆఫీసర్ ప్రసాద్ ఏఎన్ఎంలు ఆశా వర్కర్లు ఈ కార్యక్రమంలో పాల్గొని ప్రజలకు అవగాహన కల్పించడం జరిగింది.



## జంగారెడ్డిగూడెం మండల పార్టీ సెక్రటరీ బుస సత్యనారాయణ నీ పరామర్శించిన ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి



ఏలూరు జిల్లా ,జంగారెడ్డిగూడెం ,జులై 13 (ఆర్టిఐ ఎక్స్ప్రెస్ న్యూస్ )జంగారెడ్డిగూడెం మండల పార్టీ సెక్రెటరీ బూస సత్యనారాయణ హార్ట్ ఆపరేషన్ చేయించుకుని గురువాయిగూడెంలో తన నివాసం దగ్గర విశ్రాంతి తీసుకుంటున్న సత్యనారాయణను పరామర్శించిన ఏలూరు జిల్లా టిడిపి అధ్యక్షులు ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి తో పాటు కూటమి నాయకులుపాల్గొనడం జరిగింది .

## కౌతాళంలో నీటి ఎద్దడి నివారణకు యుద్ధప్రాతిపదికన బోర్ల మరమ్మతులు.



కర్నూలు జిల్లా కౌతాళం మండలం జూలై 13 కౌతాళం మండలంలో పెరుగుతున్న నీటి తీవ్రత, భూగర్భ జలాల తగ్గుదల కారణంగా పలు గ్రామాల్లో తాగునీటి కొరత నెలకొన్న నేపథ్యంలో పంచాయతీ కార్యదర్శి, ఆర్డబ్ల్యూఎస్ అధికారులు సంయుక్తంగా చర్యలు చేపట్టారు. గ్రామ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా నిలిచిపోయిన బోరు మోటార్లు, పైపులైన్లు, పంపు సెట్లను గుర్తించి యుద్ధప్రాతిపదికన మరమ్మత్తు పనులు నిర్వహిస్తున్నారు.సోమవారం కౌతాళం గ్రామంలో సాంకేతిక సిబ్బంది క్షేత్రస్థాయిలో పనిచేస్తూ బోరు మోటార్‌ను విప్పి అవసరమైన మరమ్మత్తులు చేపట్టారు. మండుతున్న ఎండలను లెక్కచేయకుండా సిబ్బంది నిరంతరం శ్రమిస్తూ తాగునీటి సరఫరా పునరుద్ధరణకు కృషి చేస్తున్నారు నీటి కొరత కారణంగా ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న వేళ, అధికార యంత్రాంగం సమన్వయంతో చేపడుతున్న ఈ చర్యలు తాత్కాలిక ఉపశమనాన్ని కలిగిస్తున్నాయి.ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ, గ్రామాల్లో ఎక్కడైనా తాగునీటి సమస్య తలెత్తిన వెంటనే సమాచారం అందించాలని, అవసరమైన చోట అదనపు బోర్లు, ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరా వంటి ప్రత్యామ్నాయ ఏర్పాట్లు కూడా చేపడతామని తెలిపారు. ప్రజల సహకారంతో నీటి వృథాను నివారించి, అందరికీ సమానంగా తాగునీరు అందేలా చర్యలు కొనసాగుతాయని వెల్లడించారు.

## దివంగత నాయకులు ఏలూరు మాజీ ఎమ్మెల్యే బడేటి బుజ్జి 62వ జయంతి సందర్భంగా సాన సతీష్ బాబు ఆధ్వర్యంలో పలు కార్యక్రమాలు జరిగినవి .



ఏలూరు జిల్లా ,ఏలూరు ,జులై 13)దివంగత నాయకులు ఏలూరు మాజీ ఎమ్మెల్యే బడేటి బుజ్జి 62వ జయంతి సందర్భంగా రాజ్యసభ సభ్యులు సానా సతీష్ బాబు ఫౌండేషన్ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు ఉచిత నేత్ర వైద్య శిబిర్నవందల మందికి ఉచిత నేత్ర పరీక్షలు అవసరమైన వారికి కళ్లజోళ్ల పంపిణీ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా పాల్గొన్న ఏలూరు జిల్లా తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షులు ఏలూరు శాసనసభ్యులు శ్రీ బడేటి రాధాకృష్ణయ్య చంటి పాల్గొనగా ఆర్గనైజర్ మార్గాని చంద్రకిరణ్, మెంబర్స్ రాజనాల సాయికిరణ్,పిలుపుమేరకు, మాజీ కార్పొరేటర్ మారం అను అన్న షేక్ జావీద్ అన్న,ఆర్.పి.ఐ అంబేద్కర్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మత్తే బాబి, పలువురు తెలుగుదేశం పార్టీ నాయకులుతో కలిసి హాజరవడం జరిగింది,అనంతరం బడేటి బుజ్జి జయంతి పురస్కరించుకొని కేక్ కటింగ్ నిర్వహించారు.

## 1986 -1987 విద్యార్థులు విద్యార్థినీలు ఎస్ ఎస్ సి .బ్యాచ్ వారు అపూర్వ కలయకులు జరిగినవి



. ఏలూరు జిల్లా ,పెదపాడు ,జులై 13 (ఏలూరు జిల్లా పెదపాడు మండలం వసంతవాడ గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1986-1987 సంవత్సరంలో ఎస్. ఎస్. సి . బ్యాచ్ పూర్వ విద్యార్థుల



ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమము వసంతవాడ గ్రామంలో జిల్లా పరిషత్ హై స్కూల్లో ఈ కార్యక్రమము జరిగినది. ఆ సంవత్సరంలో మాకు విద్యను అందించిన గురువులకు సన్మాన కార్యక్రమము ఒకరినొకరు పరిచయ కార్యక్రమం మరియు కుటుంబ సమేతంగా సన్మానాలు కార్యక్రమం చివరి దశలో డాన్స్ ఈవెంట్ ప్రోగ్రాలు జరుపుకోవడం జరిగినది .గొట్టేటి స్టాలిన్ అను నేను ఆ సంవత్సరం చదివిన బ్యాచిలు ఉండటం వలన ఈ కార్యక్రమమునకు కుటుంబ సమేతంగా హాజరవ్వడం జరిగినది.

## జలహారతి పథకం కింద కాలువలో ఉన్న పూడికను తీసి కాల్వపైన రోడు వేయండి.



కర్నూలు జిల్లా కౌతాల మండలం )కౌతలం,13/07/2026.గౌరవనీయ టిప్పు సుల్తాన్ గారికి కౌతలం మండలం.విషయం:2వా అడిషనల్ అదనపు కాలువ రోడ్డుకు మరమ్మతులు చేయాలని విజ్ఞప్తి.ఈ రోడ్డును పునఃసర్వే చేయాలని కౌతలం మండలంలోని హల్వి సెక్షన్‌లో (దేవదానం ఫార్మ్ నుండి హంపన్న ఫార్మ్ వరకు) 2వా పొడవున్న అదనపు కాలువ రోడ్డు ఉంది.ప్రస్తుతం, ఈ రోడ్డు గుంతలతో నిండిపోయి, ఎద్దుల బండ్లు, మోటార్‌బైక్‌లు మరియు ట్రాక్టర్లు వెళ్లడానికి వీలు లేకుండా పోయింది. వర్షాకాలం ప్రారంభమైనప్పుడు, ఈ రోడ్డుపై నీరు నిలిచిపోయి బురదమయంగా మారి, నడవడానికి వీలు లేకుండా పోతుంది. అందువల్ల, రైతులు తమ పొలం పనులలో ఎలాంటి ఆటంకాలు ఎదుర్కోకుండా ఉండేందుకు, ఈ రోడ్డుకు వీలైనంత త్వరగా మరమ్మతులు చేసి, కాలువలను ఏర్పాటు చేయాలని అక్కడ పొలాలు చేస్తే రైతులు విజ్ఞప్తి చేసారు మరో విషయం ఏమిటంటే, రోడ్డు వెంబడి పొలాలు ఉన్న రైతులు ఎటువంటి అసౌకర్యానికి గురికాకుండా ఉండేందుకు, వారి పొలాలను తిరిగి సర్వే చేయించి, కొలత రాళ్లను ఏర్పాటు చేయాలని మేము కోరుకుంటున్నాము. (ఈ రోడ్డు కొలతలు తీసుకోవడం అధికారుల బాధ్యత). అని రైతులు తెలిపారు ఈ రోడ్డు కారణంగా 2 ఎద్దులు మరణించాయి అని రైతులలు తెలియజేసారు అంజనయ్య,ఎం. వీరేష్, లింగన్న ,సుధాకర్

## జాతీయ తైక్వాండో పోటీల్లో కృష్ణవేణి స్కూల్ విద్యార్థికి స్వర్ణ పతకం





అనంతపురం/గుత్తి,జూలై 13 తమిళనాడు రాష్ట్రం సేలంలోని మహాత్మాగాంధీ ఇండోర్ స్టేడియంలో ఇటీవల (జూన్ 26 నుండి 28 వరకు) జరిగిన 14వ నేషనల్ ఓపెన్ తైక్వాండో ఛాంపియన్‌షిప్‌లో అనంతపురం జిల్లా పామిడికి చెందిన కృష్ణవేణి ఇంగ్లీష్ మీడియం స్కూల్ విద్యార్థి అద్భుత ప్రతిభ కనబరిచాడు.తైక్వాండో ఫెడరేషన్ ఆఫ్ ఇండియా,ఇండియన్ ఒలింపిక్ అసోసియేషన్ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ పోటీలలో,పాఠశాలలో 4వ తరగతి చదువుతున్న తలారి సత్యబ్రూస్లీ సబ్ జూనియర్ బాయ్స్ అండర్-16 కేజీల విభాగంలో ప్రథమ స్థానంలో నిలిచి బంగారు పతకాన్ని కైవసం చేసుకున్నాడు.జాతీయ స్థాయిలో ప్రతిభ చాటిన విద్యార్థి సత్యబ్రూస్లీని పాఠశాల కరస్పాండెంట్ ఆర్. అనురాధ రెడ్డి,ఇన్‌ఛార్జ్ శశికళ ప్రత్యేకంగా అభినందించారు.ఈ సందర్భంగా కరస్పాండెంట్ అనురాధ రెడ్డి మాట్లాడుతూ..పామిడి మండలంలోనే తమ పాఠశాలలో విద్యార్థులకు చదువుతో పాటు తైక్వాండో,యోగా,గేమ్స్ అండ్ స్పోర్ట్స్‌లో ప్రత్యేక శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు.పిల్లల సర్వతోముఖాభివృద్ధికి విద్యతో పాటు క్రీడలు కూడా ఎంతో అవసరమని ఆమె పేర్కొన్నారు.ఈ అభినందన కార్యక్రమంలో తైక్వాండో కోచ్ తులసిరామ్,పిఈటీ మల్లికార్జున,మరియు పాఠశాల ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

# ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర సమాచార హక్కు కమిషనర్లు రక్షకులా..భక్షకులా..!

**--ఎలాంటి ఆధారాలు లేకుండా సహా ధరకాస్తుదారులపై నిషేధాలు**

**--రాష్ట్ర సమాచార హక్కు కమిషనర్లు ఏక పక్ష విధానాన్ని ఖండిస్తున్నా దరఖాస్తుదారులు**




అమరావతి :ఎంతో మంది పోరాటఫలితంగా అవినీతి అక్రమార్కుల పాలిట బ్రహ్మాస్త్రం,సామాన్యుడి చేతిలో పాశుపతాస్త్రం ఐన సమాచారహక్కు చట్టం ఏర్పాటు అయింది .అలాంటి చట్టాన్ని పరిరక్షించి ఎవ్వరి రికమండేషన్ లేకుండా ప్రభుత్వ కార్యాలయాల్లో సామాన్యుడు కి తక్కువ ఖర్చుతో సకాలం లో సంపూర్ణ0గా సమాచారాన్ని ఇప్పించాల్సిన ప్రస్తుత ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర సమాచార హక్కు కమిషనర్లు అవినీతి అక్రమార్కులైన ప్రభుత్వ అధికారులకు వంతపాడుతూ వారు చెప్పింది వేదంగా విని దేశం లో ఎక్కడ లేని కొత్త సంప్రదాయాన్ని ఇటీవల కాలం లో ఆంధ్ర ప్రదేశ్ లో సమాచార హక్కు ధరకాస్తుదారులపై ఉక్కుపాదం మోపడం విచారకరం అని రాష్ట్రం లో పలువురు సమాచార దరఖాస్తుదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు ..ఇటీవల కాలం లో వరుసగా పలువురు సహా ధరకాస్తుదారులపై రాష్ట్ర సమాచార హక్కు కమిషనర్లు ఏకపక్షంగా ఆదేశాలు ఇస్తూ వారికీ సమాచారం ఇవ్వాల్సిన పనిలేదు ...వారిపై పోలీస్ కేసులు నమోదు చేయండి ..వారు దరఖాస్తులు పెట్టకుండా బ్లాక్ చేయండి అని సమాచార హక్కు చట్టం లో లేని నిబంధనలు సృష్టించి సహా దరఖాస్తుదారులు ను భయభ్రాంతులకు గురి చేస్తూ వ్రాతపూర్వక ఆదేశాలు ఇవ్వడం ఏమిటి అని పలువురు సహా ధరకాస్తుదారులు విచారం వ్యక్తం చేస్తున్నారు ..ఒకవైపు రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్ర బాబు నాయుడు ప్రతి సభలో ..ప్రతి సందర్భం లో అవినీతి అక్రమాలు చేసే అధికారులను ప్రజల ముందర నిలబెట్టి వారి అక్రమాలను బయటపెడుతూ తాటతీస్తా ..తోక కట్ చేస్తా ఇంకోసారి ప్రజల నుంచి పిర్యాదులు వచ్చాయి అంటే నీమీద కఠిన చర్యలు తీసుకొంటాను అని ఆగ్రహావేశాలు వ్యక్తం చేస్తూ వారికీ చెమటలు పట్టిస్తుంటే ...అవినీతి అక్రమాలు అడ్డుకోవాల్సిన ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర సమాచార హక్కు కమిషనర్లు మాత్రం తమ దగ్గరకు వచ్చిన ధరకాస్తులపై విచారణ చేసి సకాలం లో సంపూర్ణంగా సమాచారం ఇవ్వని అవినీతి అధికారులు పై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకొని సహా ధరఖాస్తుదారులు కు అండగా ఉండాల్సిశీది పోయి తమ విధులు ,బాధ్యతలు మరిచిపోయి అవినీతి అధికారులతో అంటకాగి వారి నుంచి భారీ స్థాయిలో ముడుపులు తీసుకొని వారికీ వత్తాసు పలుకుతూ వారిమీద ఎక్కడ లేని ప్రేమ చూపిస్తూ ధరకాస్తుదారుల ముందరే ఎలాంటి విచారణ లేకుండా అవినీతి అధికారులు చెప్పిందే తడువుగా వారి నుంచి ధరకాస్తుదారులపై రిటన్ కంప్లియెంట్ లు తీసుకొని సహధరఖాస్తు దారులు పై నిషేధాలు విధించడం వారిపై కేసులు నమోదు చేయించడం దుర్మార్గం ఎంత వరకు న్యాయం అని సహా ధరకాస్తుదారులు వాపోతున్నారు ..అధికారపార్టీ కి కొమ్ముకాసే పత్రికల్లో ముఖ్య0గా గతంలో సమాచార హక్కు చట్టాన్ని భుజాన వేసుకొని ప్రజల్లో కి తీసుకెళ్లి మేము సహా చట్టానికి వారసులం అని చెప్పుకొంటున్న ప్రతికలో మెయిన్ పేజీలో బ్యానర్ ఐటం గా పెడుతూ సహా ధరఖాస్తుదారులపై తప్పుడు కధనాలు వండి వారిస్తు సమాచార కమిషనర్లు శునకానందం పొందుతున్నారు అని సహా దరఖాస్తుదారులు ఆక్రోశం వెళ్ళబుస్తున్నారు ..ఇటీవల సహా ధరఖాస్తుదారులపై సమాచార హక్కు కమిషన్ తీసుకొన్న చర్యలు పరిశీలించితే ఒక ధరఖాస్తుదారుడుపై ఒక మహిళా ఇచ్చిన పిర్యాదు పై ఆగమేఘాల మీద ఎలాంటి విచారణ లేకుండా ఏకపక్షంగా సహా ధరఖాస్థుదారుడు పై నిషేధం ఆర్డర్ ఇచ్చి ఆ ధరకాస్తుదారుడిపై డీజీపీ కేసు నమోదు ఆదేశాలు ఇచ్చివున్నారు .. ..ఇంకో ధరఖాస్తుదారుడు పై ఒక అవినీతి అధికారి ఇచ్చి ఫిర్యాదుపై ఎలాంటి విచారణ లేకుండా నిషేధం ఆర్డర్ ఇచ్చారు ..అధికారి ఇచ్చిన ఫిర్యాదును పరిశీలించితే ఆ ధరఖాస్తుదారుడు గతం లో ఐప్యాక్ లో పని చేసాడు అని అతను నక్సలైట్ అని మాజీ యం ఎల్ ఏ తో నిరంతరం తగువులాడుతాడు అని ఇలా తమకు నచ్చిన రకరకాలు కధనాలు అల్లి అవినీతి అధికారి పిర్యాదు ఇస్తానే సహా చట్టంకు సంబంధం లేని నిబంధనలు పెట్టి అతన్ని నిషేధించారు.. ఇంకో అతన్ని సహా దరఖాస్తు లు పెట్టి కమిషన్ దగ్గర విచారణకు హాజరు కాలేదు అని అతను ఒకే పార్మెంట్ లో ప్రభుత్వ కార్యాలయాలకు దరఖాస్తులు పెట్టాడు అని అతన్ని బ్లాక్ చేసారు ...ఇలా రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 15 మంది సహా దరఖాస్తు ధారులపై అకారణంగా నిషేధం విధించి సహా ధరకాస్తుదారులపై కక్షతీర్చుకొన్నారు అని ధరకాస్తుదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు ..సహా దరఖాస్తుదారుడు చట్టాన్ని అడ్డుపెట్టుకొని ఏదైనా తప్పుడు పనులు చేస్తే అందుకు నష్టపోయిన బాధితులు చట్ట ప్రకారం సాక్షాధారాలతో స్టేషన్ లో పిర్యాదులు ఇస్తారు .దానిపై పోలీసులు విచారించి చట్టప్రకారం చర్యలు తీసుకొంటారు .. కానీ ఆంధ్ర ప్రదేశ్ సమాచార కమిషనర్లు మాత్రం పోలీస్లు పాత్రా పోషించి సహా ధరఖాస్తుదారులపై ఏకపక్షంగా ఉక్కు పాద0 మోపుతున్నారు కానీ సకాలం లో సమాచారం ఇవ్వకుండా మానసికంగా ఆర్ధికంగా ఇబ్బందులు పెడుతున్న అవినీతి అధికారులపై మాత్రం ఎలాంటి చర్యలు లేవు అని దరఖాస్తుదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు..గతం ఎప్పుడు రాష్ట్ర సమాచార హక్కు కమిషనర్లు ఎవ్వరు ఇలా వ్యవహరించలేదు ..ప్రస్తుత రాష్ట్ర సమాచార హక్కు కమిషనర్లు అవినీతి అధికారులను వెనకేసుకొస్తూ సహా ధరఖాస్తుదారులపై ఒంటి కాలి పై లేవడం ఏంది అని సహా దరఖాస్తుదారులు వాపోతున్నారు... అవినీతి అక్రమార్కుల నుంచి సమాచార ధరఖాస్తుదారులకు ప్రభుత్వం నుంచి రక్షణ కలిపించే విధంగా కేంద్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు వుమ్మడి ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రము ప్రభుత్వం స్పెషల్ చీఫ్ సెక్రెటరీ మినీ మ్యాతుస్ వీవఎశీ.చీశీ. 33086/=ు×ూ/+ూవీడూ=/2010 - 1 -- ఉ. 30.9.2010న జిల్లా కలెక్టర్ లకు జిల్లా ఎస్పీలకు మెమో జారీ చేసివున్నారు..ఈమెమో అమలు ఇచ్చేస్తున్నారా లేదా అనేది ఒక్క రోజుకూడా ప్రస్తుత సమాచార హక్కు కమిషనర్లు జిల్లా కలెక్టర్లు తో కానీ జిల్లా ఎస్పీలతో కానీ రివ్యూ చేసిన దాఖలాలు లేవు అని సహా ధరకాస్తుదారులు చెబుతున్నారు ...సమాచార హక్కు చట్టాన్నీ పరిరక్షిస్తూ సహా ధరకాస్తుదారులకు రక్షణ కలిపించి సకాలంలో సంపూర్ణ0 గా సమాచారం ఇప్పించాల్సిన ప్రస్తుత రాష్ట్ర సమాచార హక్కు కమిషనర్లు అవినీతి అక్రమార్కులైన అధికారులతో కుమ్మకు ఐ సహా చట్టాన్ని సహా దరఖాస్తుదారులు ను ఇబ్బందులు పాలు చేసి గొంతునొక్కుతున్నారు అని సహా దరఖాస్తుదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు ..ప్రస్తుత సమాచార హక్కు కమిషనర్లు నెలకు లక్షలాది రూపాయలు నెల జీతాలు టిఎ డీఏ రూపం లో తీసుకొంటూ వారు సహా దరఖాస్తుదారుల పట్ల వారు వ్యవహరిస్తున్న తీరుచూస్తే వీరు సహా చట్టానికి రక్షకులా ? లేదా భక్షాకులా ? అనేది అర్ధం కావటం లేదు అని సహా ధరకాస్తుదారులు ఆక్రోశం వెలుబుస్తున్నారు ..ప్రస్తుత సమాచార హక్కు కమిషనర్లు సహా ధరఖాస్తుదారులపై వ్యవహరిస్తున్న తీరుపై రాష్ట్ర గవర్నరుకు రాష్ట్ర పతి కి పిర్యాదులు పంపివున్నారు అని తెలిసింది..ఉన్నత న్యాయస్థానాలను కూడా ఆశ్రయించేందుకు సమాయత్తమవుతున్నారు అని తెలిసింది ..ప్రస్తుత సమాచార హక్కు కమిషనర్లు సహా చట్టాన్ని సక్రమంగా పని చేయిస్తూ సహా ధరకాస్తుదారుల పట్ల వ్యవహరిస్తున్న తీరు మార్చుకొని సహా ధరఖాస్తుదారులకు అవినీతి అక్రమార్కుల నుంచి రక్షణ కల్పించి ప్రభుత్వ యంత్రంగం నుంచి సకాలంలో సంపూర్ణంగా సమాచారాన్ని ఇప్పించి రాష్ట్ర ప్రభుత్వం తమకు అప్పగించిన విధులు పట్ల బాధ్యతతో వ్యవహరిస్తున్నాము అని నిరూపించుకోవాల్సిన బాధ్యత వుంది అని దేశం లో అన్ని రాష్ట్రల సమాచార హక్కు కమిషన్ లకు ఆదర్శంగా పనిచేసి సహా దరఖాస్తుదారుల పక్షపాతిగా వ్యవహరించి మంచి పేరు తెచ్చుకోవాలని రాష్ట్ర వ్యాప్తంగా సహా దరఖాస్తుదారులు రాష్ట్ర సమాచార హక్కు కమిషన్ ను కోరుతున్నారు

## చిన్న యక్కలూరులో పంచాయతీ కార్యాలయం, విలేజ్ క్లినిక్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే జేసీ అష్మిత్ రెడ్డి





పెద్దపప్పూరు,(జూలై 13 ) : మండల పరిధిలోని చిన్న యక్కలూరు గ్రామంలో నూతనంగా నిర్మించిన గ్రామ పంచాయతీ కార్యాలయాన్ని,విలేజ్ క్లినిక్‌ను తాడిపత్రి నియోజకవర్గ శాసనసభ్యులు జేసీ అష్మిత్ రెడ్డి రిబ్బన్ కట్ చేసి ఘనంగా ప్రారంభించారు.కార్యక్రమం అనంతరం ఎమ్మెల్యే గ్రామ ప్రజలతో సమావేశమై వారి యోగక్షేమాలను,స్థానిక సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజలకు ప్రభుత్వ సేవలు,ప్రాథమిక వైద్యం మరింత చేరువ కావాలనే ఉద్దేశంతో ఈ కార్యాలయాలను అందుబాటులోకి తెచ్చినట్లు పేర్కొన్నారు.గ్రామాల అభివృద్ధికి,ప్రజల సమస్యల పరిష్కారానికి తాము ఎల్లప్పుడూ ముందుంటామని భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు,మరియు నాయకులు,గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## పెద్దవడుగూరులో వైఎస్సార్‌సీపీ నాయకుడిపై టీడీపీ శ్రేణుల దాడి అనాగరికం: మాజీ సమన్వయకర్త వి.ఆర్. రామిరెడ్డి



పెద్దవడుగూరు/తాడిపత్రి జూలై 13: ఇటీవల శనివారం నాడు టీడీపీ నాయకుల చేతిలో దాడికి గురై గాయపడిన పెద్దవడుగూరు మండలం వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకుడు గూడూరు సూర్యనారాయణ రెడ్డిని వైఎస్సార్‌సీపీ మాజీ సమన్వయకర్త వి.ఆర్.రామిరెడ్డి సోమవారం పరామర్శించారు.ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని,పార్టీ అన్ని విధాలా అండగా ఉంటుందని ధైర్యం చెప్పారు.అనంతరం వి.ఆర్.రామిరెడ్డి మీడియాతో మాట్లాడుతూ..70 ఏళ్లు పైబడిన నియోజకవర్గ స్థాయి వృద్ధ నాయకుడైన గూడూరు సూర్యనారాయణ రెడ్డిపై భౌతిక దాడులకు దిగడం అనాగరిక,అమానుష చర్య అని తీవ్రంగా ఖండించారు.ప్రస్తుత పరిస్థితులు చూస్తుంటే "కర్ర లేని వానిని గొర్రె కరిచినట్లు" చందంగా తయారయ్యాయని ఆయన ఎద్దేవా చేశారు.కర్ర పెత్తనంతో,భయాందోళనలు సృష్టించి పెద్దవడుగూరు మండలాన్ని చేజిక్కించుకోవాలనుకోవడం ఎండమావుల్లో నీళ్లు వెతికినట్లే అవుతుందని ప్రత్యర్థులను హెచ్చరించారు.వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ శాంతి,సహనం,అహింసా సిద్ధాంతాలతో ఆవిర్భవించిన ఏకైక అతిపెద్ద ప్రజా పార్టీ అని ఆయన గుర్తుచేశారు.భవిష్యత్తులో అదే శాంతియుత మార్గంలోనే ఇటువంటి శక్తులకు ప్రజలు సరైన గుణపాఠం చెబుతారని అన్నారు.ఇకపై ఇలాంటి దాడులు పునరావృతం కాకుండా పోలీస్ యంత్రాంగం కఠినంగా వ్యవహరించాలని,బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని వి.ఆర్.రామిరెడ్డి డిమాండ్ చేశారు.ఈ పరామర్శ కార్యక్రమంలో స్థానిక వైఎస్సార్‌సీపీ నాయకులు,కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## జి.ఓ. నెం. 396ను వెంటనే రద్దు చేయాలి డాక్యుమెంట్ రైటర్స్, స్టాంప్ వెండర్ల డిమాండ్



కందుకూరు జూలై 13 ఆరాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన జి.ఓ. నెం. 396 ద్వారా రిజిస్ట్రేషన్ శాఖ సేవలను ప్రైవేటీకరించి, ప్రైవేట్ సంస్థల ద్వారా నిర్వహించే విధానాన్ని అమలు చేయాలని నిర్ణయించింది. ఈ నిర్ణయం వల్ల సబ్-రిజిస్ట్రార్ కార్యాలయాలకు అనుబంధంగా పనిచేస్తున్న డాక్యుమెంట్ రైటర్లు, స్టాంప్ వెండర్లు మరియు ఈ వృత్తిపై ఆధారపడి జీవిస్తున్న వేలాది మంది తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు.ఈ జి.ఓ. అమలులోకి వస్తే రాష్ట్రవ్యాప్తంగా డాక్యుమెంట్ రైటర్లు, స్టాంప్ వెండర్లు మరియు ఈ రంగంపై ఆధారపడి జీవిస్తున్న సుమారు ఐదు లక్షల కుటుంబాల జీవనోపాధి ప్రమాదంలో పడే అవకాశం ఉందని వారు ఆవేదన వ్యక్తం చేశారు.ఈ నేపథ్యంలో ప్రభుత్వానికి తమ నిరసనను తెలియజేస్తూ కందుకూరు సబ్-రిజిస్ట్రార్ కార్యాలయం వద్ద సోమవారం పెన్‌డౌన్ నిరసన కార్యక్రమం చేపట్టామని తెలిపారు. జీవనోపాధిని కాపాడేందుకు ప్రభుత్వం వెంటనే జి.ఓ. నెం. 396ను రద్దు చేసి, డాక్యుమెంట్ రైటర్లు మరియు స్టాంప్ వెండర్ల ప్రయోజనాలను పరిరక్షించాలని వారు విజ్ఞప్తి చేశారు.అలాగే తమ సమస్యను ప్రజలకు, ప్రభుత్వానికి చేరవేయడంలో మీడియా ప్రతినిధులు సహకరించాలని డాక్యుమెంట్ రైటర్లు మరియు స్టాంప్ వెండర్లు కోరారు.

## స్నేహితుని పేరు మీద జ్ఞాపకార్థం వాటర్ ట్యాంక్ నిర్మించిన మిత్రబృందం.

వాటర్ ట్యాంక్ ప్రారంభోత్సవం చేసిన ఎంపీపీ సుంకర వెంకట రెడ్డి..





పోలవరం జులై 13 పోలవరం మండలం జగన్నాధపేట గ్రామంలోని పురాతన వినాయకుని ఆలయం వద్ద కృష్ణారావు పేట సొసైటీ మాజీ డైరెక్టర్ కీర్తిశేషులు కనకల వెంకట కన్నారావు జ్ఞాపకార్థం ఆయన స్నేహితుడు విప్పర్తి రంజిత్ కుమార్, మరియు మిత్ర బృందం సత్య సాయి మంచినీరు ట్యాంకును నిర్మించారు. తమ స్నేహితుడు కీర్తిశేషులు కనకల వెంకట కన్నారావు జన్మదినం సందర్భంగా సోమవారం నూతనంగా నిర్మించిన వాటర్ ట్యాంకు ప్రారంభోత్సవం కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగాపోలవరం ఎంపీపీ సుంకర వెంకట రెడ్డి పాల్గొని వాటర్ ట్యాంకు ను ప్రారంభించి మంచినీటిని విడుదల చేశారు. ఈ సందర్భంగా స్నేహితులు గ్రామస్తులు సమక్షంలో కన్నారావు బర్త్డే కేకును కట్ చేశారు.వేసవిలో ప్రజల దహనాన్ని తీర్చడానికి స్నేహితుడి జ్ఞాపకార్థం నిర్మించిన ఈ వాటర్ ట్యాంక్ ఆలయానికి వచ్చే వారికి, బాటచారులకు, గ్రామస్తులకు ఎంతగానో ఉపయోగపడుతుందని ఎంపీపీ సుంకర వెంకట రెడ్డి అన్నారు. స్నేహితుని పేరుమీద వాటర్ ట్యాంక్ నిర్మించిన విప్పర్తి రంజిత్ కుమార్, మరియు మిత్ర బృందంకు ఎంపీపీ, గ్రామస్తులు అభినందనలు తెలిపారు .ఈ కార్యక్రమంలో ఎంపీపీ సుంకర వెంకట రెడ్డి,విప్పర్తి రంజిత్ కుమార్,మజ్జి వాసు,రాజు,వెంకటేశ్వర రావు,మహిళలు తదితరులు పాల్గొన్నారు..


## పోలవరం రైతులు, ప్రజలు సమస్యలు పరిష్కరించాలని కోరుతూ సీఎం చంద్రబాబుకు వినతిపత్రం..

అందజేసిన పోలవరం మండల పార్టీ అధ్యక్షులు మంగిన కొండ




పోలవరం జులై 13 పోలవరం ప్రాజెక్టు సందర్శనకు విచ్చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడును సోమవారం ఏలూరు జిల్లా పోలవరం నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ట్రైకార్ చైర్మెన్ బొరగం శ్రీనివాసులు, పోలవరం మండల పార్టీ అధ్యక్షులు మంగిన కొండ మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించి ఘన స్వాగతం పలికారు.ఈ సందర్భంగా పోలవరం రైతులు, ప్రజలు సమస్యలు పరిష్కరించాలని కోరుతూ సీఎం చంద్రబాబుకు మండల పార్టీ అధ్యక్షులు మంగిన కొండ వినతిపత్రం అందజేశారు.పోలవరం గవర్నమెంట్ హాస్పటల్ నందు 100 పడకల ఆసుపత్రిగా చేస్తామని బిల్డింగ్ మొదలుపెట్టి సగంలో ఆపివేసినారు. హాస్పటల్ నిర్మాణము పూర్తిచేసి ప్రజలుకు అన్ని సౌఖర్యములు ఉండేలాగ డయాలసిస్, ఐ సి యూ ఏర్పాటు చెయ్యలని,పోలవరం గ్రామములో గోదావరి నీటిని శుద్ధిజలాలుగా చేసి పోలవరం గ్రామపంచాయితీ ప్రజలకు త్రాగునీరు ఇప్పించవలెనని, పోలవరం అఖండగోదావరి రింగ్బండ్ను సుందరీకరణ చేసి టూరిస్ట్ హబ్ గా తీర్చిదిద్దవలెనని, రైతులకు కృష్ణారావుపేట నుండి బాడవ పొలములకు పోవుటకు బాడవ రోడ్డును మెటల్ మరియు గ్రావెల్ రోడ్డుగా వేయాలని,కొత్తపట్టిసం గ్రామ చివర నుండి హుకుంపేట స్కూలుకు వెళ్ళేందుకు జిల్లా పరిషత్ రోడ్రు,గూటాల శివారు నుండి గోపవరం వరకు క్వారీ రబ్బీస్ గ్రావెల్ రోడ్డు వెయ్యవలెనని, గోదావరి వరదలు వచ్చినపుడు కడెమ్మస్లూయిస్ దగ్గర వర్షపు నీరు నిలిచిపోవడంతో రైతులు నష్టపోతున్నారని చిన్న మినిలిఫ్ట్ పంపును ఏర్పాటు నీరు గోదావరిలోకి తరలించే విధముగా ఏర్పాటు చేసి వేలాది ఎకరములు పంటలు నష్టపోకుండా తగిన ఏర్పాటు చెయ్యవలెనని, 2015 సం.రంలో మొదలుపెట్టిన పట్టిసం మిని ఎత్తిపోతల పథకం పోలవరం కన్నాపురం రోడ్డు వద్ద మొదలుపెట్టి ఆగిపోయిన స్కీమును తిరిగి పునరుద్ధరణ చెయ్యవలెనని. యీ స్కీము వల్ల సుమారు 2000 ఎకరముల ఆయకట్టుకు నీరు అందుతాదని, రైతులు ప్రజలు సమస్యలను వివరిస్తూ సమస్యలను పరిష్కరించేందుకుయుద్ధప్రాతిపదికన నిధులు మంజూరు చేసి తగు చర్యలు తీసుకోవాలని కోరుతూ సీఎం చంద్రబాబు నాయుడు కు వినతి పత్రం అందజేశారు. సమస్యలపై సీఎం చంద్రబాబు నాయుడు సానుకూలంగా స్పందించారని సమస్యల పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారని మండల పార్టీ అధ్యక్షులు మంగిన కొండ తెలిపారు..

## కల్వరి అగాపే చర్చిలో మంగళవారం అభిషేక అమావాస్య ఉపవాస ఆరాధన




మార్కాపురం జిల్లా స్టాఫర్ ఉప్పలపాటి రమేష్ జూలై 13-యర్రగొండపాలెం పట్టణంలోని తిరుమలగిరి కాలనీలో చర్లోతాండ వెళ్లే రహదారిపై ఉన్న కల్వరి అగాపే చర్చిలో మంగళవారం అభిషేక అమావాస్య ఉపవాస ఆరాధన నిర్వహించనున్నట్లు చర్చి ఫౌండర్ పాస్టర్ జి. ఇశ్రాయిల్ తెలిపారు.ఈ ప్రత్యేక ఆరాధనకు హైదరాబాద్‌కు చెందిన రెవరెండ్ ఆర్చ్‌బిషప్ ముఖ్య అతిథిగా హాజరుకానున్నారు. ఉదయం 9:30 గంటలకు ప్రారంభమయ్యే ఈ ఆరాధన మధ్యాహ్నం వరకు కొనసాగుతుంది. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కర్ణాటక, తమిళనాడు రాష్ట్రాల నుంచి స్వస్థత కోరుకునే భక్తులు, విశ్వాసులు పెద్ద సంఖ్యలో పాల్గొంటారని నిర్వాహకులు తెలిపారు.ఆధ్యాత్మిక సందేశాలు, ప్రత్యేక ప్రార్థనలు, స్వస్థత ఆరాధన, ఆశీర్వాద ప్రార్థనలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని విశ్వాసులు అధిక సంఖ్యలో పాల్గొనాలని ఫౌండర్ పాస్టర్ జి. ఇశ్రాయిల్ కోరారు. ప్రార్థన అనంతరం వచ్చిన వారందరికీ భోజన సదుపాయాలు ఏర్పాటు చేయబడినవి.

## ఈరోజు నరసాపురం జనసేన పార్టీ కార్యాలయంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్ మరియు నరసాపురం శాసనసభ్యులు శ్రీ బొమ్మిడి నాయకర్ పత్రికా సమావేశం నిర్వహించారు..



నరసాపురం జూలై 12ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఇటీవల యూట్యూబర్ రావణ తన "ప్రశ్న" యూట్యూబ్ ఛానల్ ద్వారా యువతను ప్రలోభపెట్టి నక్సలిజం వైపు తప్పుదోవ పట్టించేలా, మత విద్వేషాలను రెచ్చగొట్టేలా వీడియోలు చేశారని పేర్కొన్నారు. అలాగే ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి శ్రీ కొణిదెల పవన్ కళ్యాణ్ పై చేసిన ఆరోపణల నేపథ్యంలో యూపీఏ చట్టం కింద అతడిని అరెస్టు చేసి 14 రోజుల పాటు నెల్లూరు సెంట్రల్ జైలుకు రిమాండ్ చేసిన విషయాన్ని ప్రస్తావించారు.ఇలాంటి వ్యక్తికి వైఎస్సార్‌సీపీ నాయకులు మద్దతు ఇవ్వడం ద్వారా ప్రజలకు ఏ సందేశం ఇవ్వాలనుకుంటున్నారని ప్రశ్నించారు. గతంలో వైఎస్సార్‌సీపీ నాయకులు చేసిన విధ్వంసక పాలనకు ఆంధ్రప్రదేశ్ ప్రజలు తగిన



గుణపాఠం చెప్పి 11 స్థానాలకు పరిమితం చేశారని, రాబోయే స్థానిక సంస్థలు మరియు మున్సిపల్ ఎన్నికల్లో కూడా ప్రజలు మరింత స్పష్టమైన తీర్పు ఇస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ పట్టణ అధ్యక్షుడు కోటిపల్లి వెంకటేశ్వరరావు, జిల్లా మత్స్యకార సంఘాల అధ్యక్షులు మైల వసంతరావు, ఏఎంసీ వైస్ చైర్మన్ దేసినీడి గంగాధర్, మొగల్తూరు సొసైటీ అధ్యక్షులు నిప్పులేటి తారకరామారావు, గంట కృష్ణ వాతాడి రమేష్ , గన్నబతుల దుర్గాప్రసాద్ మరియు నియోజకవర్గ నాయకులు జనసైనికులు వీర మహిళ తదితరులు పాల్గొన్నారు.

## కోడి వ్యర్థాలతో పెంచుతున్నక్యాట్ ఫిష్, ఇతర చేపలను పెంపకం చేస్తున్న వ్యక్తుల పైన అధికారులు చర్యలు తీసుకోవాలి

పల్నాడు జిల్లా డీఆర్వ్ కు వినతిపత్రం అందజేసిన నాయకులు.



నరసరావుపేట: జులై-13 ప్రజా ఆరోగ్యాలను కాపాడవలసిన అధికారులు చోద్యం చూసే పరిస్థితి నెలకొని ఉందని, భారత ప్రభుత్వం నిషేధించిన 'క్యాట్ ఫిష్' పెంపకం చిలకలూరిపేట మండలంలోని బొప్పూడి శివార్లలో వ్యవసాయ భూములను తవ్వేసి సుమారు 8 భారీ చెరువులు ఏర్పాటు చేసి యధేచ్ఛగా ప్రమాదకరమైన క్యాట్ ఫిష్‌లను పెంచుతూన్నారు. అదేవిధంగా వినుకొండ పరిసర ప్రాంతాలతో పాటు మరి కొన్ని నియోజకవర్గాల్లో ఇదేవిధంగా జరుగుతుందని ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో భాగంగా సోమవారం పల్నాడు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో డిఆర్వో కె. అద్దెయ్యకు నాయకులు వినతి పత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ క్యాట్ ఫిష్ కు మేతగా కుళ్ళిన కోళ్లు, వ్యర్థాలు, జంతు కళేబరాలు పెడుతున్నారు.ఈ క్యాట్ ఫిష్ పెంపకం వల్ల జరిగే అనర్థాలను గుర్తించిన భారత ప్రభుత్వం దీనిపై ఎప్పుడో ఉక్కుపాదం మోపిందన్నారు. ఈ చేపలను తింటే మనుషులకు జీర్ణవ్యవస్థ పూర్తిగా నాశనమై, క్యాన్సర్ వంటి ప్రాణాంతక వ్యాధుల బారిన పడే ప్రమాదమని ఆరోగ్యశాఖ నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఇతర చేపలకు కూడా ఇదే విధమైన ఆహారం పెడుతున్నారు. సంబంధిత శాఖ అధికారులు దృష్టి సారించి దీని వెనుకాల ఎవరున్నారో తగు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అనధికారికంగా తవ్విన చెరువులను పూడ్చివేసి ప్రజల ఆరోగ్యాలను అధికారులు కాపాడాలన్నారు. పల్నాడు జిల్లా మత్స్యశాఖ జెడి ప్రసాద్ కు డీఆర్వ్ ఆదేశాలు జారీ చేశారు. ఈ సమస్యను తక్షణమే పరిష్కారం అయ్యే విధంగా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ సీనియర్ నాయకులు ఉప్పలపాటి రంగయ్య(సిపిఐ)గిరిజన సమాఖ్య రాష్ట్ర సహాయ కార్యదర్శి బి. శ్రీను నాయక్ అన్నారు. పల్నాడు జిల్లా అఖిల భారత యువజన సమాఖ్య జిల్లా అధ్యక్షులు మహంకాళి సుబ్బారావు, జిల్లా కమిటీ సభ్యులు బి. రాంబాబు నాయక్ తో పాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.

## భోగాపురం ఎయిర్‌పోర్టులో స్థానిక డ్రైవర్లకే 100% ప్రత్యేక ప్రీపెయిడ్ ట్యాక్సీ స్టాండ్ ఏర్పాటు చేయాలి -- ఎమ్మెల్యే లోకం నాగ మాధవిను కలిసి స్థానిక డ్రైవర్ల వినతి

మా సొంత వాహనం -- మా సొంత ఉపాధి -- 100% స్థానికులకే ప్రత్యేక ప్రీపెయిడ్ ట్యాక్సీ స్టాండ్ మా హక్కు!



ప్రైవేట్ కంపెనీలపై ఆధారపడము...
100% స్థానికులకే ప్రత్యేక ప్రీపెయిడ్ ట్యాక్సీ స్టాండ్ కావాలి!

భోగాపురం జూలై 13 ()అంతర్జాతీయ విమానాశ్రయంలో స్థానిక ట్యాక్సీ డ్రైవర్లు మరియు ట్యాక్సీ వాహన యజమానులకు 100 శాతం ప్రత్యేక ప్రీపెయిడ్ ట్యాక్సీ స్టాండ్ ఏర్పాటు చేసి, ట్యాక్సీ సేవల నిర్వహణ హక్కులను పూర్తిగా స్థానికులకే కేటాయించాలని కోరుతూ భోగాపురం



మండలం మరియు పరిసర ప్రాంతాలకు చెందిన స్థానిక ట్యాక్సీ డ్రైవర్లు, ట్యాక్సీ యజమానులు ఎమ్మెల్యే లోకం నాగ మాధవి కలిసి వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా డ్రైవర్ల ప్రతినిధులు మాట్లాడుతూ, భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం ద్వారా స్థానికులకు ఉపాధి అవకాశాలు కల్పించాలనే ప్రభుత్వ లక్ష్యానికి అనుగుణంగా, విమానాశ్రయంలో ట్యాక్సీ సేవల నిర్వహణలో స్థానికులకే మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. ఎన్నో సంవత్సరాలుగా ట్యాక్సీ డ్రైవింగ్ వృత్తినే నమ్ముకుని జీవిస్తున్న వందలాది కుటుంబాల జీవనోపాధి ఈ నిర్ణయంపై ఆధారపడి ఉందని తెలిపారు. ప్రైవేట్ క్యాబ్ అగ్రిగేటర్ సంస్థలపై ఆధారపడకుండా, తమ సొంత వాహనాలతో స్వయం ఉపాధిని కొనసాగించేందుకు భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయంలో 100 శాతం స్థానికులకే ప్రత్యేక ప్రీపెయిడ్ ట్యాక్సీ స్టాండ్ ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు.స్థానిక యువత, ట్యాక్సీ డ్రైవర్లు మరియు వాహన యజమానుల జీవనోపాధిని పరిరక్షిస్తూ, విమానాశ్రయం ద్వారా కలిగే ఉపాధి అవకాశాల్లో స్థానికులకే ప్రాధాన్యత కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు.వినతిపత్రాన్ని స్వీకరించిన ఎమ్మెల్యే లోకం నాగ మాధవి స్థానిక డ్రైవర్ల సమస్యలను శ్రద్ధగా విని, వారి న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం మరియు సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి సానుకూల పరిష్కారం కోసం కృషి చేస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో జనసేన మండల నాయకులు మట్ట అయ్యప్ప రామకృష్ణ రెడ్డి, మట్ట వెంకట శివాజీ రెడ్డి, సాడి చిన్నా (ఎస్.పి. వై) రెడ్డి పాల్గొని స్థానిక డ్రైవర్ల న్యాయమైన డిమాండుకు తమ పూర్తి మద్దతు ప్రకటించారు.ఈ వినతిపత్రాల కార్యక్రమం స్థానిక ట్యాక్సీ డ్రైవర్లు ట్యాక్సీ వాహన యజమానుల ప్రతినిధులు సీరపు శివాజీ, కర్రోతు రాము, దల్లి సూరి, సీరపు కామునాయుడు, కొండ సూరి, కొమ్ముజు నరేష్ ఆధ్వర్యంలో జరిగింది

## జనసేన నాయకులు వి.హెచ్.రాయుడు కి ఘన సన్మానం!!



**కళ్యాణదుర్గం ప్రతినిధి బి గోవిందు జులై 13కళ్యాణదుర్గం నియోజకవర్గం, శెట్టూరు మండలం, చిన్నంపల్లి గ్రామంలో జనసేన జెండా కట్ట నిర్మాణ భూమిపూజ కార్యక్రమం సందర్భంగా.కళ్యాణదుర్గం నియోజకవర్గ వ్యాప్తంగా జనసేన పార్టీ బలోపేతానికి మరియు పవన్ కళ్యాణ్ ఆశయాలు, సిద్ధాంతాల సాధన కోసం అహర్నిశలు కృషి చేస్తున్న కళ్యాణదుర్గం నియోజకవర్గ జనసేన సీనియర్ నాయకులు వి.హెచ్.రాయుడు ని చిన్నంపల్లి జనసేన నాయకులు అందరూ కలిసి శాలువతో సత్కరించి, ఘనంగా సన్మానించడం జరిగింది.ఈ సందర్భంగా వి.హెచ్.రాయుడు అందరికీ ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలియజేశారు.**

## టీడబ్ల్యూజేఎఫ్ ఆధ్వర్యంలో... 27న తెలంగాణ జర్నలిస్టుల "ఛలో పార్లమెంట్"

-జంతర్ మంతర్ లో ఒకరోజు ధర్నా




ఖమ్మం జూలై 11: లోకల్ గైడ్ :ఖమ్మంకేంద్ర ప్రభుత్వం పరిష్కరించాల్సిన జర్నలిస్టుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరుతూ, ఈ నెల 27వ తేదీన "తెలంగాణ జర్నలిస్టుల ఛలో పార్లమెంట్" కార్యక్రమం చేపడుతున్నట్లు తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్(టీడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య, ప్రధాన కార్యదర్శి తన్నీరు శ్రీనివాస్ లు తెలిపారు.పార్లమెంట్ వర్షాకాలసమావేశాలు ఈనెల 20వ తేదీ నుంచి ప్రారంభమవుతున్నందున దీర్ఘకాలంగా పెండింగ్ లో ఉన్న జర్నలిస్టుల డిమాండ్ల సాధనకై ఈ కార్యక్రమం చేపట్టాలని నిర్ణయించినట్లు వారు శనివారం నాడిక్కడ మీడియాకు వెల్లడించారు. కేంద్ర ప్రభుత్వం పరిధిలో పరిష్కరించాల్సిన జర్నలిస్టుల రైల్వే రాయితీ పాస్ ల పునరుద్ధరణ, జర్నలిస్టుల రక్షణ చట్టం, రిటైర్డ్ జర్నలిస్టులకు జాతీయ పెన్షన్ పథకం, జాతీయ మీడియా కమీషన్ ఏర్పాటు తదితర డిమాండ్ల పై 27న ఢిల్లీలోని పార్లమెంట్ వద్ద (జంతర్ మంతర్ లో) ఒక రోజు ధర్నా నిర్వహించనున్నట్లు తెలిపారు. ధర్నా అనంతరం పలువురు కేంద్ర మంత్రులు, పార్లమెంట్ సభ్యులను కలిసి తమ డిమాండ్లతో కూడిన వినతిపత్రాలను ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు. ఛలో పార్లమెంట్ కార్యక్రమంలో రాష్ట్రంలోని అన్ని జిల్లాల నుంచి జర్నలిస్టులు, టీడబ్ల్యూజేఎఫ్ బాధ్యులు పాల్గొంటారని, అదేవిధంగా ఢిల్లీ, యూపీ తదితర రాష్ట్రాలకు చెందిన ఐఎఫ్ డబ్ల్యూజే నాయకులు కూడా ధర్నాలో పాల్గొంటారని తెలిపారు. దేశవ్యాప్తంగా జర్నలిస్టులకు రైలు ప్రయాణ చార్జీల్లో 50 శాతం రాయితీ కల్పిస్తూ దాదాపు పదిహేనేళ్ళ పాటు కొనసాగిన స్కీం ను కేంద్ర ప్రభుత్వం గత కోవిడ్ సందర్భంగా నిలిపివేసిందని, ఈ సదుపాయాన్ని తిరిగి పునరుద్ధరించలేదని, దీంతో జర్నలిస్టులు ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు. జర్నలిస్టుల రైల్వే రాయితీ పాసుల సదుపాయాన్ని పునరుద్ధరించాలని వారు డిమాండ్ చేశారు. అదేవిధంగా దేశవ్యాప్తంగా మీడియా రంగం విస్తరించిన సందర్భంగా ప్రెస్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా స్థానంలో "నేషనల్ మీడియా కమీషన్"నుఏర్పాటు చేయాలని కోరారు. రిటైర్డ్ జర్నలిస్టులకు కొన్ని రాష్ట్రాలలో ఆయా రాష్ట్ర ప్రభుత్వాలు పెన్షన్ స్కీం అమలు చేస్తున్నప్పటికి జాతీయ స్థాయిలో పెన్షన్ స్కీం లేదని, దేశవ్యాప్తంగా ఒకే పెన్షన్ విధానం ఉండేలా "జాతీయ పెన్షన్ పథకం" అమలు చేయాలని వారు కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. అనేక రాష్ట్రాలలో జర్నలిస్టులపై జరుగుతున్న దాడులు, హత్యలు, అక్రమ కేసులను నిలువరించేందుకు పార్లమెంట్ లో "జర్నలిస్టుల రక్షణ చట్టం" తీసుకురావాలని వారు డిమాండ్ చేశారు. ఎలక్ట్రానిక్, డిజిటల్ మీడియాకు పూర్తి స్థాయిలో చట్టబద్దత కల్పించాలని అన్నారు.ఈ డిమాండ్ల సాధనకై 27న జరిగే "ఛలో పార్లమెంట్" కార్యక్రమంలో జర్నలిస్టులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు.

## విద్యారంగంపై ప్రభుత్వం ఫోకస్ నాణ్యమైన విద్య అందించడమే లక్ష్యంగా ముందుకు

మౌలిక సదుపాయాల కల్పనకు అధిక ప్రాధాన్యత

ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే విజయ రమణారావు.



పెద్దపల్లి జిల్లా ప్రతినిధి జూలై 13 (లోకల్ గైడ్ తెలంగాణ)విద్యారంగం అభివృద్ధికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తోందని రాష్ట్ర ప్రభుత్వ విప్, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు అన్నారు. పెద్దపల్లి మండలంలోని హనుమంతుని పేట, మారేడు గొండ , మూలసాల, గుర్రంపల్లి గ్రామాల్లో డిఎంఎఫ్ టి నిధులు రూ.1.18 కోట్ల వ్యయం తో ప్రభుత్వ పాఠశాలల్లో అదనపు తరగతి గదుల నిర్మాణం, రిపేర్లు, టాయిలెట్స్, కిచెన్ షెడ్ల నిర్మాణానికి ఎమ్మెల్యే సోమవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మండలంలోని పలు గ్రామాల్లో మొత్తం రూ.5.70 కోట్ల నిధులు స్కూళ్లలో మౌలిక సదుపాయాల నిర్మాణానికి మంజూరు పొందినట్లు తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వ బడులను బలోపేతం చేసేందుకు పెద్ద మొత్తంలో నిధులు మంజూరు చేస్తున్నారని చెప్పారు. మధ్యాహ్న భోజనంతోపాటు ఉదయం అల్పాహారం అందించడం జరుగుతోందని అన్నారు. నాణ్యమైన విద్యను అందించడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. ఎస్ ఎస్ సీ ఫలితాల్లో గత సంవత్సరం రాష్ట్రంలోనే పెద్దపల్లి జిల్లా అగ్రభాగాన నిలవడం అభినందనీయమని చెప్పారు. ఇందులో పెద్దపల్లి జిల్లాలో పెద్దపల్లి మండలం ముందు ఉన్నదని అన్నారు. ఉపాధ్యాయులు, అంగన్వాడి టీచర్లు, ఆయాలు, విద్యాశాఖ అధికారులు అంకితభావంతో విధులు నిర్వహించడం వల్లనే ప్రభుత్వ బడులలో మంచి ఫలితాలు వస్తున్నాయని అభినందించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో పాలకులు పెద్దపల్లి నియోజకవర్గం లోని ప్రభుత్వ స్కూల్స్ పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించారని అన్నారు. తమ సొంత ప్రైవేట్ విద్యాసంస్థల అభివృద్ధిని పెంచుకునేందుకు ప్రభుత్వ స్కూల్స్ అభివృద్ధిని అడ్డుకున్నారని చెప్పారు. హనుమంతుని పేట పాఠశాలలో విద్యార్థుల సంఖ్య 200 మందికి పెరిగిందన్నారు. ప్రభుత్వ స్కూల్స్ పట్ల ప్రజల్లో విశ్వాసం పెరుగుతోందని చెప్పారు. రానున్న రోజుల్లో స్కూల్స్ లలో టీచర్లు విద్యార్థుల సంఖ్యను పెంచేందుకు కృషి చేయాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలోసర్పంచులుమేడగొని శ్రీనివాస్, గుర్రం దేవేంద్ర నాగరాజు, సంపత్,కనపర్తి సంపత్ రావు కాంగ్రెస్ నాయకులు కటుకురి సుధాకర్ రెడ్డి, మాదిరెడ్డి నరసింహారెడ్డి, బండారి రామ్మూర్తి,మండల సత్యనారాయణ రెడ్డి, ఆర్కుటి సంతోష్ ఆడెపు వెంకటేశం,గన్నమనేని తిరుపతిరావు, యనగందుల ప్రదీప్, ముత్యాల నరేష్, సుధాకర్ రెడ్డి, వెంకటేష్,,రాజేశం, జూపాక శ్వేత, మరియు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అధికారులు,పాఠశాలఉపాధ్యాయులు,పాఠశాల విద్యార్థులు,ప్రజలు పాల్గొన్నారు.

## నులిపురుగుల నివారణ మాత్రలు ఆల్బెండజోల్ పంపిణీ చేసిన సింగరేణి సర్పంచ్ - మేదరి టోనీ



జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా స్థానిక జడ్పీపీఎస్ హై స్కూల్, మోడల్ స్కూల్ నందుగల విద్యార్థులకు నులిపురుగుల నివారణ మాత్రలు ఆల్బెండజోల్ పంపిణీ చేసిన సింగరేణి సర్పంచ్ మేదరి వీరప్రతాప్ (టోనీ ).ఈ సందర్భంగా సర్పంచ్ టోనీ మాట్లాడుతూ చిన్న పిల్లలు, విద్యార్థులల్లో జీరన్నవ్యవస్థలో సభవించే మార్పుల్లో వచ్చే పారన్న జీవి అయినా బెండ్డిక్స్ (నులిపురుగు ) గా పిలువబడే ఈ రింగ్ వార్మ్ వల్ల పిల్లల్లో, విద్యార్థుల్లో రక్త హీనత, ఆకలి తగ్గిపోవడం, మోషన్ ఫ్రీ కావకపోవడం, అలసట గా ఉండటం వంటి సమస్యలతో ఎన్నో ఇబ్బందులు ఎదుర్కోవాలసిన పరిస్థితి ఉందాని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టమ్మకంగా పిల్లల భవిష్యత్తును అలోచించి , ప్రణాళిక భద్దంగా కార్యాచరణ అమలుచేసి ప్రతీ ఒక్క పిల్లలకు, విద్యార్థులకు బెండ్డిక్స్ టాబ్లెట్స్ అందేవిధంగా చూడాలని వైద్య అధికారులకు, సిబ్బందికి ఆదేశాలు జరిచేయ్యడం జరిగింది అనీ అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఉప సర్పంచ్ పెద్దమ్మ భాగ్యలక్ష్మి , సింగరేణి వైద్య అధికారి డాక్టర్ సురేష్ , సిబ్బంది లలిత , అనిత , దేవ కరుణ తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్ గ్రీవెన్స్ డేలో బాధితుల ఫిర్యాదులను పరిశీలించిన జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్,

ప్రజల సమస్యల పరిష్కారానికి జిల్లా పోలీస్ శాఖ ఎల్లప్పుడూ అందుబాటులో ..



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి ..లోకల్ గైడ్.నల్గొండ జిల్లా పోలీసు కార్యాలయంలో సోమవారం నిర్వహించిన పోలీస్ గ్రీవెన్స్ డే కార్యక్రమంలో జిల్లా ఎస్పీ ప్రజల ఫిర్యాదులను స్వీకరించి,పరిశీలించారు.జిల్లాలోని వివిధ పోలీస్ స్టేషన్ల పరిధి నుంచి వచ్చిన మొత్తం 28 మంది బాధితులు భూ వివాదాలు, కుటుంబ కలహాలు, మోసాలు, ఆర్థిక లావాదేవీలు, సివిల్ వివాదాలు, దర్యాప్తు పురోగతికి సంబంధించిన అంశాలపై తమ ఫిర్యాదులను జిల్లా ఎస్పీ దృష్టికి తీసుకువచ్చారు.ఈ సందర్భంగా ప్రతి బాధితుడి సమస్యను విని ఎస్పీ, సంబంధిత పోలీస్ అధికారులతో ఫోన్‌లో మాట్లాడి కేసుల ప్రస్తుత స్థితిని తెలుసుకున్నారు. చట్టపరమైన నిబంధనలకు అనుగుణంగా, పారదర్శకంగా, నిర్దిష్ట కాలవ్యవధిలో ఫిర్యాదులను పరిష్కరించాలని ఆదేశించారు. ప్రతి ఫిర్యాదుపై పురోగతిని పర్యవేక్షిస్తూ బాధితులకు ఎప్పటికప్పుడు సమాచారం అందించాలని సూచించారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ, ప్రజలకు సత్వర, పారదర్శక, బాధ్యతాయుత పోలీసింగ్ అందించడమే పోలీస్ శాఖ ప్రధాన లక్ష్యమని తెలిపారు. ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం పోలీస్ గ్రీవెన్స్ డేను సద్వినియోగం చేసుకోవాలని, ప్రతి ఫిర్యాదును నిష్పాక్షికంగా విచారించి చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.అలాగే, ప్రతి ఫిర్యాదుదారుడికి న్యాయం జరిగేలా సంబంధిత అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని, ఎలాంటి నిర్లక్ష్యం సహించబోమని స్పష్టం చేశారు.

## ప్రగతి వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం విజయవంతం

సేవా భారతి ఆసుపత్రి సహకారంతో వైద్య శిబిరం



( లోకల్ గైడ్ షాద్నగర్ ) ఫరూక్నగర్ మండలం బూర్గుల గ్రామంలో ప్రగతి వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో, సేవా భారతి ఆసుపత్రి సహకారంతో బూర్గుల గ్రామంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ( పి హెచ్ సి ) లో ఉచిత వైద్య శిబిరాన్ని విజయవంతంగా నిర్వహించారు.డా. దివ్య, డా. హేమంత్, మరియు డా. సుష్మిత్ వైద్య సేవలు అందించారు. మొత్తం 110 మంది గ్రామస్థులు ఈ శిబిరంలో పాల్గొని ఉచిత వైద్య సేవలను పొందారు.శిబిరంలో సాధారణ ఆరోగ్య పరీక్షలు నిర్వహించడంతో పాటు, గ్రామస్థులకు ఉచిత వైద్య సంప్రదింపులు అందించారు. అలాగే గ్రామస్థుల ఆరోగ్య పరిస్థితికి అనుగుణంగా వైద్యుల సూచన మేరకు ఉచిత మందులు పంపిణీ చేశారు.అదనంగా, గర్భిణీలు మరియు మహిళలకు 'అమ్మ', 'స్నేహ' మరియు 'జీరో మాల్న్యూట్రిషన్' కార్యక్రమాలపై ప్రాథమిక అవగాహన కల్పించారు. తల్లి-శిశు ఆరోగ్యం, పోషకాహారం మరియు ఆరోగ్య సంరక్షణకు సంబంధించిన ముఖ్యమైన సూచనలు అందించారు.ఈ ఉచిత వైద్య శిబిరంలో ప్రగతి వెల్ఫేర్ సొసైటీ సీనియర్ ప్రోగ్రామ్ మేనేజర్ మురళీకృష్ణ , జీరో మాల్న్యూట్రిషన్ ఇన్‌చార్జ్ శంకర్ , జగదీష్, ప్రగతి, శృతి, తులసి, లావణ్య, మూన్‌రే కళాశాల విద్యార్థులు, పీహెచ్‌సీ సిబ్బంది మరియు ఇతర వాలంటీర్లు పాల్గొని శిబిరాన్ని విజయవంతం చేయడంలో తమ సేవలను అందించారు.శిబిరంలో పాల్గొన్న గ్రామస్థులు ఈ సేవల పట్ల సంతోషం వ్యక్తం చేస్తూ, ఇలాంటి ఉచిత వైద్య శిబిరాలను తరచుగా నిర్వహించాలని తమ అభిప్రాయాన్ని వెల్లడించారు.

## సమస్యల పరిష్కారానికై తరలిన షాద్ నగర్ "టిడబ్ల్యుజేఎఫ్" జర్నలిస్టులు

చలో రంగారెడ్డి జిల్లా కలెక్టరేట్



( లోకల్ గైడ్ షాద్నగర్ )జర్నలిస్టుల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ఈనెల 13న రంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట నిరసన చేపట్టడానికి తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (టిడబ్ల్యుజేఎఫ్) రాష్ట్ర కమిటీ పిలుపునిచ్చిన నేపథ్యంలో షాద్ నగర్ డివిజన్ వ్యాప్తంగా పలువురు జర్నలిస్టులు తరలి వెళ్లారు. రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ పట్టణంలోని మండల పరిషత్ కార్యాలయం నుండి తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (టిడబ్ల్యుజేఎఫ్) అధ్యక్ష కార్యదర్శులు రాఘవేందర్ గౌడ్, నరేష్ ల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున జర్నలిస్టులు హాజరయ్యారు. ఈ నిరసన కార్యక్రమానికి టిడబ్ల్యుజేఎఫ్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ఎండి ఖాజాపాషా (కేపి), జిల్లా కార్యవర్గ సభ్యులు మన్సూర్ అలీ ఖాన్, శ్రీశైలం, నరసింహారెడ్డిలు హాజరుకాగా ఎలక్ట్రానిక్ మీడియా షాద్ నగర్ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్, ప్రధాన కార్యదర్శి సాయినాథ్ రెడ్డి సీనియర్ జర్నలిస్ట్ కే.రంగనాథ్, ఆంజనేయులు గౌడ్, సాయినాథ్ రెడ్డి, రాకేష్, కృష్ణ, ధరశీపాల్, శివ కుమార్, నరేందర్ గౌడ్, రామకృష్ణ, శ్రీకాంత్, ఆవుల రమేష్, శంకర్, చంద్రశేఖర్ గౌడ్, షకీల్, రియాజ్, ఖాలేద్ శ్యామ్ కుమార్, బూర్గుల రమేష్, మంచలం రమేష్, బండి గోపాల్, సత్యనారాయణ, రవి, రాజు రాజు నాయక్ తదితరులు పాల్గొన్నారు..

## నులిపురుగుల నిర్మూలనకు సమిష్టిగా కృషి చేయాలి

జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



నులి పురుగులను నిర్మూలించి పిల్లల ఆరోగ్యం మెరుగుపరిచేందుకు అందరు సమిష్టిగా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు.సోమవారం జిల్లా కేంద్రంలోని ఆశ్రమ బాలికల పాఠశాలలో ఏర్పాటు చేసిన ఆల్బెండజోల్ మాత్రల పంపిణీ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ నరేందర్,అధికారులతో కలిసి హాజరై విద్యార్థులకు ఆల్బెండజోల్ మాత్రలను తినిపించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతు నులిపురుగులను నిర్మూలించి పిల్లల ఆరోగ్యం కొరకు అందరు కృషి చేయాలని తెలిపారు.పిల్లలకు ఆల్బెండజోల్ మాత్రలు అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామని,1నుండి19సంవత్సరాలలోపు పిల్లలందరికీ మాత్రలను తినిపించనున్నట్లు తెలిపారు.జిల్లాలోని అంగన్వాడీ కేంద్రాలు,ప్రభుత్వ పాఠశాలలు,ప్రైవేట్ పాఠశాలలు,కళాశాలలలో పిల్లలందరికీ మాత్రలు అందించనున్నామని,వైద్య ఆరోగ్య,విద్య,సంక్షేమ శాఖలు,మున్సిపల్,గ్రామపంచాయతీ ఇతర సంబంధిత శాఖల సమన్వయంతో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తెలిపారు.నులి పురుగుల నిర్మూలనతో రక్తహీనత తగ్గి పిల్లల పోషణ మెరుగుపడుతుందని,మానసిక,శారీరక అభివృద్ధి జరిగి అభ్యాసన సామర్థ్యం,పాఠశాలలో హాజరు శాతం పెరుగుతుందని తెలిపారు.పిల్లలందరికీ మాత్రలు తినిపించాలని,1,3వయసు గల పిల్లలకు సగం మాత్ర చూర్ణం చేసి నీటితో ఇవ్వాలని,3నుండి 19సంవత్సరాలలోపు పిల్లలందరికీ ఒక మాత్రను చప్పరించి తీసుకోమని చెప్పాలని,పరిశుభ్రమైన నీటిని త్రాగించాలని తెలిపారు.ప్రతి ఒక్కరు వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని,ఆహారం తీసుకునే ముందు తప్పనిసరిగా చేతులను శుభ్రపరుచుకోవాలని తెలిపారు.పాదరక్షలు లేకుండా ఆటలు ఆడడం,బహిరంగ మలవిసర్జన,మురికి చేతులు కారణంగా నులిపురుగుల అభివృద్ధి జరిగి రక్తహీనత,ఆకలి లేకపోవడం ఇతర వ్యాధులు సంక్రమిస్తాయని తెలిపారు.జిల్లాలోని అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో వైద్యులు,సిబ్బంది పిల్లలందరికీ మాత్రలు అందించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు.అనంతరం జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో విద్యాశాఖ ఆధ్వర్యంలో ఇంగ్లీష్ ఉపాధ్యాయులకు ఏర్పాటు చేసిన సమీకృత శిక్షణ కార్యక్రమానికి హాజరయ్యారు.ప్రభుత్వ పాఠశాలలలో నాణ్యమైన విద్యాబోధన అందించేందుకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపడుతోందని తెలిపారు.ఈ క్రమంలో ఈనెల13నుండి15వరకు ప్రతి రోజు ఉదయం 9.15గంటల నుండి సాయంత్రం 5గంటల వరకు ఉపాధ్యాయులకు శిక్షణ తరగతులు నిర్వహించనున్నట్లు తెలిపారు.విద్యార్థుల భవిష్యత్‌కు బలమైన పునాది వేయడంలో ఉపాధ్యాయుల పాత్ర అత్యంత కీలకమని,ఎప్పటికప్పుడు మారుతున్న సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకుని ఆధునిక బోధనా పద్ధతులను అనుసరించాలని తెలిపారు.ప్రతి ఉపాధ్యాయుడు నిరంతర విద్యార్థిగా ఉంటు తన విజ్ఞానాన్ని పెంపొందించుకోవాలని,తరగతి గదిలో విద్యార్థులలో సృజనాత్మక ఆలోచనలను పెంపొందించే విధంగా బోధన సాగించాలని సూచించారు.విద్యార్థులకు వినూత్న విధానాలతో విద్య పట్ల ఆసక్తి కనబరిచేలా బోధించి ప్రోత్సహించాలని తెలిపారు.

## నేడే ఇందిరా పార్క్ వద్ద సత్యాగ్రహ దీక్ష



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి . లోకల్ గైడ్ .ఇందిరా పార్క్ వద్ద మంగళవారం ఉదయం 10 గంటలకు సత్యాగ్రహ దీక్ష నిర్వహిస్తున్నట్లు బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు దుడుపు లక్ష్మీనారాయణ వెల్లడించారు.మంగళవారం బీసీ సంక్షేమ సంఘం జిల్లా కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో జిల్లా అధ్యక్షులు దుడుకు లక్ష్మీనారాయణ మాట్లాడుతూ గౌరవ పెద్దలు రాజ్యసభ సభ్యులు బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు పిలుపుమేరకు పెద్ద ఎత్తున నల్లగొండ జిల్లా నలుమూలన నుండి బీసీ సంక్షేమ సంఘం. విద్యార్థి యువజన. మహిళ సంఘాలు పాల్గొని విజయవంతం చేయాలని కోరుతున్నాం

### డిమాండ్స్

1. 8 వేల కోట్ల రూపాయలు విద్యార్థుల ఫీజు బకాయిలను వెంటనే విడుదల చేయాలని.2. 42% స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లు అమలు చేయాలని3 విద్యార్థి ఎకౌంట్లో నేరుగా ఫీజు వేయకుండా యాజమాన్యం ఎకౌంట్లోనివెయ్యాలని డిమాండ్ చేస్తూ సత్యాగ్రహ దీక్ష నిర్వహించబడుతుంది.ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి గుండు వెంకటేశ్వర్లు జిల్లా కోశాధికారి చేరిపోతుల రమేష్ గౌడ్ అడ్వకేట్ మోత్కూరు శ్రీనివాస్ ఆచారి నల్గొండ పట్టణ అధ్యక్షులు పుట్టా ఎంకన్న గౌడ్ జిల్లా కార్యదర్శిలు వల్ల కీర్తి శ్రీనివాస్ మచ్చ నాగరాజు యాదవ్ విద్యార్థి సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ఉయ్యాల వెంకన్న యాదవ్ తదితరులు పాల్గొన్నారు

## విద్యార్థులకు అందని యూనిఫాంలు.. రంగుల దుస్తుల్లో విద్యార్థులు.

పంపిణీకి నోచుకోని స్టడీ కిట్. ఆందోళనలో తల్లిదండ్రులు. ఉపాధ్యాయులు



నిర్మల్ : లోకల్ గైడ్ : కార్పొరేట్ తరహాలో ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు మన్నికైన, ఆకర్షణీయమైన దుస్తులను అందిద్దామన్న సదుద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రతి సంవత్సరం పాఠశాల విద్యార్థులకు క్రమం తప్పకుండా అందిస్తుంది.కాని ఈ కొత్త విద్యా సంవత్సరం ప్రారంభమై దాదాపు నెల గడుస్తున్న ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు ఇప్పటికీ యూనిఫాంలు అందకపోవడంతో విద్యార్థులు, తల్లిదండ్రులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రభుత్వం ప్రతి ఏడాది ఉచితంగా యూనిఫాంలు అందజేస్తున్నప్పటికీ, ఈసారి సరఫరాలో జాప్యం చోటుచేసుకున్నట్లు తెలుస్తోంది.యూనిఫాంలు అందకపోవడంతో చాలామంది విద్యార్థులు పాత యూనిఫాంలతోనే పాఠశాలలకు హాజరవుతున్నారు. కొందరు సాధారణ దుస్తులతో రావాల్సిన పరిస్థితి ఏర్పడిందని తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గత విద్య సంవత్సరంలో పాఠశాల పునః ప్రారంభం కంటే ముందుగానే యూనిఫామ్ లు అందజేశారు. ఈ సంవత్సరానికి తెలంగాణ ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల యూనిఫాం రంగుల్లో, డిజైన్లలో కీలక మార్పులు చేసింది. ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల కోసం కొత్త యూనిఫాం డ్రెస్ కోడ్ను ప్రవేశపెట్టింది. పాత మెరూన్, యాష్ రంగుల స్థానంలో బాలురకు లేత నీలం(లైట్ బ్లూ) చొక్కా, ముదురు నీలం (డార్క్ బ్లూ) ప్యాంటు; బాలికలకు లేత నీలం రంగు టాప్, ముదురు నీలం రంగు బాటమ్ (పావడ/ప్యాంటు)లను ధరించాలని విద్యాశాఖ ఉత్తర్వులు జారీ చేసింది.పాత పద్ధతిలో కాకుండా జాతీయ స్థానిక సంస్థలు, మోడల్ స్కూళ్లు, కేజీబీవీ,సంక్షేమ గురుకులాలు, ఎయిడెడ్ పాఠశాలల విద్యార్థులకు కూడా ఈ కొత్త డ్రెస్ కోడ్ కొనసాగించాలని ఆదేశించిన విషయం తెలిసిందే. అంతేకాకుండాఈసారి విద్యార్థులకు 21 వస్తువుల స్టడీ కిట్ అందిస్తామని హామీ ఇచ్చిన రాష్ట్ర ప్రభుత్వం ఇంతవరకు పంపిణీకి నోచుకోలేదు. ఈ స్టడీ కిట్ లో పాఠశాల అవసరాలకు సంబంధించిన పలు వస్తువులు ఈ కిట్లలో ఉండే ప్రధాన వస్తువులబ్రాండెడ్ స్కూల్ బ్యాగ్నోట్బుక్స్ (నోట్ పుస్తకాలు)పెన్నులు, పెన్సిల్స్, ఎరేజర్, షార్ప్నర్ వంటి స్టేషనరీ వస్తువులు లతో పాటు గారెండు జతల కుట్టించిన యూనిఫాంలు, బెల్టు,టైషూస్,సాక్సులుఐడెంటిటీ కార్డు (ఐడీ కార్డ్) ఉండనున్నాయి స్టడీ కిట్ పంపిణీ ప్రారంభం కాకపోవడంతో పాటు యూనిఫాంలు కూడా అందకపోవడం వల్ల విద్యార్థులు పాత యూనిఫాంలతోనే పాఠశాలలకు హాజరవుతున్న పరిస్థితి నెలకొంది.పాఠశాల యూనిఫాం విద్యార్థుల మధ్య సమానత్వాన్ని తీసుకురావడానికి, భద్రతను మెరుగుపరచడానికి,క్రమశిక్షణను పెంపొందించడానికి సహాయపడుతుందనివిద్యార్థులకు ప్రకటించిన కిట్‌తో పాటు యూనిఫాంలను కూడా వీలైనంత త్వరగా అందజేసి ప్రభుత్వ హామీని అమలు చేయాలని తల్లిదండ్రులు కోరుతున్నారు.

Edited, Printed, Published & Owned by CH.RAM REDDY Published from CRR publications, D.No.1-144/1, Near Apple Hospital Mothinagar, Balanagar Mandal, Ranga Reddy Dist.Telangana State and printed atGayatri Printers, near Apple Hospital Mothinagar, Balanagar Mandal, Rangareddy Dist,Telangana state.RNI NO:APBIL/2013/50718 Editor CH.RAM REDDYEMAIL: Localguide9999@gmail.com eb:www.localguidenews.com,contact:8977761499\\\